ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-8-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 185 పేజీలు: 8+4 వెల: 6.50



అమెరికా, ఇరాన్ మధ్య నేటి నుంచి చర్చలు
కోర్టుల్లో 5.64 కోట్ల కేసులు పెండింగ్
5లో


# నీటి ఎద్దడి రానివ్వకండి

రిజర్వాయర్లలలో నీటి లభ్యత ఎప్పటికప్పుడు అంచనా వేయండి

రవాణాశాఖలో అనవసర నిబంధనలు తొలగించండి

పశుగ్రాసం కొరత రాకుండా చర్యలు

ఆర్టీజీఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు


సోమవారం అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఆగస్టు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎల్ నినో పరిస్థితుల కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మంచినీటి ఎద్దడి సమస్యపై దృష్టిపెట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను, రిజర్వాయర్లలో, నీటి వనరుల్లో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఎగువన వర్షాలు కురుస్తున్నందున్న కృష్ణాబేసిన్‌లో నీటి లభ్యత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయని అధికారులు వివరించారు. కృష్ణానదిలో కొద్ది రోజులుగా ప్రవాహాలు మొదలైనట్లు వివరించారు. అలాగే గోదావరిలో వరద పరిస్థితిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. కృష్ణా బేసిన్లో ఎగువ నుంచి వచ్చే వరదను సద్వినియోగం చేసుకునేలా నీటి నిర్వహణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. వర్షాభావం వల్ల రానున్న రోజుల్లో పశుగ్రాసం కొరత వచ్చే అవకాశం ఉందని, దీనికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాల్టీలు, గ్రామీణ ప్రాంతాల్లో తరుచూ మంచినీటి పరీక్షలు జరపాలని... ల్యాబ్ టెస్టుల నివేదికలను విడుదల చేయాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రవాణ శాఖలో పూర్తి స్థాయి టెక్నాలజీ వినియోగం, అనవసర నిబంధనల తొలగింపు వంటి అంశాలకు తీసుకుంటున్న చర్యలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. 24 గంటల్లో డీమ్డ్ రిజిస్ట్రేషన్ విధానం, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్, ఫారం5తీ వంటి పరీక్షలను తొలగించడం వంటి చర్యల ద్వారా అవినీతిని తగ్గించడం, సులభతర సేవలను అందించే అవకాశం కలుగుతుందని అధికారులు చెప్పారు. దశలవారీగా రవాణా శాఖలో ఈ సంస్కరణలు చేపట్టేలా తాము ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. వీలైనంత మేరకు అనవసర నిబంధనలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. భోగాపురం విమానాశ్రయం కోసం భూములు ఇచ్చిన రైతులే ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుటారని ఈ సమావేశంలోను సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరును విమానాశ్రయానికి పెట్టడం గర్వకారణమన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన జీఎంఆర్ సంస్థ నిర్మించిన ఈ విమానాశ్రయం ప్రాంత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందన్నారు. ఈ ప్రాజెక్టుకు పునాది వేసిన మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్రవారేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సముద్రం, కొండల నడుమ నిర్మితమైన భోగాపురం విమానాశ్రయం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందుతుందని చెప్పారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్‌నిర్మిస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తెలంగాణ రూపురేఖలు మార్చినట్లే భోగాపురం విమానాశ్రయం ఉతరాంధ్ర దశ, దిశను మార్చబోతోందని ముఖ్యమంత్రి

>>2


తీరప్రాంతంలో మడ అడవులు(ఎయిర్ వ్యూ) ఇన్‌సెట్‌లో డి.సిఎం పవన్

## 'గ్రేట్ గ్రీన్‌వాల్' వేగం పెంచండి

2026-27లక్ష్యాలు రెండు నెలల్లో పూర్తికావాలి

మరింత బాధ్యతగా మడ అడవుల పెంపకం

రాష్ట్ర వ్యాప్తంగా 8,888 హెక్టార్లలో గ్రీన్‌వాల్ విస్తరణకు ప్రణాళిక: డి.సిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, కోతల నివారణ చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టు గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పనుల్లో వేగం మరింత పెరగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఈ ఏడాది నిర్దేశిత లక్ష్యాలను వాతావరణ అనుకూలతల అనుగుణంగా వచ్చే రెండునెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ లక్ష్యసాధనలో భాగంగా గడచిన రెండేళ్ల కాలంలో సాధించిన పురోగతికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిన అంశాన్ని గుర్తుచేశారు. మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించేందుకు కృషిచేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. సోమవారం మధ్యాహ్నం గ్రేట్ గ్రీన్‌వాల్ పనుల పురోగతిపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. డివిజన్లవారీగా నిర్దేశించిన లక్ష్యాలు ఎంత వరకు పూర్తి చేశారు? ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు? ఈ ఏడాది మడ అడవులు ఎంత విస్తీర్ణంలో నాటనున్నారు? తదితర వివరాలను అంశాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీబీ జీ రాంజీ పథకంలో భాగంగా తీర ప్రాంత జిల్లాలకు అదనంగా మరో 70లక్షల మొక్కలు కేటాయించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇవి గ్రేట్ గ్రీన్ వాల్ లక్ష్య సాధనకు అదనపు బలం కానున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు తలెత్తాయి.

>>2



## నీట్ ఆందోళనలు విద్యార్థుల కేసు విత్‌డ్రాపై నిర్ణయం రాష్ట్రాలకే

సుప్రీంకోర్టు స్పష్టీకరణ

వారిపై కేసులుండవు: కేంద్రం

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** చట్ట ప్రకారం అనుమతించబడిన చోట, విద్యార్థి నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల నుండి ఉత్పన్నమయ్యే విచారణలను మూసివేయడానికి లేదా ఉపసంహరించుకోవడానికి ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సిటి) లేదా మరే ఇతర రాష్ట్రానికైనా తన జులై 28 నాటి ఉత్తర్వు అడ్డుకాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నీట్ పరీక్ష పేపర్ లీక్‌పై జరిగిన ప్రదర్శనలలో, ఢిల్లీలో జులై 20న జరిగిన పార్లమెంట్ మార్చ్, తదనంతరం పలు రాష్ట్రాల్లో జరిగిన నిరసనలతో సహా, పాల్గొన్న విద్యార్థులకు క్షమాభిక్ష ప్రసాదిస్తామన్న తన హామీ విషయంలో తాము "గట్టిగ్గా ఉన్నామని కేంద్రం సమర్పించిన తర్వాత ఈ స్పష్టత వచ్చింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, నేర చరిత్ర లేని పక్షంలో నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు బలవంతపు చర్యలు తీసుకోకుండా నిరోధిస్తూ గతంలో ఇచ్చిన తన ఆదేశం పరిధిని కూడా స్పష్టం చేసింది.

>>2

## చేనేతలకు యేటా రూ.25వేలు


సోమవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సవిత

అర్హులందరికీ 'నేతన్న సేవలో' వర్తింపు

7వ తేదీ నుంచి పథకం అమలు: మంత్రి సవిత

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా నేతన్న సేవలోపథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయబోతోందని ఆంధ్రప్రదేశ్ చేనేత,జౌళిశాఖ మంత్రి సవిత తెలిపారు. మంత్రి అధికారులతో సోమవారం మధ్యాహ్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. నేతన్న సేవలో పథకం అమలు, కార్యాచరణపై అధికారులతో చర్చించి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు మంత్రి సవిత కీలక సూచనలు చేశారు. నేతన్న సేవలో పథకానికి అర్హులు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువులోపు చేనేత కార్మికులందరూ దరఖాస్తులు చేసుకుని ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని అందుకోవాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7న గుంటూరుజిల్లా చీరాలలో సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. దీని ద్వారా ఏటా రూ.25 వేల ఆర్థికసాయాన్ని చేనేత కార్మికులకు అందించనున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల గౌరవప్రదమైన జీవనమే సీఎం లక్ష్యమని ఈ సందర్భంగా సవిత తెలిపారు. ఈ పథకం అమలులో ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా పని చేయాలని అధికారులకు మంత్రి సవిత సూచించారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అన్ని జిల్లాలకు చెందిన చేనేత, జౌళిశాఖ ఏడీలు నేతన్న సేవలో పథకంపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మీడియాలోనూ సమాచారమివ్వాలని, వీలైనంత ఎక్కువ మంది నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి నేతన్నకూ నేతన్న సేవలో పథకం లబ్ధి కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. విమర్శలకు, ఆరోపణలకు తావులేకుండా నేతన్న సేవలో సథకం అమలయ్యేలా అధికారులు పనిచేయాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సోసిడియా మాట్లాడుతూ, ఈ నెల ఆరో తేదీ ఉదయానికి అన్ని జిల్లాల నుంచి లబ్ధిదారుల వివరాలు అందజేయాలన్నారు.

**7న చీరాలలో జాతీయ చేనేత దినోత్సవం**

ఈ నెల ఏడో తేదీన చీరాలలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఆనాటి వేడుకలకు సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నా రన్నారు. అదేరోజు నేతన్న సేవలో పథకానికి ఆయన శ్రీకారం చుడతారన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ర్యాలీలు, చేనేత ప్రదర్శనలు,ప్లకార్డులు ప్రదర్శించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అన్ని జిల్లాల ఏడీలు , ఆప్కో అధికారులు పాల్గొన్నారు.


కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్

## సుప్రీం జడ్జిలు 38కి పెంపు

బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య సవరణ బిల్లు2026కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. సీజేఐ సహా జడ్జీల సంఖ్యను 34నుంచి 38కి పెంచేందుకు ఈ బిల్లును రూపొందించారు. బిల్లుపై కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ చర్చను ప్రారంభించారు.ఈ సందర్భంగా విపక్ష సభ్యులు పదేపదే నినాదాలు చేశారు. కీలకమైన బిల్లుపై చర్చలో పాల్గొనాలని సభ్యులను స్పీకర్ కోరారు. విపక్షాల నిరసనలతో బిల్లుపై చర్చించ

>>2


వినియోగదారులకు తక్కువ ధరకు బియ్యం అందచేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## సరసమైన ధరలకే నాణ్యమైన సరకులు

సూపర్‌ఫైన్ బియ్యం రూ.52కే: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.ఆగస్టు3.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు నాణ్యమైన వస్తువుల్ని అత్యంత సరసమైన ధరలకు అందించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నం 45వ డివిజన్ పరిధిలోని రైతు బజార్ వద్ద సబ్సిడీ ధరకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మార్కెట్లో బియ్యం ధరల నుండి పేదలకు ఉపసమనం కల్పించే లక్ష్యంతో రైస్ మిల్లులు, 130 రైతు బజార్ల వద్ద, 500 రైస్ మిల్లుల వద్ద సబ్సిడీ ధరలకు అందించడం జరుగుతోంది. బహిరంగ మార్కెట్లో బియ్యం సగటు రూ.6065 మధ్య ఉన్నాయి. ఆ భారాన్ని తగ్గించే లక్ష్యంతో బీపీటీ సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని

>>2



## తగ్గిన వరద ఉధృతి

ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,ఆగస్టు3, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో ఉధృతంగా ప్రవహించిన గోదావరి నది క్రమంగా శాంతిస్తున్నప్పటికీ, ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో బ్యారేజీ వద్ద నీటిమట్టం 12.40 అడుగులకు నమోదైంది. ప్రస్తుతం బ్యారేజీ ద్వారా 10,80,443 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు, సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. గోదావరి పరీవాహక ప్రాంతాల నుంచి వస్తున్న నీటి

>>2



## ఎయిర్‌పోర్టు నిబంధనల మేరకే వైజాగ్ పేరు

మంత్రి కొండపల్లి శ్రీనివాస్


**విజయనగరం, ఆగస్టు 3, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎయిర్‌పోర్టు నిబంధనలు మేరకే వైజాగ్ పేరు పేర్కొనడం జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో పలు విషయాలను మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ సివిల్ ఏవియేషన్ అథారిటీ సూచనల మేరకు భోగాపురం అని కాకుండా వైజాగ్ పేరు పలకటం జరుగుతుందనీ, పేరుపై అపోహాలను మీడియా మిత్రులు తొలగించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. మనకు సమీపంలో ఉన్న శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లాలో ఉన్నప్పటికీ హైదరాబాద్ లేదా శంషాబాద్ విమా నాశ్రయం అని పేర్కొనడాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. రెవెన్యూ పరంగా విజయ

>>2

## ప్రభుత్వాసుపత్రుల్లో ఆక్సిజన్ లెక్కలు తేల్చాలి

కొవిడ్ తర్వాత భారీగా పెరిగిన కొనుగోళ్లు

నిరుపయోగంగా 161 పిఎస్ఏ ప్లాంట్లు: మంత్రి సత్యకుమార్ యాదవ్


సోమవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో కోవిడ్19 నేపథ్యంలోఆక్సిజన్ సరఫరా కోసం దాదాపు రూ.105 కోట్లతో నిర్మితమై నిరుపయోగంగా మారిన పీఎస్ఏ (ప్రెషర్ స్వింగ్ అడ్సార్ప్షన్) ప్లాంట్లు, అధిక మోతాదులో ఎల్ఎంఓ (లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్) కొనుగోళ్ల విషయాలపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ లెక్కలు తేల్చాలన్నారు. సోమవారం ఎపిఐఐసి టవర్స్‌లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఉన్నతాధికారులతో రెండు గంటలపాటు లోతుగా సమీక్షించారు. ఎల్ఎంఓ కొనుగోళ్లకు సంబంధించి, వాస్తవ డిమాండ్, సరఫరా విషయాలపై రెండు వారాల్లో సమగ్రంగా ఆడిట్ నిర్వహించి, లోపాల గుర్తింపు, సవరణ చర్యలను చేపట్టి, ఆమేరకు ఎనిమిది ప్రభుత్వాసుపత్రుల్లో రెండు నెలలపాటు అమలుపరిచి అక్టోబరు 15 లోగా సమగ్ర నివేదికను సమర్పించాలని మంత్రి ఆదేశించారు. తద్వారా ఎల్ఎంఓ డిమాండ్ మరియు సరఫరాలోని వ్యత్యాసాన్ని గుర్తించి ఆక్సిజన్ కొనుగోలు ఖర్చును వీలైనంత వరకు కొవిడ్19 పూర్వ స్థితికి తీసుకురావాలని మంత్రి స్పష్టంచేశారు. కోవిడ్19తీవ్రంగా ఉన్న 2020-21, 2021- 22 సంవత్సరాల్లో రూ.95.43 కోట్ల మేరకు బోధనాసుపత్రుల్లో ఏల్ఎంఓ కొనుగోలు చేశారు. కోవిడ్19కు ముందు 2016-20 మధ్య కాలంలో (నాలు గేళ్ల)రూ.60.51కోట్ల మేరకు వ్యయం చేశారు.

>>2



# డికె కేబినెట్ విస్త'రణం'

## ఇటు 20 మంది ప్రమాణం..అటు అసమ్మతి రాగం

### మొదలైన సీనియర్ ఎమ్మెల్యేల రాజీనామాలు

**బెంగళూరు, ఆగస్టు 3:**కర్ణాటక ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణ కొందరిలో విపరీతమైన ఆనందోత్సాహానికి, మరికొందరిలో తీవ్ర ఆగ్రహావేశాలకు కారణమైంది. ఏకంగా 20 మంది కొత్త మంత్రుల ప్రమాణస్వీకారంతో ఒకవైపు పండుగ వాతావరణం సంతరించుకోగా, మరోవైపు తీవ్ర అసమ్మతి, ధర్నాలు, ఆందోళనలకు దారితీసింది. కేబినెట్‌లో చోటు దక్కకపోవడంతో అసమ్మతి నేతలు బహిరంగంగానే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పదవి దక్కకపోవడంపై తీవ్ర మనస్థాపానికి గురైన ఎమ్మెల్యే యశ్వంతరాయ గౌడ పాటిల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ నాయకత్వం నన్ను తీవ్రంగా గాయపరిచింది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను అని ఆయన పేర్కొన్నారు. అలాగే బేలూరు ఎమ్మెల్యే గోపాలకృష్ణ కూడా రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, మైసూర్ నాయకుడు తన్వీర్ సేట్‌కు మంత్రివర్గంలో చోటు నిరాకరించడంతో, ఆయన మద్దతుదారుడొకరు మైసూరులో విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అతన్ని ప్రస్తుతం ఆసుపత్రికి తరలించగా, తన్వీర్ సేట్ నేరుగా వెళ్లి పరామర్శించారు. ధార్వాడ్‌లో ప్రసాద్ అబ్బయ్య మద్దతుదారులు రహదారిపై టైర్లు కాల్చి, ప్రభుత్వ బస్సుపై రాళ్ళు రువ్వి ఆందోళన చేపట్టారు. హెచ్‌కే పాటిల్, దినేష్ గుండూరావుతో సహా పదవులు దక్కని సీనియర్ నాయకులు బెంగళూరులోని పీ.వీ. జయచంద్ర నివాసంలో అత్యవసర రహస్య సమావేశం ఏర్పాటు చేసి తదుపరి కార్యాచరణపై చర్చిస్తున్నారు. మరోవైపు సీనియర్ నేత, కేబినెట్ మంత్రి కె.హెచ్. మునియప్ప కూడా తన శాఖ కేటాయింపుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, శాఖను మార్చాలని కోరుతున్నట్లు సమాచారం. ప్రమాణస్వీకారానికి కొన్ని గంటల ముందు కేబినెట్ జాబితాలో నాటకీయ మార్పులు చోటుచేసుకున్నాయి. తొలుత ప్రకటించిన ముసాయిదా నుంచి మంకాల్ వైద్య, గాయత్రి చంద్రశేఖర్‌లను తొలగించి, ఆఖరి నిమిషంలో సీనియర్ నేత ఎస్.ఎస్. మల్లికార్జున్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించారు. కర్ణాటక కాంగ్రెస్ విస్తరణపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయా తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ చెబుతున్న సామాజిక న్యాయం, మహిళా సాధికారత మాటలకే పరిమితమని ఎద్దేవా చేశారు. కేబినెట్‌లో ఏకైక మహిళకే చోటు ఇవ్వడం, బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకపోవడం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బి. నాగేంద్ర, జమీర్ అహ్మద్ ఖాన్‌లను తిరిగి కేబినెట్‌లోకి తీసుకోవడం కాంగ్రెస్ డొల్లతనాన్ని బయటపెడుతోందని ఆరోపించారు.

# ఇరాన్‌పై ట్రంప్ తీవ్ర విమర్శలు

## ఒప్పందం లేదా పూర్తి లొంగుబాటే శరణ్యం

**వాషింగ్టన్,ఆగస్టు 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెరవెనుక అమెరికాతో చర్చలు జరపాలని కోరుకుంటూనే, బహిరంగంగా మాత్రం ఎలాంటి చర్చలు లేవని చెబుతున్నారని ఇరాన్‌పై ఆరోపించారు. ఒప్పందం కుదుర్చుకోవడం లేదా పూర్తిగా లొంగిపోవడం తప్ప ఇరాన్‌కు మరో మార్గం లేదని హెచ్చరించారు. ట్రూత్ సోషల్‌మీడియా వేదికలో చేసిన పోస్టులో ట్రంప్ ఇరాన్ వైఖరిపై తీవ్ర ఆగ్రహం ప్రకటించారు. ఇరాన్ నాయకులు అమెరికాతో సమావేశం కావాలని స్వయంగా కోరుకున్నప్పటికీ, బహిరంగంగా మాత్రం తాము ఒమాన్‌తో మాత్రమే చర్చలు జరుపుతున్నామని చెబుతున్నారని విమర్శించారు. ఈ వైఖరిని "అత్యంత ద్వంద్వ వైఖరి"గా అభివర్ణించారు. అణు కార్యక్రమంపై ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇలాంటి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయ్.ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధిపై ఇరాన్ చేస్తున్న వ్యాఖ్యలను కూడా ట్రంప్ తోసిపుచ్చారు. ఆ జలసంధి ఇప్పటికే అమెరికా నౌకాదళ నియంత్రణలోనే ఉందని, అమెరికా అనుమతి లేకుండా ఇరాన్‌కు ఏ సరఫరాలు కూడా చేరవని పేర్కొన్నారు. ఒప్పందం కుదిరే వరకు లేదా ఇరాన్ పూర్తిగా లొంగిపోయే వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఇరాన్‌కు అణ్వాయుధం ఎప్పటికీ ఉండదుఇరాన్ అణు కార్యక్రమంపై తన వైఖరిని మరోసారి పునరుద్ఘాటించిన ట్రంప్, "ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని సొంతం చేసుకోలేదని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యకు పరిష్కారం కోసం అమెరికా ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ నుంచి వెంటనే ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. అమెరికాతో ప్రస్తుతం ఎలాంటి చర్చలు జరగడం లేదని ఇరాన్ ఇప్పటికే బహిరంగంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

## మాస్కోలోని వైల్డ్‌బెర్రీస్ వేర్‌హౌస్‌పై ఉక్రెయిన్ దాడి

**మాస్కో,ఆగస్టు 3:** రష్యాపై భీకర స్థాయిలో డ్రోన్లతో అటాక్ చేసింది ఉక్రెయిన్. రష్యా చేసిన దాడికి ప్రతీకారంగా ఉక్రెయిన్ విరుచుకుపడింది. అయితే వ్లాదిమిర్ ప్రాంతంలో ఉన్న వేర్‌హౌజ్‌ను టార్గెట్ చేసింది. రష్యాన్‌లో ఆన్‌లైన్ రిటేలర్‌గా ఉన్న వైల్డ్‌బెర్రీస్ వేర్‌హౌజ్‌పై దాడి చేసింది. దీన్ని రష్యా అమెజాన్‌గా కీర్తిస్తుంటారు. మాస్కోకు సుమారు 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్లాదిమిర్ ప్రాంతంలో ఉన్న వేర్‌హౌజ్‌ను డ్రోన్‌తో అటాక్ చేసినట్లు వీడియోలు రిలీజ్ అయ్యాయి. వైల్డ్ బెర్రీస్ వేర్‌హౌజ్ రష్యాలో కీలకమైన లాజిస్టిక్ హబ్. అయితే ఆ కేంద్రాలను ఉక్రెయిన్ టార్గెట్ చేస్తున్నది. రష్యా మిలిటరీకి డ్రోన్ కాంపోనెంట్లు, నావిగేషన్ ఎక్విప్మెంట్, ఇతర సామాగ్రిని ఈ వేర్‌హౌజ్‌ల నుంచి సరఫరా చేస్తుంటారు.వైల్డ్‌బెర్రీస్ సైట్లపై ఇటీవల ఉక్రెయిన్ వరుసగా దాడి చేస్తున్న విషయం తెలిసిందే. శనివారం రష్యా బాలిస్టిక్ క్షిపణులతో కీవ్‌పై దాడి చేసింది. ఆ ఘటనలో 9 మంది మృతిచెందగా, డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. ఉక్రెయిన్‌లోని పలు నగరాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.

## మధ్యప్రదేశ్ దాతియా ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

**భోపాల్, ఆగస్టు 3:** మధ్యప్రదేశ్‌లోని దాతియా అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఘనశ్యామ్ సింగ్ విజయం సాధించారు. ఆయన బీజేపీ అభ్యర్థి అశుతోష్ తివారీపై 6,016 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ ఫలితంతో రాష్ట్రంలో రానున్న రాజకీయ పోరాటాలకు ముందు కాంగ్రెస్‌కు గణనీయమైన ఊతం లభించినట్లుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఘనశ్యామ్ సింగ్‌కు మొత్తం 66,757 ఓట్లు లభించగా, అశుతోష్ తివారీ 60,741 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు.ఉపఎన్నికకు కారణంకాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేంద్ర భారతి ఢిల్లీ కోర్టులో బ్యాంకు మోసం, మోసపూరిత కేసులో దోషిగా తేలి శిక్ష పడడంతో ఆయనను ఏప్రిల్‌లో ఎమ్మెల్యే పదవి నుంచి అనర్హుడిగా ప్రకటించారు. దీంతో దాతియా అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికను బీజేపీ, కాంగ్రెస్ రెండూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రాష్ట్రంలో తమ రాజకీయ బలాన్ని నిరూపించుకునేందుకు తీవ్రంగా పోటీ పడ్డాయి. ఫలితాలు వెలువడిన వెంటనే భోపాల్‌లోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలు డప్పులు మోగిస్తూ సంబరాలు నిర్వహించారు.

ఈ విజయం బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గట్టి సమాధానమని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేంద్ర పట్వారీ మాట్లాడుతూ, దాతియా ప్రజలు బీజేపీ ప్రభుత్వంలోని "అహంకారం, అవినీతిని" తిరస్కరించారని అన్నారు. విజేత ఘనశ్యామ్ సింగ్ ఈ విజయాన్ని ఓటర్లకు, పార్టీ కార్యకర్తలకు అంకితం చేశారు. ఓటమిపై స్పందించిన బీజేపీ అభ్యర్థి అశుతోష్ తివారీ, ఎన్నికల్లో తనకు అండగా నిలిచిన ఓటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేశాయని పేర్కొంటూ, దాతియాప్రజలు ఇచ్చిన తీర్పును వినయంగా స్వీకరిస్తామని అన్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని తెలిపారు.

# నీట్ ఆందోళనలు

>> అత్యాచారం, ఇతర ఘోరమైన నేరాలతో సహా తీవ్రమైన నేరాలకు పాల్పడిన నిందితులకు ఈ రక్షణ వర్తించదని ధర్మాసనం పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లను మొదట గుర్తించి, వర్గీకరించవచ్చని, ఆ తర్వాత అధికారులు ప్రతి కేసులోనూ తగిన చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించవచ్చని కూడా ధర్మాసనం సూచించింది. "ఇతర రాష్ట్రాల్లో ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయనే దానిపై మీరు సమాచారాన్ని సేకరించగలిగితే ఈ వర్గీకరణ తర్వాత, మీరు చట్టాన్ని అనుసరించవచ్చు అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మూసివేత లేదా ఉపసంహరణకు పరిగణించదగిన కేసులపై ఇరుపక్షాలు ఒక ఒప్పందానికి వచ్చిన తర్వాత, న్యాయస్థానం ఈ ప్రక్రియను "సాధ్యం చేయగలదని జస్టిస్ జయమాల్య బాగ్చి తెలిపారు. దర్యాప్తు సంస్థలు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, 2023 (బిఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 193 కింద కేసు ముగింపు నివేదికలను దాఖలు చేయవచ్చని, అదే సమయంలో సంబంధిత పబ్లిక్ ప్రాసిక్యూటర్లు చట్టబద్ధమైన ప్రక్రియకు అనుగుణంగా విచారణ నుండి ఉపసంహరణ కోరవచ్చని ఆయన సూచించారు. తదుపరి విచారణ కోసం ఆగస్టు 18కి వాయిదా వేసింది.

# ప్రభుత్వాసుపత్రుల్లో ఆక్సిజన్ లెక్కలు తేల్చాలి

>> కొవిడ్ అనంతరం 2022- 26 మధ్య నాలుగేళ్ల కాలంలో ఎల్ఎంఓ కొనుగోలు వ్యయం రూ.180.82 కోట్లకు చేరిందని మంత్రి సమీక్షా సమావేశంలో గుర్తించారు. గత నాలుగేళ్లలో కొత్త బోధనాసుపత్రులు, కొత్త ఆసుపత్రులు ఉనికిలోకి రావడం, పడకలు పెరగడం పెరుగుదలకు కొంతమేరకు కారణమైనప్పటికీ అధికారులు వివరించిన ఆక్సిజన్ డిమాండ్, వాస్తవ సరఫరాకు మధ్య భారీ అంతరం కనిపిస్తోందని, దీనిపై లోతుగా పరిశీలించి కొనుగోలు వ్యయాన్ని తగ్గించే దిశగా అవకాశాలను పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. ఈ పరిశీలనకు అనంతపురం బోధనాసుపత్రి (సూపర్ స్పెషాలిటీతో సహా), గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం బోధనాసుపత్రులతోపాటు రెండు జిల్లా, రెండు ఏరియా ఆసుపత్రులను ఎంపిక చేశారు. ఆరోగ్య పథకాల అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్న పాత్ సంస్థ ఈ అధ్యయనాన్ని చేపడుతుంది.

**పిఎస్ఏ ప్లాంట్లు ఉపయోగమా..నిరర్థకమా:** కోవిడ్19 నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సాయంతో డీఎంఈ పరిధిలో 62 ఆసుపత్రుల్లో, సెకండరీ హెల్త్ పరిధిలో 100 (మొత్తం 162 ) పీఎస్ఏ ప్లాంట్లను ఏర్పాటుచేశారు. అయితే ఈ ప్లాంట్ల ద్వారా తయారయ్యే ఆక్సిజన్ ప్యూరిటీ (నాణ్యత), నిర్వహణా నియంత్రణకు సంబంధించి తగిన సాంకేతి సిబ్బందని నియమించకపోవడం, ఐసీయూ మరియు సాధారణ వార్డులకు ఆక్సిజన్ సరఫరాకు సంబంధించిన నాణ్యతతో నిమిత్తం లేకుండా ఒకే పైపులైన్ వ్యవస్థ ఉండడంవంటి వివిధ కారణాలవల్ల 162 కు 161 పీఎస్ ఎ ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. ఈ ప్లాంట్ల మరమ్మతులకు డిఎంఈ పరిధిలో రూ.6.20 కోట్లు, నిర్వహణకు ఏటా రూ. 2.60 కోట్లు, డియస్‌హెచ్ పరిధిలో మరమ్మతులకు రూ.4.76 కోట్లు, నిర్వహణ కోసం ఏటా రూ 6.7 కోట్లు అవసరమవుతుందని, మంత్రికి వివరించారు. ఈ మేరకు నిధులు ఖర్చుచేసిన ఈ పీఎస్ఏ ప్లాంట్లను పూర్తిస్థాయిలో వినియోగించవచ్చా? ఆర్థికంగా ఈ ఖర్చు సమర్థనీయమా? కాకుంటే ఈ నిర ర్థక ప్లాంట్లను ఏంచేయాలన్న విషయాలపై కూడా నివేదిక తెప్పించాలని మంత్రి ఆదేశించారు. రాజస్థాన్ రాష్ట్రంలో శీతీ ప్లాంట్ల పనితీరును కూడా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

# తగ్గిన వరద ఉధృతి

>> ప్రవాహాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. వరద ప్రభావం పూర్తిగా తగ్గే వరకు గోదావరి నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా, ప్రజలు నదిలో స్నానాలు చేయకుండా, బ్యారేజీపైకి లేదా నది ఒడ్డుకు వినోదం కోసం వెళ్లవద్దని హెచ్చరించారు. తక్కువ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ, పోలీసు, విపత్తు నిర్వహణ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. వరద పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. వరద ప్రవాహం తగ్గుతున్నప్పటికీ పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరుకోలేదని, అందువల్ల మొదటి ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా జాగ్రత్తలు పాటించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు.

## సరసమైన ధరలకే నాణ్యమైన సరకులు

>> కిలో రూ. 52,బీపీటీ రారైస్‌ను కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నారు. గుర్తింపు కార్డును చూపించి ప్రతిఒక్కరూ గరిష్టంగా 10కిలోల వరకు బియ్యం కొనుగోలు చేసే వెసులుబాటు కల్పించామన్నారు. మంత్రి కొల్లు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మిర్చి, పొగాకు, మామిడి రైతులు సమస్య ఉందని చెప్పగానే అండగా నిలిచాం. ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పిన వెంటనే ఫీడ్ ధరలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాం. రైతుల నుండి పంట కొనుగోలు చేసిన 24 గంట్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ఉద్యోగులకు డిఎ పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సోమవారం ఓ శుభవార్త అందింది. ఈసారి కరవు భత్యం పెంపుపై స్పష్టత వచ్చింది. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనేందుకు వీలుగా ఈసారి కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డిఎ పెరిగే అవకాశం ఉందని ఆర్థిక శాఖ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో లక్షలాది మంది ఉద్యోగుల జీతాలు పెరగనున్నాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జులై 1 నుంచి ఈ డిఎ పెంపు అమలులోకి రానుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న డిఎ మూల వేతనంలో 60 శాతంగా ఉంది. తాజాగా పెంపుతో ఇది 63 శాతానికి చేరబోతోంది. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన పారిశ్రామిక కార్మికుల వినియోగదారుల ధరల సూచీ ఆధారంగా ఈ డిఎ శాతాన్ని ప్రభుత్వం ఖరారు చేస్తుంది. కేంద్రం సాధారణంగా ప్రతి యేటా జనవరి 1, జులై 1 తేదీల నుంచి అమలులోకి వచ్చేలా రెండుసార్లు డిఎను సవరిస్తుంది. గతేడాది జులై నుంచి ఈ యేడాది జూన్ వరకు 12 నెలల కాలంలోని వినియోగదారుల ధరల సూచీ సగటు ఆధారంగా ఈ లెక్కింపు చేస్తారు.

## అత్యాచార కేసు:

# పదేళ్ల జైలు

### అభియోగాలు రుజువు చేసిన అవనిగడ్డ పోలీసులు

**విజయవాడ.ఆగస్టు 3,ప్రభాతవార్తప్రతినిధి:** అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 206/2023 గా నమోదున అత్యాచార కేసు 376(2), 406, 420)లో నిందితుడు దాసరి రవితేజ, రేగు లంక, పులిగడ్డ గ్రామం, అవనిగడ్డ మండలానికి చెందిన వ్యక్తిపై న్యాయస్థానం నేరం రుజువైనట్లు నిర్ధారిస్తూ 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.5,000 జరిమానా విధించింది.ఎస్.సి. నెం. 174/2025లో విచారణ జరిపిన మచిలీపట్నం 9వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి టి. రాజా వెంకటాద్రి గారు ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా ఎస్పి వి .విద్యాసాగర్ నాయుడు, మాట్లాడుతూ, మహిళలపై జరిగే లైంగిక నేరాల విషయంలో జిల్లా పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోరని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేసి, నేరస్థులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు. మహిళల భద్రతకు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తారని, మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

# 'గ్రేట్ గ్రీన్‌వాల్' వేగం పెంచండి

>> ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న తీర ప్రాంత జిల్లాలకు విపత్తుల ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి అసాధారణ వాతావరణ పరిస్థితుల నుంచి మన తీరాన్ని రక్షించుకోవడంలో గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషించనుంది. అందుకే కూటమి ప్రభుత్వం గ్రేట్ గ్రీన్ వాల్‌ను ప్రతిష్ఠాత్మకంగా ముందుకు తీసుకువెళ్తోంది. రాష్ట్రంలో విస్తరించి ఉన్న 1,053 కి.మీ. తీర ప్రాంతం వెంబడి 5 కిలోమీటర్ల వెడల్పున పచ్చదనంతో కూడిన గోడను ఏర్పాటు చేస్తున్నాం. అందులో ఈ ఏడాది 8,888 హెక్టార్లలో గ్రీన్ వాల్ విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశాం. మొదటి అర్ధభాగంలో వాతావరణ అనుకూలతల ఆధారంగా కొంత మేర మొక్కలు నాటే ప్రక్రియ పూర్తయ్యింది. ద్వితీయార్థంలో తాటి విత్తనాలు అందుబాటులోకి రానున్నాయి. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వీటి సేకరణ, నాటే ప్రక్రియను పూర్తి చేయాలి.దాదాపు 5,000హెక్టార్లలో తాటి వనాలఏర్పాటును ఈ ఏడాది లక్ష్యంగా పెట్టుకున్నాం. కాలువ గట్లు, చెరువులు, తీర ప్రాంతాల్లో తాటి చెట్లు గాలి నిరోధక వ్యవస్థగా నిలుస్తాయి. తాటివనాలు, సామాజికవనాల ఏర్పాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి.

**మడ అడవుల విస్తరణలో పురోగతి..**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గడచిన రెండేళ్లలో మడ అడవుల పెంపకంలో చక్కటి పురోగతి సాధించాం. 202425 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 740 హెక్టార్లు, 2025 26లో 1,930 హెక్టార్ల మేర మడ అడవుల విస్తరణ చేపట్టాం. తద్వారా మడ ఫారెస్టింగ్‌లో దేశంలోనే రెండో స్థానంలో నిలిచాం.ఈ అద్భుత ఘనత సాధనకు కృషి చేసిన సిబ్బందికి, సహాయ సహకారాలు అందించిన పర్యావరణ నిపుణులకు హృదయపూర్వక అభినందనలు. సాధారణంగా మడ అడవుల స్థాపనకు అక్టోబర్ నుంచి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఈ ఏడాది మరింత బాధ్యతాయుతంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. నవంబర్, డిసెంబర్ మాసాల్లో మిష్టి-2 కింద 305 హెక్టార్లలో మడ అడవుల పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాం. తీర ప్రాంత రక్షణ కవచం అయిన మడ అడవుల ప్రాధాన్యతను గ్రహించి, నిర్ణీత సమయంలో విస్తరణ కార్యక్రమాలు పూర్తి చేయాలి.

**జిల్లాలవారీగా నిర్దేశిత లక్ష్యాలు..**

గ్రేట్ గ్రీన్ వాల్ కార్యాచరణ ప్రణాళికల్లో భాగంగా ఈ ఏడాది 48 హెక్టార్లలో పరిహార అటవీకరణ చేపట్టాం. ఇదివరకే చాలా వరకు పూర్తి కావచ్చింది. అత్యధికంగా 5 వేల హెక్టార్లలో తాటి వనాలు నాటుతున్నాం. గ్రీన్ క్లైమేట్ ఫండ్ కింద మరో 1,993హెక్టార్లను దేశీయ మొక్కలతో నింపేయనున్నాం.727 హెక్టార్లలో షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్లు లక్ష్యాలుగా నిర్దేశించాం. వీటిలో మడ అడవులు, తాటి వనాలు మినహా మిగిలిన అటవీకరణ అంచెల వారీగా చేపట్టాలి. తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థలు, క్షీణించిన భూభాగాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలి. వీబీ జీ రాం జీ ద్వారా తీర ప్రాంతం వెంబడి నాటేందుకు వీలుగా మరో 70 లక్షల మొక్కలు సిద్ధం చేస్తున్నాం. సుమారు 2,500 హెక్టార్లలో ఈ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూ పొందించాం. అందులో ఒక్క రాజమహేంద్రవ రం సర్కిల్‌లోనే 3,243 హెక్టార్లలో కలప ఉత్పత్తి, దేశీయ మొక్కలు నాటనున్నాం. గుం టూరు సర్కిల్‌లో 1,832 హెక్టార్లు, విశాఖ సర్కి ల్‌లో 1,764 హెక్టార్లు లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.

## మద్యం స్కాంలో నిందితుల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం రవాణా టెండర్ల స్కాంలో నిందితులకు రిమాండ్ పొడిగించారు. ఈ నెల 17 వరకు రిమాండ్‌ను విజయవాడ కోర్టు పొడిగించింది. రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి, సునీల్‌ను అధికారులు వర్చువల్‌గా హాజరుపరిచారు. హైదరాబాద్ చంచల్‌గూడ జైలులో నిందితులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# నీటి ఎద్దడి రానివ్వకండి

>> అన్నారు.ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీజీఎస్ పరిధిలో అవసరమైన చర్యలు ఉండాలన్నారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం. ఈ నెల 10వ తేదీ తర్వాత ఉద్యోగ సంఘాలతో సీఎం చంద్రబాబు భేటీ అవుతారు. ఇప్పటికే పలు దఫాలుగా ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్‌కమిటీ చర్చలు జరిపింది.తాజాగా ఉద్యోగుల సంఘం ఐక్య కార్యచరణ సమితి నాయకులు మంత్రి వర్గ ఉపసంఘంతో సుమారు ఆరుగంటలపై చర్చలు జరిపారు.ఉద్యోగులు సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు, దీర్ఘకాలిక బకాయిలు తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.



వర్షాకాల సమావేశాలు జరుగుతున్న పార్లమెంట్ వద్ద సోమవారం అమిత్‌షా

# ఎమ్మెల్సీ అనంత బాబు కేసు విచారణ

**రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు3,ప్రభాతవార్త:** అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో బెయిల్ పై విచారణ కొనసాగింది. ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను బెదిరించిన కేసులు బెయిల్ పిటిషన్ పై తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునేద్ అహ్మద్ మోలానా విచారణ చేపట్టి ఈనెల ఐదున ఆదేశాలు ఇవ్వనున్నట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ళ సుబ్బారావు తెలిపారు.65బి సర్టిఫికేషన్ లో ప్రాసిక్యూషన్ తరపున పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు.

ఈనెల 6 ,7 తేదీల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాక్షులను విచారిస్తారని వెల్లడించారు.

# వైజాగ్ పేరు

>> నగరం జిల్లాలో భోగాపురం విమానాశ్రయం ఉన్నప్పటికీ వైజాగ్ అని పిలవడంలో తప్పులేదని నిబంధనల మేరకే వైజాగ్ పేరు ప్రస్తావించడం జరుగుతుందని గమనించాలన్నారు. భోగాపురం విమానాశ్రయంలో ఇప్పటికే 70 స్థానికులకే బ్లూ కాలర్ జాబులు ఇవ్వటం జరిగిందని, వైట్ కాలర్ జాబులకు కావలసిన అర్హత, అనుభవంతో పాటు నేర్పరితనం కోసం వేరే వారిని నియమించడం జరుగుతుందనీ, ఉద్యోగ విషయాలలో కూడా అపోహాలు వద్దని మరొక్కసారి జిఎంఆర్ సంస్థతో మాట్లాడటం జరుగుతుందన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సూపర్ సక్సెస్ కావడంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికి కూడా ప్రత్యేకించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. జిల్లా అధికారి స్థాయి నుండి గ్రామస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరు చాలా బాధ్యతతో పని చేయడంతో పాటు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కూడా ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. మన ప్రాంతానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ అపూర్వ స్వాగతం పలకాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా మీడియా మిత్రులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విభాగాలలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడంతోనే ఎయిర్‌పోర్ట్ ప్రారంభం కార్యక్రమంలో ఎటువంటి లోపాలు జరగకుండా ప్రధాని మోడీ సభ సక్సెస్ కావడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. భోగాపురం విమానాశ్రయం రానున్న రోజులలో ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే గ్రోత్ ఇంజిన్ కావటంఖాయమని మంత్రి పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతఅభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ప్రజల్లో ఉన్న అపోహాలను మీడియా మిత్రులు తొలగించాలన్నారు.

## 12వ తేదీన సంపూర్ణ సూర్య గ్రహణం

### భారత్‌లో కనిపించదు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన ఆకాశంలో సంపూర్ణ సూర్య గ్రహణం రూపంలో మరో ఖగోళ అద్భుతం కనువిం దు చేయనుంది. రష్యా, యూరప్ దేశాలు, ఉత్తర అమెరికా, అట్లాంటిక్ మహా సముద్రం, గ్రీన్‌లాండ్ ప్రాంతాలలో ఈ సంపూర్ణ సూర్య గ్రహ ణం ఏర్పడనుంది. గ్రీన్‌లాండ్, స్పెయిన్, పోర్చుగల్‌లో గ్రహణాన్ని పూర్తిగా వీక్షించే అవకాశం వుండడంతో ఖగోళ శాస్త్రవేత్తలు ఆ దేశాలకు ము ందుగానే పయనమయ్యారు. భారత కాలమానం ప్రకారం రాత్రి 9.45 గంటలకు మొదలవనున్న ఈ గ్రహనం మరుసటి రోజు తెల్లవారుజా మున 2.15 గంటలకు ముగుస్తుంది. రాత్రి సమయం కావడంతో భారత్‌లో ఈ గ్రహణం వీక్షించే అవకాశం లేదు. భారత్‌లో గ్రహణం ఏర్పడనందున ఇక్కడ ఎలాంటి సూతకాలం లేదని ఆగమన పండితులు చెబుతున్నారు.

## సుప్రీం జడ్జిలు 38కి పెంపు

>> కుండానే స్పీకర్ ఆమోదం తెలిపారు. అనంతరం సభను రేపటికి వాయిదా వేశారు. సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెంపు విషయంపై మే నెలలోనే కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దానిని కార్యరూపంలోకి తీసుకొస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దిసుప్రీం కోర్టు (నంబర్ ఆఫ్ జడ్జెస్) అమెండ్‌మెంట్ ఆర్డినెన్స్ 2026ను జారీచేశారు. ఈ ఏడాది జారీ చేసిన తొలి ఆర్డినెన్స్ ఇదే. ఇప్పుడు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లు లోక్‌సభ ఆమోదం పొందింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950 జనవరి 26వ తేదీన 8 మంది న్యాయమూర్తులతో ప్రారంభమైన సర్వోన్నత న్యాయస్థానం 76ఏళ్లలో సంఖ్యాపరంగా 30కు, నిష్పత్తి ప్రకారం 375 శాతం పెరిగినట్లయింది.

## వారం - వర్జ్యం

04-08-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆశ్లేష కార్తె,
తి.షష్ఠి రా.10.00
న.రేవతి రా.9.50
వ.ఉ.9.54-ఉ.11.29
దు.1. ఉ.8.22-ఉ.9.13
దు.2. రా.11.46-రా.12.37
రాహు. మ.3.00-మ.4.30
శుభ లేదు

## వార్తాఫలం

**మేషం :** ప్రజలతో సంబంధాలు మెరుగుపరచుకోవడానికి అవిరళ కృషి చేస్తారు. కీళ్ళ బాధలు ఇబ్బంది పెడతాయి.

**వృషభం :** స్త్రీల వలన చిక్కు సమస్యలు ఏర్పడతాయి. ఫలితాలు మాత్రం వెను వెంటనే రావు. క్రయ విక్రయాలకు దూరంగా ఉండండి.

**మిథునం :** శత్రువర్గంలోని అనైక్యతను గుర్తించి వారితో ముఖాముఖి పోరాడి లాభపడతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**కర్కాటకం :** ఎవ్వరినీ నమ్మకుండా మీ పనిని మీరే స్వయంగా చేసుకోవడం చెప్పదగినది. దైవానుగ్రహాన్ని ఎంతగానో నమ్ముకుంటారు.

**సింహం :** పని వత్తిడి అధికమవటం వలన క్షణం తీరిక లేకుండా శ్రమిస్తారు. స్త్రీలతో విభేదాలు కాకుండా జాగ్రత్తలు పాటించండి.

**కన్య :** పోటీ పరీక్షలలో అతికష్టం మీద విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు పెరుగుతాయి.

**తుల :** అప్పు చేయక పోవటమే నిజమైన పొదుపు అని గుర్తిస్తారు. ప్రతికూల వాతావరణాన్ని కూడా కృషితో అనుకూలంగా మలచుకుంటారు.

**వృశ్చికం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కళా రంగంలోని వారికి విదేశీ పర్యటనలు

**ధనుస్సు :** కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయ సందర్శనం చేసుకుంటారు. సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్టి సాగిస్తారు.

**మకరం :** సానుకూలంగా ఆలోచించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోండి. వాహన సౌఖ్యం.

**కుంభం :** మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు లాభించవు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటమే శ్రేయోదాయకం.

**మీనం :** సంఘంలో ఉన్నతమైన వారు మీకు అనుకూలంగా వ్యవహరించడం కొంత ఊరట కలిగించే అంశమవుతుంది.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దుర్గమ్మకి లక్ష్మీ కాసుల హారం కానుక



ఇంద్రకీలాద్రి, ఆగస్టు 3 ప్రభాతవార్త: దుర్గమ్మకి సోమవారం విజయవాడకు చెందిన దొండేటి లక్ష్మీరత్న జ్యోతి మరియు కుటుంబ సభ్యులు 108 గ్రాముల బరువైన రు.17లక్షల విలువైన లక్ష్మీకాసుల హారాన్ని కానుకగా డిప్యూటీ ఇఒ. కిషోర్ కుమార్‌కు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

**ఆగస్టు 15 కల్లా నూతన లడ్డూ పోటు, అన్నప్రసాద భవనాలు సిద్ధం:** ఆగస్టు 15కల్లా నూతన లడ్డూపోటు, అన్న ప్రసాద భవనాలు భక్తులకు అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్ అన్నారు. ఈ మేరకు అధికారులకు ఆయన ఆదేశించారు. మంగళవారం ఆయన నూతన భవనాల నిర్మాణాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనూతన భవనాలకు సంబంధించిన అన్ని రకాల సివిల్, ఇంజినీరింగ్, తుది మెరుగులు (ఫినిషింగ్) పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగ సిబ్బందిని, కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశామని వివరించారు.

**శ్రావణ మాసంలో భక్తులకు అందుబాటులోకి:** కనకదుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు పవిత్ర శ్రావణ మాసంలో రోజువారీ భక్తుల రద్దీ విపరీతంగా పెరుగుతుందని, దానిని దృష్టిలో ఉంచుకుని ఈ రెండు నూతన భవనాలను శ్రావణ మాసంలోనే వైభవంగా ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రణాళికా బద్ధంగా సిద్ధమవుతున్నామని కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో ఇఒ. వి.కె. శీనా నాయక్, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ జి.వి.ఆర్. శేఖర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎల్. రమాదేవిలతో పాటు దేవస్థాన ఇంజినీర్లు,ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



భక్తుల నుండి ఆషాఢం సారె అందుకుని అనుగ్రహిస్తున్న దుర్గమ్మ

**పాతపాడు సోలార్ ప్లాంట్ విద్యుదీకరణ విజయవంతం:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం (ఇంద్రకీలాద్రి) విద్యుత్ స్వయంసమృద్ధి లక్ష్యంగా పాతపాడు గ్రామంలోని దేవస్థాన భూమిలో నెలకొల్పిన శ్రీ కనకదుర్గమ్మ వారి సోలార్ విద్యుత్ కేంద్రంలో రెండు 500 కిలోవాట్ల (ఒక మెగావాట్) సామర్థ్యం కలిగిన ప్లాంట్లు విజయవంతంగా విద్యుదీకరణ పూర్తయిందని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిసిపిడిసిఎల్) ఉన్నతాధికారులు పాతపాడు ప్లాంట్‌ను సందర్శించి, విద్యుత్ ఉత్పత్తి మరియు అనుసంధాన ప్రక్రియను సమగ్రంగా తనిఖీ చేసినట్లు ఈవో తెలిపారు. ఎపిసిపి డిసిఎల్ అధికారుల సమక్షంలో సోలార్ ఇన్వర్టర్లు, గ్రిడ్ అనుసంధాన వ్యవస్థను పరిశీలించి ప్లాంట్‌ను దిగ్విజయంగా విద్యుదీకరించారని, ప్లాంట్ నుండి ఉత్పత్తి అయ్యే మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించే ప్రక్రియలో భాగమైన అత్యంత కీలకమైన ఏబీటీ మీటర్ల అమరిక పనులను ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయని ఈవో తెలిపారు. ఈ మీటర్ల ఏర్పాటు పూర్తికాగానే, ఇంద్రకీలాద్రి వినియోగం పోను మిగిలిన సోలార్ విద్యుత్‌ను నెట్ మీటరింగ్ విధానం ద్వారా అధికారికంగా గ్రిడ్‌కు సరఫరా చేయడం ప్రారంభమవుతుందని, దీని ద్వారా దేవస్థానానికి గణనీయమైన విద్యుత్ బిల్లుల ఆదా, ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

**శాకంభరీ ఉత్సవాల దాతలకు శ్రీ అమ్మవారి ప్రత్యేక దర్శనం:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగిన శాకంబరి ఉత్సవాలకు కూరగాయలు, పండ్లు విరాళంగా అందించిన దాతలకు ఇఒ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయా దాతలకు శ్రీఅమ్మవారి మూలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణ అలంకరణ నిమిత్తం భక్తిశ్రద్ధలతో విరాళంగా కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లను అందించిన దాతలకు దేవస్థానం తరఫున ప్రత్యేక దర్శనం, వేదాశీర్వచనం కల్పించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు దాతలకు, వారి కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు దాతలకు అమ్మవారి శేషవస్త్రం, పవిత్ర తీర్థప్రసాదాలు అందజేసి గౌరవించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బడేటి ధర్మారావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆషాఢ సారె 20వ రోజు సోమవారం శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో మహిళల రద్దీ విశేషంగా పెరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 48 సారె బృందాలు రాగా, సదరు బృందాలలో 18432 మంది భక్తులు సారె సమర్పణకు వచ్చారు. సారె బృందాలకు ఉచిత దర్శనం, ఆశీర్వచనం అందించారు.



# మంత్రి నారా లోకేష్ చొరవ

- విశాఖ నగర రవాణా ఆధునీకరణ వైపు అడుగులు
- కుదిరిన మాస్కో- విశాఖ స్మార్ట్ సిటీ ఒప్పందం

**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం నగర రవాణా ఆధునీకరణకు ఎపి ప్రభుత్వం- మాస్కో ప్రభుత్వాల మధ్య కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి నారా లోకేష్ చొరవతో మాస్కో- విశాఖ స్మార్ట్ సిటీ ఒప్పందం సాధ్యమైందని ప్రభుత్వం ప్రకటించింది. మాస్కోలో జరిగిన అంతర్జాతీయ రవాణా సదస్సులో జివిఎంసి, మాస్కో ప్రభుత్వాల మధ్య ఒప్పందంపై సంతకాలు చేసాయి. ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఎఐ ఆధారిత రవాణా, డిజిటల్ టికెటింగ్, స్మార్ట్ మొబిలిటీపై పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనలో జరిగిన చర్చల ఫలితంగానే ఈ ఒప్పందం కుదిరినట్లు తెలియజేశారు. ప్రపంచ స్థాయి రవాణా నమూనాలను విశాఖలో అమలు చేసే దిశగా సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల మార్పిడితో విశాఖను ప్రపంచ స్థాయి స్మార్ట్ సిటీగా, భవిష్యత్‌కు అనుగుణమైన టెక్నాలజీ ఆధారిత నగరంగా తీర్చిదిద్దే దిశగా ఈ ఒప్పందం కీలక అడుగని ప్రభుత్వం పేర్కొంది.

## ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి అరెస్టుపై శాసనసభ కార్యదర్శి కార్యాలయం బులెటిన్ విడుదల

**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి అరెస్టు వ్యవహారంపై ఎపి శాసనసభ కార్యదర్శి జనరల్ కార్యాలయం బులెటిన్ విడుదల చేసింది. శాసనసభ సభ్యులందరికీ సమాచారం అందిస్తూ జారీ చేసిన ఈ బులెటిన్‌లో ఎమ్మెల్యే అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బులెటిన్ ప్రకారం.. ఆగస్టు 2వ తేదీ తెల్లవారు జామున 3 గంటలకు కర్నూలు జిల్లా చిప్పగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో విరూపాక్షి పోలీసులు అరెస్టు చేశారు. ఎమ్మెల్యేను ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేసినట్లు బులెటిన్‌లో వెల్లడించారు. చిప్పగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 37/2026 కేసులో అరెస్టు అయినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే చిప్పగిరి పోలీస్ స్టేషన్‌లోనే నమోదైన మరో క్రైమ్ నంబర్ 38/2026 కేసులోనూ ఎమ్మెల్యే ఏ1గా ఉన్నట్లు అసెంబ్లీ బులెటిన్‌లో పేర్కొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు శుభవార్త

- రుణాలపై సర్వీసు చార్జీలు, వడ్డీ రేట్లు తగ్గింపు

**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. డ్వాక్రా సంఘాల ద్వారా ప్రభుత్వం నుంచి సాయం పొందుతున్న మహిళలకు మరింత లబ్ధి కలిగే విధంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా గ్రామీణ బ్యాంకుల్లో భారంగా మారిన సర్వీస్ ఛార్జీలతో పాటు రుణాలపై వడ్డీ రేట్ల నుంచి ఊరట కల్పించింది. దీంతో డ్వాక్రా సంఘాల మహిళలు ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తంచేస్తున్నారు. గ్రామీణ బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల రుణాలపై అన్ని సేవా ఛార్జీల్ని మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.5 లక్షలు పైబడిన స్వయం సహాయక సంఘాల రుణాలపై వడ్డీని 13శాతం నుంచి 12శాతానికి తగ్గించారు.

## కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ క్రీడాకారులు అద్భుతంగా రాణించారు: డి.సిఎం పవన్



**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కామన్వెల్త్ గేమ్స్‌లో భారత క్రీడాకారులు అద్భుతంగా రాణించారని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రశంసించారు. '39 పతకాలు సాధించడం దేశానికి ఎంతో గర్వకారణం. ఈ విజయం మన అథ్లెట్ల పట్టుదల, పోరాట పటిమకు నిదర్శనం. ప్రతి పతకం వెనుక దేశం కోసం ఆడాలనే బలమైన కోరికలు ఉన్నాయ్లు అని పవన్ కల్యాణ్ అన్నారు. రాత్రింబవళ్లు శ్రమించిన కోచ్‌లు, సహాయక సిబ్బంది కృషికి అభినందనలు తెలిపారు. పోటీల ప్రారంభం నుంచి ముగింపు వరకు అద్భుత క్రీడాస్ఫూర్తి చూపారని అన్నారు. రికార్డులు సృష్టిస్తూ క్రీడారంగాన్ని కొత్తదిశ వైపు తీసుకెళ్తున్నారని పవన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పెద్ద విజయాలకు ఈ ప్రయాణం స్ఫూర్తినివ్వాలని పవన్ అన్నారు. పతకాల వేదికపై నిలిచిన ప్రతి విజయం వెనుక అంకితభావం గల కోచ్‌లు, అలుపెరుగని కుటుంబాలు, అవిశ్రాంత సహాయక సిబ్బంది, ఆకాంక్షలను విజయాలుగా మార్చిన లెక్కలేనన్ని అదృశ్య ప్రయత్నాలు ఉన్నాయని వివరించారు. ప్రారంభ ఈవెంట్ నుంచి ఫైనల్ పోటీ వరకు, టీమ్ ఇండియా అసాధారణమైన పట్టుదల, క్రీడాస్ఫూర్తి, శ్రేష్ఠతను ప్రదర్శించిందని తెలిపారు. ప్రపంచ వేదికపై త్రివర్ణ పతాకాన్ని మోసుకెళ్లిన ప్రతి క్రీడాకారుడు, 140 కోట్లకు పైగా భారతీయుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# దళిత మహిళపై దాడి అమానుషం

- వైసిపి దౌర్జన్యాలను సాగనివ్వం
- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



నేమకల్లులో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** ఆలూరు నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే విరూపాక్షి, అతని అనుచరుల దాడిలో తీవ్రంగా గాయపడిన దళిత మహిళ సుచిత్రను కర్నూలు జిల్లా ఆలూరు మండలంలోని నేమకల్లు గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను అడిగి ఘటన వివరాలను తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన వైసిపి నాయకుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దళిత మహిళపై జరిగిన దాడి అత్యంత అమానుషమని, సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంటరిగా ఇంట్లో ఉన్న మహిళపై గుంపుగా వెళ్లి దాడి చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఒక మహిళను కొట్టడం, కాళ్లతో తన్నడంతో పాటు సభ్యసమాజం తలదించుకునేలా వివస్త్రను చేయటానికి పాల్పడటం దారుణమన్నారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేరచరిత కలిగిన వ్యక్తులను ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో ఒక రకమైన అస్థిరతను సృష్టించేం దుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలను భయపెట్టే, దళితులపై దాడులు చేసే, మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడే ఎలాంటి శక్తులనైనా ప్రభుత్వం కఠినంగా అణచివేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు, హింసకు తావులేదని హెచ్చరించారు.

# రైతుల గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

- జగన్ హయాంలో రైతులు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించింది
- మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల సంక్షేమం విషయంలో గత వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పుడు రైతులపై ప్రేమ ఉన్నట్టుగా మాట్లాడటం జగన్‌మోహన్ రెడ్డికి ఏమాత్రం తగదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఐదేళ్ల పాలనలో పొగాకు రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినా వారికి అండగా నిలవడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని అన్నారు. ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 12.93 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుతో చేతులు దులుపుకుని రైతులను మార్కెట్ కరుణకే వదిలేసిందని మండిపడ్డారు. రైతులకు శాశ్వత ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవడంలో, మార్కెట్‌లో సమర్థవంతంగా జోక్యం చేసుకోవడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పొగాకు రైతుల సమస్యలను అత్యంత ప్రాధాన్యం గా తీసుకుని కార్యాచరణ ప్రారం భించిందని మంత్రి తెలిపారు. గత ఏడాదిలోనే సుమారు 25 మిలియన్ కిలోల హెచ్‌డి బర్లీ పొగాకును రూ.270 కోట్ల విలువతో కొనుగోలు చేసి వేలాది మంది రైతులకు అండగా నిలిచామని చెప్పారు. ఎఫ్‌సివి (వర్జీనియా) పొగాకు రైతులను ఆదుకునేందుకు లో, ఆఫ్ గ్రేడ్ రకాల పొగాకుకు కిలోకు రూ.10ల ఎపి ప్రభుత్వ ప్రోత్సాహకం అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. సుమారు 100 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల వరకు వడ్డీలేని రుణాలు అందించే కేంద్ర కార్యాచరణ కొనసాగుతోందన్నారు. రైతులకు మార్కెట్ భరోసాతో పాటు ఆర్థిక తోడ్పాటు కూడా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో నిరంతర సమన్వయంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయాన్ని సాధించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద అన్ని ఖరీఫ్ పంటలకు పంటల బీమా నమోదు, ప్రీమియం చెల్లింపు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించేలా కేంద్ర వ్యవసాయ శాఖ, బీమా సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా చర్చలు జరిపిందన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడంతో ఈ నిర్ణయం సాధ్యమైందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావం, ఇతర అనివార్య పరిస్థితుల వల్ల కలిగే పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో పంటల బీమా కీలక రక్షణగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# విజయవాడ ఇఎస్ఐ ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి

- ఇఎస్ఐసి వైద్య కళాశాల ఏర్పాటు చేయాలంటూ ప్రతిపాదన
- లోక్‌సభలో నియమం-377 కింద

**విజయవాడ ఇఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధి అంశాన్ని ప్రస్తావించిన ఎంపి కేశినేని శివనాథ్**




**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ గుణదాలలో ఉన్న ఉద్యోగుల రాష్ట్ర బీమా (ఇఎస్ఐ) ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా ఉన్నతీకరించడంతో పాటు అదే ప్రాంగణంలో ఇఎస్ఐసి వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో నియమం-377 కింద ప్రత్యేక అంశంగా ప్రతిపాదించారు ఈ సందర్భం గా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, విజయవాడ గుణదల ఇఎస్ఐ ఆసుపత్రి దాదాపు ఆరు దశాబ్దాలుగా పారిశ్రామిక కార్మికులు, ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం లబ్ధిదారులు, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోందన్నారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో 110 పడకలు మాత్రమే ఉండగా, మధ్య ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలకు చెందిన సుమారు 2.88 లక్షల మంది బీమాదారులు, దాదాపు 10 లక్షల మంది ఆధారిత కుటుంబ సభ్యులు ఈ ఆసుపత్రి సేవలపై ఆధారపడుతున్నారని తెలిపారు. గత కొన్నేళ్లుగా ఇఎస్ఐ లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ ఆసుపత్రి సామర్థ్యం మాత్రం అదే స్థాయిలో కొనసాగు తోందని ఎంపి పేర్కొన్నారు. అవసరమైన సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేయాల్సి వస్తోందని, దీనివల్ల కార్మిక కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడటంతో పాటు చికిత్సలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఇఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో దాదాపు 25 ఎకరాల ఖాళీ స్థలం అందుబాటులో ఉందని, అదనపు భూసేకరణ అవసరం లేకుండానే ఆసుపత్రిని విస్తరించే అవకాశం ఉందని ఎంపి శివనాథ్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక వైద్య సదుపాయాలతో కూడిన టెర్షియరీ కేర్ ఆసుపత్రిని నిర్మించాలని కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం ఉన్న 110 పడకల ఆసుపత్రిని 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు అదే క్యాంపస్‌లో ఇఎస్ఐసి వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ తక్షణ చర్యలు చేపట్టాలని ఎంపి లోక్‌సభ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదన అమలైతే దాదాపు 13లక్షల మంది ఇఎస్ఐ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని ఎంపి తెలిపారు. అలాగే అత్యవసర వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని పేర్కొన్నారు. వైద్యకళాశాల ఏర్పాటుతో వైద్య విద్యార్థులకు కొత్త అవకాశాలు లభించడంతో పాటు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పారిశ్రామిక కార్మికుల సంక్షేమం, నాణ్యమైన ఆరోగ్య సేవల విస్తరణ, వైద్య విద్య అభివృద్ధి లక్ష్యాలతో చేసిన ఈ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం, ఉద్యోగుల రాష్ట్ర బీమా సంస్థ సానుకూలంగా స్పందించి, విజయవాడ ఇఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని ఎంపి కోరారు.


కెనరా బ్యాంక్ Canara Bank — ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008 ఎపి, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) /హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన /ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.09-09-2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు అక్కడ ఏమున్నదో అది అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 09-09-2026, మ॥ 02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 09-09-2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 09-09-2026, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి) | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| ఋణగ్రహీత & సహ-ఋణగ్రహీత: 1) శ్రీమతి వాసంశెట్టి సుజాత, భర్త: వాసంశెట్టి వీర వెంకట సత్యనారాయణ & 2) శ్రీ వాసంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: సూర్య నారాయణ తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 35,02,218.46 + వడ్డీ + ఇతర ఖర్చులు. | షెడ్యూల్ ఎ: తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు S.R.O, కొవ్వూరు మండలం, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, 22వ వార్డు, సమీప డోర్ నెం. 4-2-29, ఆర్ ఎస్ నెం.594/2 లో విస్తీర్ణం ఎ. 1-20 సెంట్లు లేదా 5808 చ॥గ॥లు స్థలంలోని విస్తీర్ణం 2673.811 చ॥గ॥ల లేదా 2235.642 చ॥మీ॥ల స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. పైన తెలిపిన విస్తీర్ణం 2673.811 చ॥గ॥ల స్థలంలో "శ్రీ లక్ష్మి గణపతి స్క్వేర్" అను పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్. షెడ్యూల్ బి: గ్రౌండ్ ఫ్లోర్/ఫ్లాట్. G.F నెం. 4 [గ్రౌండ్ ఫ్లోర్]: "ఎ" షెడ్యూల్ ఆస్తి నందు గ్రౌండ్ ఫ్లోర్ -4లో గల, నిర్దిష్టంగా విభజించబడని ఉమ్మడి హక్కుతో ఉన్న విస్తీర్ణం 50.748 చ॥గ॥ల స్థలం = 42.431 చ॥మీ॥ల స్థలం, కార్పెట్ ఏరియా, పార్కింగ్ 100 చ॥అ॥లు, లిఫ్ట్, జనరేటర్, కార్ పార్కింగ్, ప్లింత్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియాలతో కలిపి మొత్తం సూపర్ బిల్టప్ ఏరియా 1230 చ॥అ॥లుతో టూ బెడ్ రూమ్స్ ఫ్లాట్ కలదు. హద్దులు డీడ్ ప్రకారం. ఈ హద్దుల యందు విస్తీర్ణం 1130 చ॥అ॥లుతో టూ బెడ్ రూమ్, దీనితో పాటు కామన్ ఏరియా, సాధారణ మెట్లు, లిఫ్ట్, ఉమ్మడి బోరు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా మరియు ఇతర ఈజిమెంటరీ హక్కులు మొ॥వితో కలదు. | రూ. 38,70,000/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) | రూ. 3,87,000/- (అక్షరాల మూడు లక్షల ఎనభై ఏడు వేల రూపాయలు మాత్రమే) |

ఆస్తి తనిఖీ తేది & సమయం: 07.09.2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.bank.in లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 /8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com / support.ebkray@procure247.com

తేది: 31.07.2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank — ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఎపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 24.08.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 24.08.2026, మ॥ 02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 24.08.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 24.08.2026, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

| వ. నెం | ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి) | తనఖాలో ఉన్న ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ. లో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|---|
| 1 | రాజమండ్రి మెయిన్-II బ్రాంచ్ ఋణగ్రహీత: M/s లక్ష్మి నారాయణ మెటల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి దావర్తి రమాదేవి, భర్త: నాగ శేషగిరిరావు, హామీదారు: శ్రీ నాగ శేషగిరిరావు దావర్తి, తండ్రి: అచ్యుతరావు. తేది 30.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 52,91,604.30 + వడ్డీ + ఇతర ఖర్చులు. | డాక్యుమెంట్ నెం.3907/2011 ప్రకారం శ్రీమతి దావర్తి రమాదేవి, భర్త: నాగ శేషగిరిరావుపేరున గల ఆస్తి : పశ్చిమగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, గౌరిపట్నం పంచాయతీ, కొండగూడెం గ్రామం, ఆర్.ఎస్ నెం 83/13 నందు మొత్తం ఎ॥ 72.00 సెంట్లు మధ్యలో తూర్పువైపుగా నున్న వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చబడిన ఎ॥ 2.25 సెంట్లు జిరాయితీ మెట్ట భూమి. హద్దులు డీడ్ ప్రకారం. పైన తెలుపబడిన ఆస్తి CERSAI Id: 400058893004. | రూ. 66,50,000/- | రూ. 6,65,000/- |
| 2 | రాజమండ్రి మెయిన్-II బ్రాంచ్ ఋణగ్రహీత: శ్రీ మల్లిన సత్యనారాయణ రావు, తండ్రి: వెంకటరావు హామీదారులు : 1) శ్రీమతి మల్లిన లక్ష్మితులసి, భర్త: మల్లిన సత్యనారాయణరావు, 2) శ్రీ మల్లిన శ్రీ హరిరావు, తండ్రి: మల్లిన సత్యనారాయణరావు తేది 31.07.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 1,62,23,185.38 + వడ్డీ + ఇతర ఖర్చులు. | సేల్ డీడ్ నెం.4508/2010 ప్రకారం శ్రీ మల్లిన సత్యనారాయణ రావు, తండ్రి: వెంకట రావు పేరున గల ఆస్తి : కొవ్వూరు గ్రామం, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, సమీప డి.నెం. 4-2-34, ఆర్.ఎస్. నెం. 594/1 నందు మొత్తం ఎ. 3.62 సెంట్లులో ఈశాన్యంవైపుగా నున్న ఎ. 0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥ భూమి. హద్దులు డీడ్ ప్రకారం. పైన తెలుపబడిన ఆస్తి CERSAI Id : 400092597141. | రూ. 87,73,000/- | రూ. 8,77,300/- |

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది. 21.08.2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.bank.in లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 50,000/-గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 03.08.2026, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వార్త


> వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే, మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.
>
> \- ఆర్థర్ మిల్లర్

# ఇంధన భద్రతకు 'సముద్ర మథనం'

*దేశీయ ఇంధన వనరులను పెంచడం, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను పెంచడంవంటి అనేక లక్ష్యాలు ఇందులో ముడిపడి ఉన్నాయి. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో కీలక రంగాల్లో విదేశీ ఆధారాన్ని తగ్గించి దేశీయ సామర్థ్యాన్ని పెంచుకోవడం నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమైన విధానాల్లో ఒకటి. ఆ క్రమంలో సముద్ర మంథన్ మరో ముఖ్యమైన అడుగు. సముద్ర గర్భంలో ఉన్న సంపదను వెలికితీయడం ఎంత ముఖ్యమో, దానిని శాస్త్రీయంగా, బాధ్యతాయుతంగా వినియోగించడం కూడా అంతే ముఖ్యం. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే, భారతదేశ ఇంధన భద్రత మరింత బలోపేతమై, స్వావలంబన దిశగా దేశ ప్రయాణానికి ఇది ఒక కీలక మలుపుగా నిలిచే అవకాశం ఉంది.*

**వనకల్ల వీరప్ప**

భారత దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న కొద్దీ ఇంధన అవసరాలు కూడా పెరుగుతున్నాయి. పరిశ్రమలు, రవాణా, వ్యవసాయం, విద్యుత్ ఉత్పత్తి, పట్టణ జీవనం. ఇలా ప్రతి రంగానికీ ఇంధనం అవసరం. ఈ అవసరాలను తీర్చేందుకు ఇతర దేశాలపై ఎక్కువగా ఆధారపడటం దీర్ఘకాలంలో దేశ ఆర్థికవ్యవస్థకు భారంగా మారే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు మారడం, వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు,యుద్ధాలు, సరఫరాలో అంతరాయాలు వంటి పరిణామాలు మన ఇంధన భద్రతను ప్రభావితం చేయగలవు. అందుకే దేశంలోనే లభించే వనరులను గుర్తించి వినియోగించుకోవడం అత్యవసరంగా మారింది. ఈ నేపథ్యంలో సముద్ర గర్భంలో దాగి ఉన్న చమురు, సహజవాయు నిల్వలను అన్వేషించేందుకు రూ.84,084 కోట్లతో సముద్ర మంథన్ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాబోయే ఐదేళ్లలో లోతైనసముద్ర ప్రాంతాల్లో విస్తృతంగా తవ్వకాలు చేపట్టడం, సముద్ర గర్భంలోని వనరులపై సమగ్ర సమాచారం సేకరించడం, గుర్తించిన నిల్వల నుంచి ఉత్పత్తి ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం ఈ కార్యక్రమంలోని ప్రధాన లక్ష్యాలు. ఇది కేవలం చమురు, సహజవాయు కోసం చేసే అన్వేషణ కాదు. దేశ భవిష్యత్తు ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన దీర్ఘకాలిక ప్రణాళిక. సముద్రమంథనం మన పురాణాల్లో దాగిఉన్న అమృతాన్ని వెలికితీసినఘట్టం. అదే భావనను ఆధునిక కాలానికి అన్వయిస్తూ సముద్ర గర్భంలోని సహజ సంపదను వెలికితీసే కార్యక్రమానికి 'సముద్ర మంథన్' అనే పేరు పెట్టడం అర్థవంతంగా ఉంది. అయితే దీని లక్ష్యం కేవలం చమురు, సహజవాయు ఉత్పత్తిని పెంచడం మాత్రమే కాదు. విదేశీ పరిణామాల వల్ల ఇంధన సరఫరాకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించి, దేశ అవసరాలకు తగినంత ఇంధనాన్ని సాధ్యమైనంత వరకు దేశీయంగా సమకూర్చుకోవడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో లోతైన సముద్రాల్లో తవ్వకాలు, సముద్ర గర్భంపై సమాచార సేకరణ, ఉత్పత్తికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, చమురు-సహజవాయు రంగానికి అవసరమైన పరికరాలు, సేవా కేంద్రాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్నారు. ముఖ్యంగా సముద్ర గర్భానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడంపై చూపుతున్న శ్రద్ధ ఎంతో కీలకం. ఎక్కడ చమురు లేదా సహజ వాయు నిల్వలుండే అవకాశం ఉందో తెలుసుకోవడానికి సముద్ర గర్భంలోని భౌగోళిక నిర్మాణాన్ని ముందుగా అధ్యయనం చేయాలి. ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులతో ఈ సమాచారాన్ని విశ్లేషించడం వల్ల అన్వేషణలో సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేయవచ్చు. లోతైన సముద్రాల్లో అన్వేషణ సాధారణ తవ్వకాలతో పోలిస్తే ఎంతో క్లిష్టమైనది. భారీ యంత్రాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన సిబ్బంది అవసరం. పెట్టుబడి కూడా ఎక్కువే. ఈ కారణంగా ప్రారంభ దశలో ప్రభుత్వ సహకారం చాలా అవసరం. ప్రభుత్వం మద్దతు ఇస్తే ప్రైవేటు సంస్థలు, సాంకేతిక సంస్థలు కూడా ఈ రంగంలోకి రావడానికి ముందుకు వస్తాయి. దేశీయ సంస్థలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనుభవం ఉన్న సంస్థల భాగస్వామ్యంతో కొత్త సాంకేతికతమనకు అందుబాటులోకి వచ్చే అవకాశంఉంటుంది. ఈ కార్యక్రమం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి కూడా బలాన్ని చేకూరుస్తుంది. ఆత్మనిర్భరత అంటే ప్రపంచంతో సంబంధాలు తెంచుకోవ



డం కాదు. మనకు అవసరమైన కీలకరంగాల్లో మన సామర్థ్యాన్ని పెంచుకుని, ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితిని తగ్గించుకోవడం. దేశంలోనే చమురు, సహజవాయు ఉత్పత్తి పెరిగితే దిగుమతులపై ఒత్తిడి కొంత తగ్గుతుంది. విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేసుకునే అవకాశంఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు పెరిగినా వాటి ప్రభావాన్ని కొంతవరకు నియంత్రించగలుగుతాం. ఇక ఈ కార్యక్రమం వల్ల ప్రయోజనం కేవలం ఇంధన రంగానికే పరిమితంకాదు. లోతైనసముద్ర అన్వేషణకు అవసరమైన యంత్రాలు, పరికరాలు, నౌకలు, సాంకేతిక సేవలు, ఇంజినీరింగ్ పనులు, సమాచార విశ్లేషణ వంటి అనేక రంగాలుఅభివృద్ధి చెందుతాయి. దేశీయ సంస్థలకు కొత్త అవకాశాలులభిస్తాయి. కొత్త నైపుణ్యాలు అవసరమవడంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశంఉంది. ఈవిధంగా సముద్రమంథన్ దేశ పారిశ్రామిక రంగానికికూడా కొత్త ఊపునిచ్చే సామర్థ్యం కలిగి ఉంది. ఇంధనం విషయంలో స్వావలంబనకు ఆర్థిక ప్రాధాన్యంతో పాటు వ్యూహాత్మక ప్రాధాన్యమూ ఉంది. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ సజావుగా సాగాలంటే ఇంధన సరఫరా నిరంతరంగా ఉండాలి. అంతర్జాతీయ సంక్షోభాలు,యుద్ధాలు లేదా సరఫరా మార్గాల్లో అంతరాయాలు ఏర్పడినప్పుడు దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. అందువల్ల దేశీయ వనరులను అభివృద్ధి చేసుకోవడం ఆర్థిక అవసరం మాత్రమే కాదు. జాతీయ భద్రతకు సంబంధించిన అంశం కూడా. అయితే సముద్ర సంపదను వినియోగించుకునే క్రమంలోపర్యావరణాన్ని విస్మరించకూడదు. సముద్రంలో అనేక రకాల జీవులు, చేపల సంపద, సున్నితమైన పర్యావరణ వ్యవస్థలున్నాయి. తీర ప్రాంత ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారుల జీవనోపాధి కూడా సముద్రంపైనే ఆధారపడి ఉంది. కాబట్టి అన్వేషణ పనులు చేపట్టేటప్పుడు సముద్ర జీవవైవిధ్యానికి, మత్స్యకారుల ప్రయోజనాలకు నష్టంకలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆధునిక భద్రతా ప్రమాణాలు, పర్యావరణ నియమాలు కచ్చితంగా అమలు చేయాలి. అలాగే భారీగానిధులు కేటాయించడం మాత్రమే కార్యక్రమం విజయానికి హామీ కాదు. పనులు నిర్ణయించిన సమయంలో పూర్తికావాలి. వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలి. నిపుణుల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలి. అనుమతుల విషయంలో అనవసర జాప్యం లేకుండా చూడాలి. పెట్టుబడిదారులకు స్పష్టమైన విధానాలు, స్థిరమైన నిబంధనలు ఉండాలి. అప్పుడే ఈభారీ కార్యక్రమం ఆశించిన ఫలితాలను అందిస్తుంది. భారతదేశ భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడంలో చమురు, సహజవాయుతో పాటు సౌర, పవన, జల, అణు, హరిత ఇంధన వనరులకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. ఒకదానిని మరొకదానికి ప్రత్యామ్నాయంగా చూడకుండా, అన్నింటినీ సమన్వయం చేసుకున్న సమగ్ర ఇంధన విధానం అవసరం. దేశీయ చమురు, సహజవాయు అన్వేషణ ఆ విధానంలో ఒకముఖ్యమైన భాగంగా ఉండాలి.ఈదృష్టితో చూస్తే సముద్ర మంథన్ ఒక సాధారణ ప్రభుత్వ పథకం కాదు. భారతదేశం తన సముద్ర సంపదను కొత్త కోణంలో చూసే ప్రయత్నం. దేశీయ ఇంధన వనరులను పెంచడం, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను బలోపేతం చేయడం, ఉపాధి అవకాశాలను పెంచడంవంటి అనేక లక్ష్యాలు ఇందులో ముడిపడి ఉన్నాయి. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో కీలక రంగాల్లో విదేశీ ఆధారాన్ని తగ్గించి దేశీయ సామర్థ్యాన్ని పెంచుకోవడం నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమైన విధానాల్లో ఒకటి. ఆ క్రమంలో సముద్ర మంథన్ మరో ముఖ్యమైన అడుగు. సముద్ర గర్భంలో ఉన్న సంపదను వెలికితీయడం ఎంత ముఖ్యమో, దానిని శాస్త్రీయంగా, బాధ్యతాయుతంగా వినియోగించడం కూడా అంతే ముఖ్యం. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే, భారతదేశ ఇంధన భద్రత మరింత బలోపేతమై, స్వావలంబన దిశగా దేశ ప్రయాణానికి ఇది ఒక కీలక మలుపుగా నిలిచే అవకాశం ఉంది. ●

## కావేరి రావణకాష్ఠమేనా?

రెండు దక్షిణాది రాష్ట్రాల మధ్య కావేరి నదీ జలాల వినియోగ సమస్య మళ్లీ రాజుకుంటోంది. కర్ణాటక తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇదే తరుణంలో తమిళనాడుకు రోజుకి 3,500 క్యూసెక్కుల చొప్పున 4.5 టిఎంసిల నీటిని విడుదల చేయాలని కావేరి జలాల యాజమాన్య ప్రాధికార సంస్థ (సిడబ్ల్యుఎంఏ), కావేరి జలాల నియంత్రణ కమిటీ (సిడబ్ల్యుఆర్‌సి)లు ఆదేశించడంతో మళ్లీ ఈ సమస్య వెలుగులోకి వచ్చింది. ఈ యేడాది సాధారణ వర్షపాతంలో కేవలం 35 శాతం మాత్రమే నమోదైన పరిస్థితులలో కావేరి జలాల విడుదల విషయంలో కర్ణాటక ప్రభుత్వం ససేమిరా అంటోంది. కాగా ఆదివారం కర్ణాటకలో ప్రభుత్వ పక్షాన నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో కావేరి విషయంలో తమ సొంత ప్రయోజనాలే ముఖ్యమని, వాటిని చట్టపరిధిలోనే నిలబెట్టుకుందామని కర్ణాటక ముఖ్యమంత్రి డికె శివకుమార్ విజ్ఞప్తి చేశారు. జల వివాద పరిష్కారానికి ఈనెల 13న కన్నడ సంఘాలు రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈనేపథ్యంలో ఎలాంటి బంద్‌లకు పిలుపునివ్వొద్దని రాజకీయ పార్టీలు కన్నడ సంఘాలను ఆయన కోరారు. తనతో భేటీ అప్పుడే కాదని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు కర్ణాటక సిఎం శివకుమార్ హితవు చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి విధ్వంసరచన మంచిదికాదని ఉభయ రాష్ట్రాలు తలపోయడం మంచిదే. కావేరి నది కర్ణాటకలో పుట్టి తమిళనాడు పుదుచ్చేరి, కేరళ గుండా ప్రవహిస్తుంది. ఇది వందేళ్ల నాటి జగడం. ప్రతి వేసవికి, యేటా వచ్చే నైరుతి రుతుపవనాల వైఫల్యానికి ఈ చిచ్చు రగులుతుంటుంది. కర్ణాటక కావేరి నదిలో చెప్పుకోదగిన జలరాశులేమీలేవు. ఉన్న నీటినిసాగునీటికే కాకుండా కేవలం తాగునీటి చెరువులను నింపేందుకు కాలవల ద్వారా నీటిని పంపిస్తున్నామని ఆ రాష్ట్ర ప్రభుత్వం వివరిస్తోంది. గత యేడాది తమిళనాడుకు 31 టిఎంసిల నీటిని విడుదల చేసింది. ఈ యేడాది కావేరి జలాశయాల్లో తగినంత నీరు లేదు. ఈ కారణం చేత పొరుగు రాష్ట్ర ప్రయోజనాలను పూర్తి స్థాయిలో కాపాడే పరిస్థితి కర్ణాటకకు లేదు. గతంలో ఎప్పుడు కావేరి ఎండిపోయి నీటి సమస్య వచ్చినా బంద్‌లు, విధ్వంసాలు, రాస్తారోకోలు వంటి కార్యాచరణకు రైతులు పూనుకునేవారు. ఈసారి ఉభయ రాష్ట్రాల మధ్య చిచ్చు రగలకుండా ప్రభుత్వాలు కృషి చేయడం ఆహ్వానించదగిన పరిణామం. కర్ణాటకలోని అఖిల పక్షాలు ప్రధానిని కలవనున్నాయి. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారంగా 'మేకెదాటు' ప్రాజెక్టును కర్ణాటక ప్రభుత్వం ముందుకు తెచ్చింది. తమిళనాడు ఇంకా రంగంలోకి దిగలేదు. కానీ గతంలోలా కాకుండా ఈసారి ఆయా ప్రభుత్వాల ఆలోచనావైఖరి మారి ఉభయ రాష్ట్ర ప్రయోజనాలకు ఉమ్మడి కార్యాచరణ, సామరస్య చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న యోచన చేస్తుండడం మంచిదే. గతంలో ఉద్యమాల వైఖరిఎటూ తేల్చకుండా సమస్యను పెండింగ్‌లో ఉంచి చప్పున చల్లార్చే తతంగంలా జరిగింది. దానితో సమస్య పరిష్కారం కాదుకదా! ఉభయ రాష్ట్రాల ప్రజలు రైతాంగం మధ్య ఆవేశకావేశాలు మాత్రం చల్లారేవికాదు. అందుకనే అంతరాష్ట్ర నదీజలాల వివాదాల సుడిలో కర్ణాటక, తమిళనాడుల మధ్య భావోద్వేగాలు రేకెత్తడం పరిపాటిగా మారింది. అత్యంత సుదీర్ఘకాలంగా కావేరి జలజగడాలు రావణ కాష్ఠంలో కాలుతోంది. కావేరి బేసిన్‌లో వర్షాభావ పరిస్థితులు, రిజర్వాయర్లలో నీటి మట్టాల తగ్గుదల కారణంగా జలజగడాలు ప్రారంభమవుతున్నాయి. ఏ రాష్ట్ర సమస్య వారిది. ఎవరి ప్రయోజనాలు వారు కాపాడుకోవాలన్న ఆరాటం. ప్రతిసారీ రాజకీయ పార్టీలు, రైతుసంఘాల ఆందోళనలు, బంద్‌కు పిలుపు న్విడం షరా మామూలే. మళ్లీ ఈసారీ అదే దారిలో ఘర్షణలు పెరిగే పరిస్థితి ఉంది. కావేరి నదిని 2018లో సుప్రీంకోర్టు జాతీయ ఆస్తిగా ప్రకటించి 2రాష్ట్రాలు వాడుకోదగిన వాటాలను ఖరారుచేసింది. ఆ ప్రకారంకర్ణాటకకు 284.75 టిఎంసిలు, తమిళనాడుకు 404.25 టిఎంసిల నీటి వాటాదక్కింది. ఇందులోనే బెంగళూరు తాగు నీటి అవసరాల బాధ్యత కూడాచేపట్టింది. ఐదు రాష్ట్రాల రాజకీయ భావోద్వేగాలను అదుపులో పెట్టుకుని సంయమనం పాటించి ఒక అవగాహనకువస్తే ఉభయతారకంగా ఉంటుంది. రెండు రాష్ట్ర ప్రభుత్వాల్లోనూ కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యంతో ఉన్నందున ముందుగా ఒక అవగాహనకు రావాలి. రుతుపవనాల అనిశ్చితితోపాటు ఈసారి ఎల్‌నినో, సూపర్ ఎల్‌నినో పరిస్థితులు తారాట్లాడుతుండగా వర్షపాతంలోటు కనపడుతోంది. మళ్లీ పొరుగు రాష్ట్రాలు జలజగడాల దారి పడుతున్నాయి. దాదాపు రెండు రాష్ట్రాలు సాంప్రదాయ వరినే పండిస్తున్నాయి. ఇది వర్షాధార సాగు దాంతో నీటిమీద ఆధారపడితే తప్ప సాగు, సమృద్ధి కానేరదు. ఎప్పుడు కావేరి నదీజలాలపై ఆందోళనలు ప్రారంభమైనా ఆస్తినష్టం జరిగేది. వివాదం తారాస్థాయికి చేరేది. ఫలితంగా భారీ అల్లర్లు విధ్వంసం. కానీ ఎన్నడూ శాశ్వత పరిష్కారం దొరికిన దాఖలాలు లేవు. 1991లో కావేరి నీటి పంపకాల తీర్పుల సమయంలో గొడవలు జరిగి, భాషాప్ర యుక్తదాడులు జరిగాయి. 2016 సెప్టెంబరులో సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు తమిళనాడుకు నీటిని విడుదల చేయాల్సివచ్చినప్పుడు కర్ణాటకలో రైతులు ఆందోళనకు దిగారు. తమిళనాడులో కరువై, సాంబ పంటలకు జులై నెలలో నీరుకావాలి. దాని కోసమే ఆ రాష్ట్రం ఆరాటం. ఈసారైనా ఉభయ రాష్ట్రాలుశాశ్వత పరిష్కారం కోసం ఆలోచించాలి. ఏ ఆందోళనలకు దారి తీస్తాయో తెలియకుండా ఉంది. ఈసారైనా ఉభయ రాష్ట్రాలు శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించాలి.



> ఓర్పు, నేర్పు, సహనం ఉన్నవారికి కార్యసిద్ధి నిశ్చయం. ఓర్పుగా ఆలోచించగలిగితేనే చేయగలిగిందేదో చేయగలరు.
>
> కె. స్టానిస్లావిస్కి



> ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.
>
> జి. ఇలియట్

# యువతరం జోరుతో ఊపందుకున్న ఉద్యమాలు

**ఐ.ప్రసాదరావు**

నీట్ పేపర్ లీక్ అయిన తరువాత విద్యావ్యవస్థలో ప్రక్షాళన కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ మొదటిగా సామాజిక మాధ్యం ద్వారా చేపట్టిన నిరసన ఉద్యమం అనతికాలంలోనే ప్రత్యక్షరూపం ధరించి, చివరికి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా వరకూ దారితీసింది. ఇంకా వారి పలు డిమాండ్ల సాధన కోసం పలువిధాలుగా దేశవ్యాప్తంగా గళం విప్పుతున్నారు. ఇటువంటి సమయంలో మరికొన్ని 'కాపీ క్యాట్' ఉద్యమాలు దేశవ్యాప్తంగా పలు అంశాలపై సామాజిక మాధ్యమాల ద్వారా పురుడు పోసుకుంటున్నాయి. ముఖ్యంగా కుల ఆధారంగా కాకుండా ప్రతిభ, సమాన అవకాశాలు ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలి అని 'రిజర్వేషన్ హటావో' సామాజిక ఉద్యమం ఊపందుకుంది. ఇంకా నాణ్యమైన పెట్రోల్ కావాలని 'ఈ 20జనతా పార్టీ' కబూతర్, జనరల్, జాతివాద్, భగ్వా జనతా పార్టీ వంటి అనేక సామాజిక మాధ్యమాల నిరసన ఉద్యమాలు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ సాంప్రదాయ పద్ధతిలో, వేచిచూసే ధోరణితో పనిచేస్తే, ప్రమాదాలు కొని తెచ్చుకోవడమే అవుతుంది. దీనికి ప్రధాన కారణం గత 30 సంవత్సరాలుగా వారు అధికారం నిలబెట్టుకోవడానికి ఓటు బ్యాంకు రాజకీయాలు చేసారు తప్పా, యువత ఆకాంక్షలను నెరవేర్చే దిశగా అడుగులు వేయలేదు. ముఖ్యంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్లే నిరుద్యోగ యువత రోడ్డు ఎక్కే పరిస్థితి నెలకొంది. ముందుగా ఈ 'జెన్ జెడ్ యువత' అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సెల్‌ఫోన్ ఇతర యాప్‌ల ద్వారా సామాజిక మాధ్యమాల్లో వారివారి అభిప్రాయాలను షేర్ చేసుకుంటూ ఉద్యమాలకు ఊపిరులు ఊదుతూ, పాలకులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తదుపరి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటున్నారు. దీంతో అధికార పార్టీ ఆపసోపాలు పడే పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేతనే నేటి ప్రభుత్వాలు ముఖ్యంగా యువత, విద్యార్థుల్లో పేరుకుపోయిన అసంతృప్తిని తొలగించి, వారి సమస్యలు పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు వివిధ ఉద్యోగ, ఉన్నత విద్యా అర్హత పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు తరచూ లీక్ అవడంతో మనస్తాపం చెందిన యువత, విద్యార్థులు, సామాజిక మాధ్యమాల ద్వారా ఒకటై తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. దాదాపు ఇటీవల కాలంలో 152 పేపర్ లీక్‌లు అయినట్లు తెలుస్తోంది.. ముఖ్యంగా ఎంతో కష్టపడి, తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్లో లక్షలు, వేల రూపాయలు ఖర్చు చేసి చదివిస్తున్నారు. తీరా ఈ లీక్‌లు వలన పిల్లలు భవితవ్యం, తల్లిదండ్రులు భవితవ్యం మృగ్యంఅవుతుంది. కొంతమంది విద్యార్థులు తీవ్రంగా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనికంతటికీ కారణం అవినీతి, వ్యవస్థలో లోపాలు, విద్య ప్రైవేటీకరణ కార్పోరేటీకరణ అవడమే సరి కదా, జరుగుతున్న తప్పిదాలను ప్రభుత్వాలు సరిచేయకుండా, సమర్థించుకోవడం పరిపాటిగా మారింది. దీంతో విసుగు చెందిన యువత విద్యార్థులు సామాజిక మాధ్యమాల ద్వారా నిరసన ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నారు. ముఖ్యంగా ఎన్నికల వాగ్దానాలు పాలకులు మరవడం పెద్ద పొరపాటు అని ఇకనైనా గ్రహించాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పలుచట్టాలు మార్చాలి. ముఖ్యంగా యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ఎప్పుడూ కార్పోరేట్ ప్రపంచానికి రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వడం మానాలి. సంపన్నులు అభివృద్ధే దేశాభివృద్ధి అనే భావన నుంచి నేటి ప్రభుత్వాలు బయటపడాలి. ●

# మధ్యాహ్న భోజన ఏజెన్సీల వెతలు తీరేదెన్నడు?



**కామిడి సతీష్ రెడ్డి**

విద్యార్థుల కడుపు నింపేందుకు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వం చెల్లించేబిల్లులు ఏమాత్రం పొంతన లేకపోవడంతో వంట చేయడం ఆర్థిక భారంగా మారుతోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. విద్యార్థులకు వడ్డించే కోడిగుడ్డు బయట మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.9 ఉండగా, ప్రభుత్వం రూ.6 మాత్రమే చెల్లిస్తుండడం ఎంతవరకు సమంజసమని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి అమలు చేస్తున్న మధ్యాహ్నభోజన పథకం వంటఏజెన్సీలకు భారంగా మారుతోంది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి రోజురోజుకూ పెరుగుతోన్న కూరగాయలు, నిత్యావసర సరుకులతోపాటు కోడిగుడ్ల ధరలు అడ్డంకిగా మారుతున్నాయి. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లిస్తున్న వంట ఖర్చులు ప్రస్తుత మార్కెట్ ధరలకు ఏమాత్రం సరిపోవడంలేదు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు రవాణా చార్జీలు పెరిగాయి. దీంతో నిత్యావసర సరుకుల ధరలు సైతం ఆకాశాన్నంటుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా కూరగాయల దిగుబడి తగ్గిమార్కెట్‌లో ఒక్కసారిగా ధరలు పెరిగిపోతున్నాయి. ఇటీవలకాలంలో కోడిగుడ్ల ధరలు సైతం గణనీయంగా పెరిగిపోయాయి. దీంతో ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన మెనూను అమలు చేయడం కష్టసాధ్యంగా మారిపోతోందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు లక్షల సంఖ్యలో వున్నాయి. వీరికి పీఎం పోషణ్ మధ్యాహ్నభోజన పథకం కింద అమలుకు రాష్ట్ర ప్రభుత్వం 40శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులను భరిస్తోంది. మధ్యాహ్న భోజనం అందించడానికి కుక్స్ కం హెల్పర్స్ ఏజెన్సీలుగా పనిచేస్తున్నారు. ప్రతీరోజు మెనూ ప్రకారం వంటలు చేసి వడ్డిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం ప్రస్తుతం రోజువారి చార్జీల కింద ఏజెన్సీలకు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివే ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రూ.6.78పైసలు, ప్రాథమికోన్నత (6 నుంచి 8వ తరగతి) విద్యార్థులకు రూ.10.17, ఉన్నత పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు రూ.13.17 చెల్లిస్తున్నారు. కోడిగుడ్డుకు అదనంగా రూ.6 చెల్లిస్తారు. ప్రస్తుత మెనూ ప్రకారం వారంలో మూడు రోజులు ఒక్కో విద్యార్థికి ఒక్కో కోడిగుడ్డును అందించాల్సి ఉంటుంది. అదేవిధంగా పారితోషికంగా నెలకు రూ.3వేలు చెల్లించనున్నారు. ఒక్క కోడి గుడ్డుపై రూ.2భారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంకోసం ప్రభుత్వం అందిస్తున్న మెస్‌చార్జీ, వంట ఖర్చులు మార్కెట్‌ధరల ప్రకారం ఏ మాత్రం సరిపోని పరిస్థితులున్నాయి. విద్యార్థులకు వారంలో మూడు రోజులు అందించే ఒక్క కోడిగుడ్డుపైనే రూ.2



అదనపు భారం ఏజెన్సీలపై పడుతోంది. వంటగ్యాస్, కూరగాయలు ధరల పెరుగుదలతో ఏజెన్సీల నిర్వహణ మోయలేని భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీల్లో పౌరసరఫరాల శాఖ సరఫరా చేసే సన్న బియ్యం, మినహా మధ్యాహ్న భోజన, మెనూ ప్రకారం సిద్ధం చేయడానికి అవసరమైన నిత్యావసర సరుకులు ఏజెన్సీలే సమకూర్చాల్సి ఉంటుంది. దీంతో ప్రస్తుతం పెరుగుతున్న ధరల ప్రకారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య ఆధారంగా వారానికి మూడు కోడిగుడ్లు అందించడం ద్వారా సంబంధిత ఏజెన్సీల మీద ఆర్థిక భారం పడుతుంది. వారం రోజుల మెనూ అమలు సైతం సమస్య అవుతుంది. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో సోమవారం నుంచి శనివారం వరకు మెనూ నిర్ణయించింది. ఈ మెనూ ప్రకారం కూరగాయలు, సాంబారు, పప్పు దినుసులు, ఆకు కూరలతోపాటు చిక్కి వంటి పోషకాహార పదార్థాలను అందించాల్సి ఉంటుంది. అయితే పెరిగిన నిత్యావసర సరకుల ధరలతో నాణ్యమైన భోజనం అందించడం కష్టసాధ్యమవుతుందని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల ప్రభావం కూరగాయల దిగుబడిపై పడింది. దీంతో ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్న టమాట, బీరకాయ, బెండకాయ, బీన్స్,క్యారెట్, ఆకుకూరల ధరలు సైతం గణనీయంగా పెరిగాయి. పప్పులు,వంట నూనె, పసుపు, కారం ఇతర మసాల దినుసుల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. వంటగ్యాస్ ధరలు పెరగడంతో ప్రభుత్వం నిర్ణయించిన వంటచార్జీలతో నాణ్యమైన సరుకులు అందించలేకపోతున్నామని నిర్వాహకులు అంటున్నారు. నాణ్యతలో రాజీపడినప్పటికీ ప్రతీనెల అప్పులుచేసి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వారు చెబుతున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంట చార్జీలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని వంట ఏజెన్సీలు కోరుతున్నాయి. పెరిగిన ధరల ప్రకారం ప్రతీవిద్యార్థికి రూ.25 మెస్‌చార్జీగా నిర్ణయించాలని కోరుతున్నారు. అదేవిధంగా కోడిగుడ్లు, వంటగ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని సూచిస్తున్నారు. ఈమేరకు వంట ఏజెన్సీ సంఘాలు జిల్లా కలెక్టర్లకు, విద్యాశాఖాధికారులకు తమ సమస్యల పరిష్కారంకోసం వినతిపత్రాలు, ధర్నాలు, ఆందోళనలు సైతం చేపడుతున్నారు. మధ్యాహ్న భోజన వంట చార్జీలను పెంచాలి. నిత్యావసర వస్తువుల ధరలతోపాటు కోడిగుడ్ల ధరల పెరుగుదల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో వంట ఏజెన్సీలు ఆర్థికంగా నష్టపోవల్సివస్తోంది. ప్రస్తుతం మార్కెట్ రేట్లకు, ప్రభుత్వం అందిస్తున్న కుకింగ్ చార్జీలకు పొంతన లేదు. మార్కెట్‌లో ఒక్క కోడిగుడ్డు ధర రూ.8నుంచి రూ.9 ఉండగా, ప్రభుత్వం మాత్రం కేవలం రూ.6 చెల్లిస్తుంది. పిల్లలకు పెద్దసైజు కోడిగుడ్డు పెట్టడం ద్వారా ఏజెన్సీ ఒక్క కోడిగుడ్డుపై రూ.2 నుంచి రూ.3 నష్టపోవాల్సి వస్తోంది. ప్రభుత్వం కుకింగ్ చార్జీలను సమీక్షించి, తక్షణమే పెంచాలి. ప్రతీ విద్యార్థికి కనీసం రూ.25 చెల్లించాలి. వంటగ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేసి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి. ●

## ప్రజావాక్కు



### రోడ్లపై ఉమ్మివేస్తే శిక్షించాలి

మనదేశంలో ఎంత చదువుకున్నా, ఎంత నాగరీకులము అనుకున్నా ఒక్కసారి అనాగరికమైన చేష్టలు చేస్తుంటారు. ఇతరదేశాలలో రోడ్లమీద చెత్తవేస్తే జరిమానా ఉంటుంది. కారులో పోతూ అరటికాయ తింటే తొక్క దాచిపెట్టి ఆగిన చోట చెత్త బుట్టలో వేస్తారు. మనం మాత్రం ఉదాహరణకు మన దేశంలో బస్సులోపోతూ నీళ్ల తగిన బాటిల్స్, అరటితొక్కలు విసిరి బయట పడేస్తారు. అవి వెనుక వచ్చే వారి ముఖాన పడతాయి. వీలైతే తగాదా, లేకపోతే తిట్టుకుంటూ పోవడం. ఇక చెత్త సంగతి సరి. ఇలాంటిదే నిన్న బొంబాయి హైకోర్టుకు ఒక కేసువస్తే, న్యాయమూర్తులు జి.ఎస్.కులకర్ణి, ఆర్తి సాధేలు సంయుక్తంగా ఇలాచెత్త వేయ్యటాన్ని,రోడ్లమీద ఉమ్మి వేయడాన్ని చాలా తీవ్రంగా పరిగణించి, ఇలా వేసేవారిపై తగు చర్యలు తీసుకోవాలని, శిక్షించాలని తెలిపారు.

\- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### విమర్శల పర్వం

పోయిన అధికారాన్ని లాక్కోవాలని మళ్లీ అధికార పీఠంపై అధిష్టించాలని బి.ఆర్.ఎస్ వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎలాగోలా గెలిచి తొలిసారి తెలంగాణలో పాగా వేయాలని బిజెపి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రభుత్వంలో ఉన్న పార్టీ వారిని అనేక విధాలుగా ఇబ్బంది పెడుతూ వారికి మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి. తాము ఎంతో కష్టపడి సంపాదించుకున్న అధికారాన్ని నిలుపుకోవడానికి మరింతఎక్కువగా కష్టపడవలసిన పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ముఖ్యమంత్రి, ఇతర మంత్రులపై కుళ్లు, అసూయతో కూడిన విమర్శలు చేస్తూ ఈ రెండు పార్టీలో అధికారం కోసం పాకులాడుతున్నాయి. వీరి తీరు ఇలా ఉంటే ప్రజాభిమానానికి దూరం కావలసి వస్తుంది.

\- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నిత్యావసర ధరలను తగ్గించాలి

ఇవాళ ప్రతి రోజూ నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. అన్నింటిపై పన్నుల భారం పెంచుతూనే ఉన్నారు. ఇలా అన్నింటిపై ధరలు పెంచుకుంటూపోతే సామాన్యుడుఎలా బతకాలో ఎవరూ ఆలోచించడం లేదు. పెరుగుతున్న ధరలను నిత్యం అదుపులో ఉంచడానికి ఏమార్గాలు లేవా? పాలకులు నాయకులు మేధావులు ఆలోచించాలి. సామాన్యుడిపై భారంగా మారుతున్న ఈ ధరలను అదుపు చేయలేకపోతే బతకడం కష్టం.

\-సింగు. లక్ష్మీనారాయణ, కరీంనగర్

### ఇ-గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఇ-గ్రంథాలయం ఏర్పాటు చేసేదిశగాచర్యలు తీసుకోవాలి. నేటియుగం ఇంటర్నెట్ కాలం. పూర్వం పుస్తకం హస్త భూషణం. ప్రస్తుతం ఆండ్రాయిడ్ ఫోన్ హస్త భూషణం. నేటి కాలంలో ఆండ్రాయిడ్ ఫోన్ లేని ఇల్లులేదు. ప్రతీపాఠశాలలలో వాట్సాప్‌గ్రూపులున్నాయి. ఈగ్రూపులల్లో ప్రతీరోజు పిల్లల కథలు పోస్ట్‌చేసి వారిచే చదివించాలి. ఇలా పోస్ట్‌చేసిన కథలు విద్యార్థులు ఫోన్లో గ్రంథాలయంగా ఏర్పాటు చేసుకోవాలి. వారంలో వచ్చిన కథలు ప్రతీ శనివారం నోబాగ్‌డేగా ఉంచి తరగతిలో విద్యార్థులచే చెప్పించాలి. దసరా,పండుగ సెలవుల్లో విద్యార్థులు పాఠశాల వాట్సాప్ గ్రూపుల్లో పాతవి రాయడం చేయాలి. లేదా వాయిస్స్‌తో చదివి వినిపించాలి. ఇలా చేయడం వలన పిల్లల మానసిక వికాసం సాధ్యంఅవుతుంది. ఆదివారంవచ్చే సండే మ్యాగజైన్ల కూడా పోస్ట్ చేయొచ్చు. దిన పత్రికలు కూడా ప్రతీ రోజూ పోస్ట్ చేస్తే విద్యార్థుల్లో ప్రపంచ జ్ఞానం పెరుగుతుంది. పూర్వం విష్ణుశర్మ కథలు ద్వారా రాజకుమారుల్లో మానసిక పరిపక్వత సాధించిన తీరు మనకు తెలిసిందే.

\- రాళ్లబండి సంగం నాయుడు, హైదరాబాద్

### పెరుగుతున్న పేదరికం

భారత్ ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. అయితే గత రెండు దశాబ్దాలలో పేదరిక నిర్మూలన జరిగిన మాట వాస్తవం. కానీ అంత కంటే ఎక్కువగా ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయి అన్నది కూడా వాస్తవం. ఇది పేదరికం కంటే ప్రమాదకరం. 2006 లో తెచ్చిన ఉపాధి హామీ పథకం లాంటివి ప్రజల జీవనప్రమాణ స్థాయినిగ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్నిఅందుకోవడానికి ఉపయోగపడ్డాయేమో కానీ, ఆర్థిక అసమానతలు తగ్గించడంలో విఫలమయ్యాయి. ఇక్కడ ప్రభుత్వం పోషించే పాత్రకూడా ముఖ్యమే. ఎందుకంటే కార్పొరేట్ వర్గాలకు పరిశ్రమల స్థాపన పేరుతో ఇచ్చే తాయిలాలు పునాది పైన అత్యంత ధనవంతులుగా పారిశ్రామిక వేత్తలు ఎదుగుతున్నారు. పేదలు పేదలుగానే ఉండిపోతున్నారు.

\- భారత అవినాష్, జనగామ

### అక్రమ వసూళ్లు ఆపాలి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు బడులు, కాలేజీలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తం పిలుస్తున్నాయి యాజమాన్యాలు. అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలను సీజ్ చేయాలి. వారిపై చర్యలు తీసుకొని అమలు చేయాలి.

\-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)


# కోర్టుల్లో 5.64కోట్ల కేసులు పెండింగ్

### సుప్రీంకోర్టులో దశాబ్దకాలంగా 10వేల కేసులు

### హైకోర్టుల్లో 30యేళ్లకు పైగా 80,660 కేసులు

### అంతేస్థాయిలో పెరిగిపోతున్న కోర్టుల్లో ఖాళీలు

### పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం వెల్లడి



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశంలో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది; సుప్రీంకోర్టులో 10,000కు పైగా కేసులు దశాబ్ద కాలంగా, హైకోర్టులలో 80,660 కేసులు మూడు దశాబ్దాలకు పైగా పరిష్కారం కోసం వేచి ఉన్నాయి. సుప్రీంకోర్టులో 96,000కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని రాజ్యసభలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లిఖితపూర్వక సమాధానం ద్వారా వెల్లడించారు. వీటిలో 10,000కు పైగా కేసులు 10యేళ్లకు పైగా పరిష్కారం కాకుండా ఉన్నాయి.

అలాగే, 558 కేసులు 20యేళ్లకు పైగా పెండింగ్‌లో ఉండగా, అత్యున్నత న్యాయస్థానంలో 26 కేసులు 30యేళ్లకు పైగా పరిష్కారం కాలేదని ఆయన వివరించారు. నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జెడిజి)లో అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం, సుప్రీంకోర్టు, దేశంలోని 25 హైకోర్టులు, జిల్లా/అనుబంధ కోర్టులలో కలిపి మొత్తం 5.64 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టులలో 80,660 కేసులు మూడు దశాబ్దాలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి మేఘ్వాల్ పేర్కొన్నారు. ఇది న్యాయవ్యవస్థలో పెండింగ్‌లో ఉన్న కేసుల తీవ్రతను తెలియజేస్తోంది.

న్యాయవ్యవస్థలో జాప్యంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, కేసుల పరిష్కారం అనేది పూర్తిగా న్యాయవ్యవస్థ పరిధిలోని అంశమని మేఘ్వాల్ అన్నారు. అంటే, కేసులు పరిష్కరించడానికి కోర్టులకు కార్యనిర్వాహక శాఖ (ప్రభుత్వం) ఎటువంటి గడువులను నిర్దేశించదు.

రాష్ట్రాల వారీగా ఉన్న వివరాలు సుప్రీంకోర్టు, హైకోర్టులలోని పెండింగ్ కేసులను మాత్రమే కవర్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నివేదించిన మొత్తం 5.64 కోట్ల పెండింగ్ కేసుల సంఖ్యలో జిల్లా, అనుబంధ కోర్టులలోని కేసులు కూడా ఉన్నాయని నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జెడిజి) పేర్కొంది.

**జాప్యానికి కారణాలేమిటంటే..** కేసుల సంక్లిష్టత, సాక్ష్యాధారాల స్వభావం, న్యాయవాదులు (బార్), దర్యాప్తు సంస్థలు, సాక్ష్యాలు, వ్యాజ్యదారులు వంటి సంబంధిత వర్గాల సహకారం వంటి అనేక అంశాల వల్ల ఈ జాప్యం జరుగుతోందని ప్రభుత్వం వివరించింది. తగినంత మంది న్యాయమూర్తులు, న్యాయాధికారులు, సహాయక కోర్టు సిబ్బంది, మౌలిక సదుపాయాల లభ్యతపై కూడా కేసుల సకాల పరిష్కారం ఆధారపడి ఉంటుందని పేర్కొంది. విధానపరమైన నియమాలను సరిగ్గా అమలు చేయడం, న్యాయ ప్రక్రియలో పాలుపంచుకునే భాగస్వాములందరి మధ్య సమన్వయంపై కూడా కేసుల సమర్థవంతమైన పరిష్కారం ఆధారపడి ఉంటుందని మేఘ్వాల్ అన్నారు.

**హైకోర్టులు, దిగువ న్యాయవ్యవస్థలో ఖాళీలు కొనసాగుతున్నాయి:**

న్యాయమూర్తులు, న్యాయాధికారులు, సహాయక సిబ్బంది లభ్యతతో సహా, తగినంత న్యాయ సిబ్బంది, మౌలిక సదుపాయాలపై కూడా కేసుల సకాల పరిష్కారం ఆధారపడి ఉంటుందని కేంద్రం పేర్కొంది. భారతీయ కోర్టులలో పెరుగుతున్న ఖాళీల కారణంగానే పెద్ద సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలుస్తోంది. సుప్రీంకోర్టు న్యాయవ్యవస్థలోని ఖాళీలను భర్తీ చేయడానికి చాలా వరకు త్వరితగతిన చర్యలు తీసుకున్నప్పటికీ, హైకోర్టులు, దిగువ న్యాయవ్యవస్థలో ఇవి కొనసాగుతూనే ఉన్నాయి.

ప్రస్తుతం 25 హైకోర్టులలో మంజూరైన 1,122 మంది న్యాయమూర్తులకు గాను 341 న్యాయమూర్తుల ఖాళీలు ఉండగా, దిగువ కోర్టులలో మంజూరైన 30,868 మంది న్యాయమూర్తులకు గాను 7,311 ఖాళీలు ఉన్నాయి. కేసుల పరిష్కార వేగం అనేక కార్యాచరణ, విధానపరమైన అంశాలచే ప్రభావితమవుతుందని, అందువల్ల పెండింగ్ అనేది కేవలం ఒకే కారణానికి ఆపాదించదగిన సమస్య కాకుండా, బహుముఖ సమస్య అని కేంద్ర న్యాయశాఖ మంత్రి నొక్కి చెప్పారు.

## అమెరికా-ఇరాన్ మధ్య నేటి నుంచి చర్చలు



**వాషింగ్టన్, ఆగస్టు 3:** అమెరికా-ఇరాన్ మధ్య హఠాత్తుగా ఘర్షణలు ప్రారంభం అవుతుంటాయి. అవి తీవ్రరూపం దాల్చుతాయేమోనని ప్రపంచం ఆందోళనకు గురవుతున్న సమయంలో చర్చల గురించి ప్రకటన వస్తుంది. ఇప్పుడూ అదే జరిగింది. కొన్ని రోజులుగా ఇరాన్‌పై చేస్తోన్న భారీ దాడులను ప్రస్తుతానికి అమెరికా నిలిపి వేసింది. సోమవారం మధ్యాహ్నం నుంచి రెండు దేశాల మధ్య చర్చలు ప్రారంభం అవుతాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తాము ఇరాన్‌పై భీకర దాడులు చేపట్టాలని భావించామని, అవే జరిగి ఉంటే రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అది పెద్ద దాడిగా మిగిలి ఉండేదని వ్యాఖ్యానించారు. అయితే ఘర్షణల ఆలోచన పక్కన పెట్టి, దౌత్యంవైపే మొగ్గు చూపామని పేర్కొన్నారు. మిలిటరీ ఆపరేషన్‌ను నిలిపివేయాలని పశ్చిమాసియాలోని మిత్ర దేశాలు కోరాయని ఎయిర్‌ఫోర్స్ వన్‌లో మీడియాతో వెల్లడించారు.

'మేం వారితో సంప్రదింపులు జరుపుతున్నాం. చర్చలు సోమవారం మధ్యాహ్నం ప్రారంభం అవుతాయి. చూద్దాం ఏం జరుగుతుందో. ఘర్షణల కంటే సంప్రదింపుల ద్వారా పరిష్కారానికే నేను ప్రాధాన్యంఇస్తాను. వాటి వల్ల ఎన్నో ప్రాణాలు నిలుస్తాయి. చర్చలతో విధ్వంసాన్ని అడ్డుకోవచ్చు. వాస్తవానికి ధ్వంసమైన వాటిని నిర్మించేందుకు ఎన్నో యేళ్లు పడుతుంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం ఎప్పటిలోగా కుదరొచ్చని ఆయనకు ప్రశ్న ఎదురైంది. 'నేనైతే ఒప్పందం కుదుర్చుకోవడానికే ఇష్టపడతాను. ఎందుకంటే ప్రజలన చంపాలని మేం అనుకోవడంలేదు. అది మాకు ఇష్టంలేదు' అని వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధి ఈ చర్చల్లో కీలకాంశమంగా ఉంటుందనేది తెలిసిందే. అలాగే ఇరాన్ అణు ప్రయత్నాల అడ్డుకట్ట వేయడమనేది మరో ముఖ్యాంశం. ఇదిలా ఉంటే.. ఈ దౌత్య ప్రయత్నాల గురించి ఇరాన్ విదేశాంగమంత్రి అరాగ్చీ సౌదీ అరేబియా విదేశాంగమంత్రి, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. చర్చల ప్రకటన రాగానే ముడిచమురు ధరలు దిగొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్ ధర ఫ్యూచర్స్ 82 డాలర్ల వద్ద కదలాడుతోంది.

## ఉప ఎన్నికలో ప్రశాంత్‌కిశోర్ విజయం

### మంజల్‌పూర్‌లో బిజెపి అభ్యర్థి గెలుపు



**పాట్నా, ఆగస్టు 3:** బీహార్‌లో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. స్వయానా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన స్థానంలోనే ఆ పార్టీ పరాజయం పాలైంది. నితిన్ నబీన్ రాజీనామాతో ఖాళీ అయిన బాంకీపూర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ పై 20వేల పైచిలుకు ఓట్లమెజార్టీతో గెలుపొందారు. ప్రశాంత్ కిషోర్ విజయంతో జన్ సురాజ్ పార్టీ కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొంది. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకొని సంబరాలు జరుపుకున్నారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. ప్రశాంత్ కిషోర్ విజయంతో ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని ఈ తాజా ఫలితం పటాపంచలు చేసింది. ఉప ఎన్నికల ఫలితాలపై మాట్లాడిన ప్రశాంత్ కిషోర్ బాంకీపూర్ ప్రజలు బీజేపీ నాయకత్వానికి ఒక స్పష్టమైన సందేశాన్ని పంపారని చెప్పారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తి బీహార్‌ను పాలించడాన్ని ప్రజలు ఏమాత్రం కోరుకోవడం లేదని వెల్లడించారు. విద్యావ్యవస్థను మెరుగుపరిచి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, బిహార్ బిడ్డలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా చూసే ఒక మంచి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ వెల్లడిం చారు. తమ పోరాటం వ్యక్తులపై కాదని వ్యవస్థలపై మాత్రమే అని ప్రశాంత్ కిషోర్ స్పష్టం చేశారు. స్వతహాగా వ్యూహకర్త అయిన ప్రశాంత్ కిశోర్ తన వ్యూహాలకు మరింత పదును పెట్టారు. ప్రజలతో మమేకమవ్వడానికే అధిక ప్రాధా న్యం ఇస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో అధికార పార్టీలో ఉన్న విభేదాలు తనకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలీకృతమైన పీకే బీజేపీ కంచుకోటలో విజయం సాధించారు. 1995 నుంచి బాంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీకి కంచుకోటగా మారింది. అక్కడ జరిగిన ఎన్నికల్లో ప్రతిసారీ బీజేపీదే పూర్తి ఆధిపత్యం. అలాంటి కమలదళం కంచుకోటను ప్రశాంత్ కిషోర్ బద్దలుకొట్టారు.

**మంజల్‌పుర్‌లో బీజేపీ అభ్యర్థి విజయం**

మరోవైపు, గుజరాత్‌లోని మంజల్‌పుర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సతీశ్ పటేల్ విజయం సాధించారు. కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన బికాభాయ్ రబారీపై 30 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచారు. బీజేపీ ఎమ్మెల్యే యోగేశ్ పటేల్ ఆకస్మిక మరణంతో ఆ స్థానం ఖాళీ కాగా తాజాగా ఉప ఎన్నిక నిర్వహించారు. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 182 స్థానాలకు గానూ 156 చోట్ల బీజేపీ విజయం సాధించింది.

## మిడ్‌టర్మ్స్, పార్టీపై పట్టుకోసం ట్రంప్ ముందస్తు స్కెచ్

### అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ ఆక్సియోస్ విశ్లేషణ

**వాషింగ్టన్,ఆగస్టు 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందస్తు రాజకీయ వ్యూహాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి. రాబోయే మధ్యంతర ఎన్నికల్లో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్, సెనెట్‌పై రిపబ్లికన్ పార్టీ పట్టు సాధిస్తుందా లేదా అనే అంశంపై ట్రంప్ ఏమాత్రం ఆందోళన చెందట్లేదని ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ ఆక్సియోస్ విశ్లేషించింది. ఫలితాలు ఎలా వచ్చినా రిపబ్లికన్ పార్టీపై తన ఆధిపత్యం చెక్కుచెదరదని, పైగా మరింత బలపడుతుందని ట్రంప్ భావిస్తున్నట్లు ఆయన సలహాదారుల్ని ఉటంకిస్తూ సంస్థ నివేదిక విడుదల చేసింది. మధ్యంతర ఎన్నికల తర్వాత రిపబ్లికన్ పార్టీపై మరింత పట్టు సాధించి, 2028 అధ్యక్ష ఎన్నికల్ని ప్రభావితం చేయడమే ట్రంప్ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోందని పేర్కొంది. రిపబ్లికన్లు కాంగ్రెస్‌లో మెజార్టీని నిలుపుకుంటే ట్రంప్‌కు మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వివరించింది. ట్రంప్ దృష్టి కేవలం ప్రస్తుత తన పదవీ కాలం చివరి రెండేళ్లకే కాకుండా, తర్వాతకూడా రిపబ్లికన్ పార్టీలో తన ఆధిపత్యాన్ని కొనసాగించడంపైనే ఉంది. పార్టీలో ఇప్పటికీ ట్రంప్‌కే అత్యధిక ప్రజాదరణ ఉంది. ట్రంప్ తన అధికారాన్ని లేదా వారసత్వాన్ని సులభంగా వేరొకరికి బదిలీ చేసే వ్యక్తి కాదు. తన పొలిటికల్ నెట్‌వర్క్, ఫండ్ రైజింగ్ పవర్, బలమైన ఓటు బ్యాంక్ ద్వారా తన అధ్యక్ష పదవీ కాలం పూర్తయిన తర్వాత కూడా అమెరికా రాజకీయాల్ని శాసించాలనేదే ట్రంప్ వ్యూహంగా కనిపిస్తోంది. ట్రంప్ డబ్బు అడిగితే ప్రజలు ఇప్పటికీ విరాళాలు ఇస్తున్నారు. అదే ఆయనకు రాజకీయ బలం అని ఒక సలహాదారు పేర్కొనడం గమనార్హం. మరో సలహాదారు మీ బ్యాంక్ ఖాతాను బట్టే మీ రాజకీయ భవిష్యత్తు కూడా ఆధారపడి ఉంటుందని వ్యాఖ్యానించినట్లు నివేదిక తెలిపింది. ఇందులో భాగంగా పార్టీని పూర్తి స్థాయిలో తన గుప్పిట్లోనే ఉంచుకోవడమే ఆయన నైజమని నివేదిక స్పష్టం చేసింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం ట్రంప్ మరోసారి అధ్యక్ష పదవికి పోటీచేసే అవకాశం ఉందా అనే అంశంపై వివాదాలు ఉన్నప్పటికీ, ఆయన మాత్రం 2028 పోటీ అవకాశాలపై చర్చను చివరి వరకు కొనసాగించే అవకాశం ఉందని ఆక్సియోస్ పేర్కొంది. అది వాస్తవంగా పోటీ చేయడానికన్నా, పార్టీపై తనప్రభావాన్ని కొనసాగించేందుకు ఉపయోగపడే రాజకీయ వ్యూహంగా కూడా ఉండొచ్చని నివేదిక అభిప్రాయపడింది. 2028 అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత ఉపాధ్యక్షుడు జేడీవాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో కాంబినేషన్‌ను బరిలోకి దింపే ఆలోచనలో ట్రంప్ ఉన్నట్లు రిపోర్ట్ వెల్లడించింది.

## ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల మందిపై చైనా నిఘా



**వాషింగ్టన్, ఆగస్టు 3:** చైనా ప్రపంచవ్యాప్తంగా 140 కోట్లకుపైగా ప్రజలపై నిఘా పెట్టినట్లు అమెరికాకు చెందిన ఓ పత్రిక సంచలన కథనాన్ని వెలువరించింది. ఆ దేశ నిఘాలోని వారిలో సొంత పౌరులు సహా సందర్శనకు వచ్చిన విదేశీయులు కూడా ఉన్నట్లు తెలిపింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం చైనా తన సొంత ప్రజలపై ఎలా నిఘా పెడుతుందో తెలుసుకోవడానికి జనవరిలో మార్క్ హోఫర్ అనే సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు ఇంటర్నెట్‌లో వెతుకుతుండగా 'డైనమిక్ కంట్రోల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ఓవర్సీస్ పర్సనల్' అనే వెబ్‌సైట్‌లో తన పేరు, ఫొటో, పాస్‌పోర్ట్ సంఖ్య, గతంలో చైనా పర్యటన సమయంలోఉపయోగించిన మొబైల్ నంబర్ సహా అన్ని వివరాలు కనిపించడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు.

ఆ వెబ్‌సైట్‌లో ముఖ్యంగా చైనాలోని జాంగ్ జియాకోవు నగరానికి వెళ్లిన విదేశీయుల వివరాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వారిలో భారత్, తైవాన్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, బ్రిటన్, అమెరికా, ఈజిప్ట్, ఇరాన్, ఇజ్రాయెల్, మొరాకో, పాకిస్థాన్, సూడాన్ ప్రజ లు ఉన్నట్లు తెలుస్తోంది. జాంగ్‌జియాకోవు హెబే నార్త్ యూనివర్సిటీలో చేరిన విదేశీ విద్యార్థుల సమాచారం కూడా ఇందులో ఉంది. అయితే వారిలో భారత్, పాక్‌కు చెందిన వారే అధికం కావడం గమనార్హం. ఆ వెబ్‌సైట్‌లో వారి వ్యక్తిగత వివరాలు సహా వారు ఎక్కడెక్కడికి వెళ్తు న్నారు, ఏమి చేస్తున్నారనే సమాచారం నమోదై ఉంది. వీరందరినీ చైనా అధికారులు కెమెరాలు, ఫోన్ సిగ్నల్స్ ద్వారా ట్రాక్ చేస్తున్నారు. వారం దరూ స్వదేశాలకు వెళ్లాక కూడా ఈ నిఘా కొనసాగుతుండడం గమనార్హం.

చైనాలోని పోలీస్ విభాగాలకు రోబోటిక్స్, నిఘా పరికరాలను విక్రయించే 'ఆరిజిన్ డైనమిక్' అనే సంస్థకు కూడా ఈ వెబ్‌సైట్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ డేటా అక్కడి పోలీసులకు అందుబాటులో ఉంది.




## పార్లమెంటు ఆవరణలో విపక్షాల నిరసన

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సమావేశాలకు గైర్హాజరు అవుతున్నారంటూ ప్రతిపక్ష నేతలు సోమవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. విద్యార్థులపై పోలీసు లాఠీఛార్జి, రామాలయ విరాళాల చోరీ అంశాలపై అమిత్ షా జవాబుచెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రవేశ ద్వారం వద్ద కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌సహా పలువురు విపక్ష నేతలు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. "అమిత్ షా పార్లమెంట్కు ఎందుకు గైర్హాజరు అవుతున్నారు అమిత్ షా జవాబ్ దో, అమిత్ షా ఎక్కడికి వెళ్లారు లాంటి పలు ప్రశ్నలు ఉన్న బ్యానర్లను ప్రదర్శించారు. మరోవైపు అయోధ్య రామమందిర విరాళాల చోరీ అంశంపై ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని విపక్ష నేతలు తీవ్ర విమర్శలు చేశారు. చందా చోర్ గద్దీ చోడ్ విరాళాల దొంగ, సింహాసనం వదిలి వెళ్లు అనే నినాదం ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. పరీక్షల అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై జరిపిన లాఠీ ఛార్జ్, పెల్లెట్ గన్ గురిపెట్టడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్కు వచ్చి వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోమవారం డిమాండ్ చేశారు. అలాగే ప్రధానమంత్రి పర్యవేక్షణలో ట్రస్ట్ ఉన్నప్పటికీ, శ్రీరామ మందిరానికి ఇచ్చిన విరాళాలు ఎలా చోరీకి గురయ్యాయో నరేంద్ర మోడీ చెప్పాలని అన్నారు. ఖర్గేతోపాటు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎస్పీకి చెందిన ధర్మేంద్ర యాదవ్, టీఎంసీ నేత మహువా మొయిత్రా, సాగరిక ఘోష్, ఎన్సీపీ (ఎస్పీ)కి చెందిన సుప్రియా సూలే, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, అరవింద్ గాంధీ కూడా ఇదే విధమైన డిమాండ్ చేశారు నీటి ఆందోళనకారులపైలాఠీఛార్జి ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్లో సమాధానం చెప్పాలని ప్రతిపక్షం డిమాండ్ చేస్తోంది. రామ మందిర విరాళాల చోరీ ఆరో పణల వివాదాన్ని కూడా ప్రతిపక్షం లేవనెత్తుతోంది. నేరుగా ఈ విషయంపై ప్రభుత్వాన్నే విమర్శిస్తోంది. కొద్ది రోజుల క్రితం పూర్ణియా ఎంపి పప్పూ యాదవ్ ఒక సాధువు వేషం వేసుకొని, పార్లమెంట్ ఎదుట ఒక వ్యంగ్యాత్మకమైన స్కిట్ వేశారు. అందులో రాహుల్ గాంధీ కూడా అతిథి పాత్రలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పప్పు యాదవ్‌పై దాడి జరిగిందనే వార్తలు వచ్చాయి. ఈ తరుణంలో జరుగుతున్న పార్లమెంట్ 11వ రోజు సమావేశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది.

## సహజీవనంలో ఉన్న మహిళలకూ 498ఎ వర్తింపు

### పరస్పర అంగీకారంతో ఉన్న వారికే ఇది పరిమితం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఐపిసి సెక్షన్ 498ఎ కేవలం చట్టబద్ధమైన వివాహాలకే పరిమితం కాదని, వివాహ లక్షణాలు కలిగిన సహజీవన సంబంధానికి కూడా ఇది వర్తిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, ఆ సంబంధం పరస్పర అంగీకారంతో ఉన్న వయోజనుల మధ్య ఉండాలి. వివాహం చేసుకోవాలనే ఉద్దేశ్యం దానిలో అంతర్భాగంగా నిరూపించబడాలి. ఐపిసి సెక్షన్ 498ఎ, ఇతర నిబంధనల కింద ప్రారంభించిన క్రిమినల్ విచారణను కొట్టివేయడానికి కర్ణాటక హైకోర్టు నిరాకరించిన తీర్పుపై దాఖలైన అప్పీళ్లను సుప్రీంకోర్టు విచారిస్తోంది. ఈ కేసులలో, నిందితులు చెల్లుబాటు అయ్యే వివాహం ఉనికిని వివాదాస్పదం చేశారు. ఫిర్యాదుదారు చట్టబద్ధంగా వివాహం చేసుకున్న భార్య అయితే తప్ప సెక్షన్ 498ఎ వర్తించదని వాదించారు. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ నోంగ్మేకాపమ్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ చేస్తూ, "వివాహం చేసుకోవాలనే ఉద్దేశం అంతర్భాగంగా ఉన్న 'వివాహ స్వభావం గల సంబంధాల్లు'గా అర్హత పొందే 'సహజీవన సంబంధాలక్కు' సెక్షన్ 498ఎ వర్తిస్తుంది' అని స్పష్టం చేసింది. "స్పష్టత కోసం చెప్పాలంటే, సెక్షన్ 498ఎ ద్వారా రక్షి ంచబడే 'సహజీవన సంబంధాల్లు' అనేవి, పరస్పర అంగీకారంతో ఉన్న ఇద్దరు వయోజన వ్యక్తుల మధ్య ఉండేవే' అని పేర్కొంది. అప్పీలుదారుల తరఫున సీనియర్ న్యాయవాది ఆనంద్ సంజయ్ ఎం. నూలి హాజరు కాగా, రాష్ట్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ బ్రిజేందర్ చాహర్ హాజరై తమ వాదనలు వినిపించారు.



## గాలిలోనే ఢీకొన్న సహాయక చర్యల హెలికాప్టర్లు: పైలట్లు మృతి

**ఏథెన్స్,ఆగస్టు 3:** గ్రీస్‌లో ఘోరం జరిగింది. అడవుల్లో చెలరేగిన కార్చిచ్చును అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న రెండు అగ్నిమాపక హెలికాప్టర్లు గాలిలో ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో ఇద్దరు పైలటు ప్రాణాలు కోల్పోయారు. పశ్చిమ ఏథెన్స్ లోని పసాతా తీర ప్రాంతంలో ఆదివారం ఈ దుర్ఘటన జరిగింది. అటికాబొయోటియా సరిహద్దులోని అటవీ ప్రాంతంలో చెలరేగిన మంటలను ఆర్పేందుకు గ్రీస్ ఫైర్ సర్వీస్‌కు చెందిన రెండు బెల్ హెలికాప్టర్లు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.



## పార్లమెంటు ప్రాంగణంలో మళ్లీ అయోధ్య విరాళాల చోరీపై నిరసన

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** అయోధ్యలోని రామమందిర విరాళాల చోరీపై ప్రతిపక్ష ఎంపీలు సోమవారం కూడా నిరసన కొనసాగించారు. రామ మందిరం విరాళాల చోరీతో పాటు విద్యార్థి నిరసనకారులపై పోలీసుల బలప్రయోగంపై పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం ముందు నిరసన చేశారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, ఎస్పీకి చెందిన డింపుల్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, టీఎంసీకి చెందిన మహువా మోయిత్రా, జేఎంఎంకు చెందిన మహువా మాఝీ, ఆర్‌ఎస్‌పీకి చెందిన ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్ తదితర ఎంపీలు ఈ నిరసనలో పాల్గొన్నారు. కేంద్రహోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు ఎందుకు రావడం లేదన్న పెద్ద బ్యానర్‌ను ప్రదర్శించడంతోపాటు నినాదాలు చేశారు. రామమందిరంలో విరాళాల చోరీకి ప్రతీకగా విరాళాల పెట్టెలను పార్లమెంట్ ఆవరణలో ఉంచారు. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వాటి చుట్టూ బారులు తీరారు. కొందరు ఎంపీలు విరాళాల పెట్టెలో నగదుకూడా వేశారు. ఆ తర్వాత విరాళాల ఆదాయం లెక్కింపు సందర్భంగా చోరీ చేయడాన్ని ప్రతీతాత్మకంగా ప్రదర్శించారు.


## నా విద్య, ఆర్థిక వివరాలు ఇస్తా.. ప్రధాని మోడీ డిగ్రీని చూపించగలరా: సిజెపి చీఫ్ అభిజిత్



**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** నీట్ అక్రమాల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోసం పట్టుబట్టి సాధించుకున్న కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేపై ఇప్పుడు బీజేపీ శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఓవైపు సోషల్ మీడియాలో ఆయన్ను టార్గెట్ చేస్తూనే, మరోవైపు ఆయన విదేశీ చదువులకు డబ్బులెక్కడివో విచారణ జరిపించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ కోర్టును కూడా ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో అభిజీత్ దిప్కే ఇవాళ ఓ వీడియో విడుదల చేసి దీనిపై వివరణ ఇచ్చారు. ఓ బీజేపీ కార్యకర్త తన విద్యాభ్యాసం ఎలా పూర్తి చేశానో తెలుసుకునేందుకు పిటిషన్ దాఖలు చేశారని అభిజీత్ దిప్కే తెలిపారు. తాను తన స్కాలర్ షిప్ లేఖతో పాటు విద్య రుణం లేఖను కూడా బయటపెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని, కానీ వాళ్ల అధినేత తన డిగ్రీ చూపించేందుకు సిద్ధంగా ఉన్నారా అని అభిజీత్ ప్రశ్నించారు. వాళ్ల నేత తన అసలు డిగ్రీని చూపించగలరా అని సవాల్ విసిరారు. అయినా తన విద్యాభ్యాసంతో వీళ్లకు అంత సమస్య ఏముందని అభిజీత్ ప్రశ్నించారు. ఓ సాధారణ మధ్యతరగతి విద్యార్థి బోస్టన్ యూనివర్శిటికీ వెళ్లి చదువుకుని వస్తే వీళ్లకు అంత ఇబ్బంది ఎందుకో తెలియడం లేదని అభిజీత్ దిప్కే తెలిపారు. మీరు విద్యాభ్యాసానికి ఎందు కింత వ్యతిరేకంగా ఉన్నారని ఆయన సదరు బీజేపీ కార్యకర్తను ప్రశ్నించారు. తద్వారా తన వివరాలు అడగటం మాని, ప్రధాని మోడీ డిగ్రీని బయటపెట్టాలని దిప్కే సదరు కార్యకర్తకు సూచించారు. ఇప్పటికే ప్రధాని మోడీ విద్యార్హతల వివరాలు ఇచ్చేందుకు పలు యూనివర్సిటీలు నిరాకరించాయి. సమాచార కమిషన్ కూడా ఆ వివరాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో సీజేపీ ప్రధాని మోడీని డిగ్రీ బయ టపెట్టాలని అడగడం ప్రాధాన్యం సంతరించుకుంది.


## సంక్షిప్త వార్తలు

### రెండున్నరేళ్ల తర్వాత కనిపించిన ఆంగ్‌శాన్ సూకీ



**నైపితా, ఆగస్టు 3:** ఆంగ్‌శాన్‌సూకీ క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నారు. సుమారు 2.5యేళ్ల తర్వాత ఆమె తొలిసారి బయటి ప్రపంచానికి కనిపించారు. రెడ్‌క్రాస్‌కు చెందిన అంతర్జాతీయ కమిటీ సభ్యుడితో ఆమె భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆఫొటోలను మయన్మార్ మిలిటరీ అధికారులు రిలీజ్ చేశారు. బర్మానేత ఆంగ్ శాన్‌సూకీ ఆర్మీ నిర్బంధంలో ఉన్న విషయం తెలిసిందే. ఆంగ్‌శాన్ సూకీ ఆచూకీ లేదని రెండున్నరేళ్ల క్రితం ఆమె కుమారుడు ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. మిలిటరీ సర్కారు రిలీజ్ చేసిన ఫొటోల్లో సూకీ ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించారు.

### పెషావర్‌లో ఆత్మాహుతి దాడి: 17కి పెరిగిన మృతుల సంఖ్య



**ఖ్వెట్టా,ఆగస్టు 3:** పాకిస్థాన్ వాయువ్య ప్రాంతంలోని ఖైబర్ పఖ్తూన్ ఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన ఆత్మా హుతి బాంబు దాడిలో మృతుల సంఖ్య17కు పెరిగింది. గాయపడిన మరో ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించడంతో మృతుల సంఖ్య పెరిగినట్లు పోలీసులు వెల్లడిం చారు. స్వాత్ జిల్లాలోని కబాల్ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆదివారం స్వాత్ పీస్ ర్యాలీ జరుగుతున్న సమయంలో ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. పేలుడు ధాటికి తొలుత ఐదుగురు భద్రతా సిబ్బందితో పాటు మొత్తం 14మంది ప్రాణాలు కోల్పోగా, డజనుకు పైగా గాయపడ్డారు. తాజాగా గాయపడిన మరో ముగ్గురు మరణించడంతో మొత్తం మృతుల సంఖ్య 17కు చేరింది.

### కేన్సర్ చికిత్సకు వయాగ్రా అద్భుత ఫలితాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** పురుషుల్లో అంగస్తంభన సమస్యకు వాడే సిల్డినాఫిల్ సిట్రేట్ వయాగ్రా క్యాన్సర్ కణాల వ్యాప్తిని, కణితుల పెరుగుదలను అడ్డుకుంటున్నదని ఇజ్రాయెల్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. వీజ్‌మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పరిశోధకుల అధ్యయనంలో వయాగ్రా క్యాన్సర్ వ్యాప్తి ని నెమ్మదింపజేయటంలో సహాయపడుతుందని చెప్పేందుకు శాస్త్రీయ ఆధారాలు లభించాయి. అయితే క్యాన్సర్‌కు చికిత్సగా సిఫార్సు చేయడానికి మరిన్ని క్లినికల్ అధ్యయనాలు అవసరమని భావిస్తున్నారు.

### బాబ్రీమసీదు కమిషన్ హెడ్ జస్టిస్ లిబర్హాన్ కన్నుమూత




**చండీఘడ్,ఆగస్టు 3:** బాబ్రీమసీదు ఎంక్వైరీ కమిషన్‌కు హెడ్‌గా ఉన్న జస్టిస్ మన్మోహన్ సింగ్ లిబర్హాన్ సోమవారం కన్నుమూశారు. ఆయన వయసు 87 ఏళ్లు. అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత, ఆ ఘటన జరగడానికి కారణాలు, దానితో లింకున్న అంశాలను ఆయన దర్యాప్తు చేపట్టారు. ఆగస్టు2వ తేదీ, ఆదివారం చండీఘడ్‌లో జస్టిస్ లిబర్హన్ తుది శ్వాస విడిచినట్లు పంజాబ్, హర్యానా హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రోహిత్ సూద్ తెలిపారు.

### హైలాకండి జిల్లాలో బాలికపై హత్యాచారం..

**గువాహతి,ఆగస్టు 3:** అస్సాంలోని హైలాకండి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. 15 ఏళ్ల బాలిక అత్యంత ఘోరమైన స్థితిలో మృతిచెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. కుటుంబ సభ్యులు సమీపంలోని బంధువుల ఇంట్లో జరిగిన విందుకు వెళ్లి తిరిగి వచ్చేసరికి బాలిక ఇంట్లో మృతదేహంగా కనిపించింది. ఈ కేసులో అత్యంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

### అయోధ్య ట్రస్టునుంచి వైదొలిగిన ఆర్ఎస్ఎస్‌నేత భయ్యాజీ



**అయోధ్య,ఆగస్టు 3:** అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత సురేశ్ భయ్యాజీ జోషి ట్రస్ట్ సంరక్షకుడి బాధ్యతల నుంచి వైదొలిగారు. రామ మందిరానికి వచ్చిన విరాళాల దుర్వినియోగం, నిధుల మళ్లింపు ఆరోపణలపై వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ మార్పు చోటుచేసు కోవడం గమనార్హం. తాను అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి తప్పుకుం టున్నట్లు 78ఏళ్ల జోషి స్పష్టం చేశారు. 2026జూన్ లో వెలుగులోకి వచ్చిన విరాళాల అక్రమాల ఆరోపణలతో ట్రస్ట్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది.

# ఆధునిక పరిశోధన ఫలితాలు సమాజానికి చేరాలి

- ఎస్వీయూ విసి నర్సింగరావు
- అడ్వాన్స్డ్ మెటీరియల్స్‌పై జాతీయ సదస్సు ప్రారంభం



**తిరుపతి(విద్య), ఆగస్టు 3 ప్రభాతవార్త:** నూతన సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన పదార్థాల అభివృద్ధి, శాస్త్రీయ పరిశోధనల ఫలితాలను సమాజానికి చేరవేయడంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టాటా నర్సింగరావు అన్నారు. ఎస్వీయూ భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ మెటీరియల్స్, డివైసెస్ అండ్ టెక్నాలజీస్ అంశంపై సోమవారం విశ్వవిద్యాలయం సెనేట్ హాల్లో నిర్వహించిన జాతీయ సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశాభివృద్ధికి శాస్త్రీయ పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలు అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. పరిశోధకులు ప్రయోగశాలలకే పరిమితం కాకుండా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.డి. హుస్సేన్ శాస్త్రీయ పరిశోధనల్లో నాణ్యత, అంతర్జాతీయ ప్రమాణాల ప్రాధాన్యతను వివరించారు. హైదరాబాద్‌కు చెందిన ఎఆర్‌సిఐ శాస్త్రవేత్త డాక్టర్ బి.వి. శారద అధునాతన పదార్థాల తయారీ, వాటి పారిశ్రామిక వినియోగాలపై ప్రత్యేక ఉపన్యాసం చేశారు. ఐఐటి మద్రాస్‌కు చెందిన ప్రొఫెసర్ ఎం.ఎస్. రామచంద్రరావు ఆధునిక మెటీరియల్స్, నానో సాంకేతికత, ఎలక్ట్రానిక్ పరికరాల రంగంలో జరుగుతున్న తాజా పరిశోధనలను వివరించారు. సదస్సు లక్ష్యాలను భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ దేవప్రసాదరాజు, సెమినార్ కన్వీనర్ ప్రొఫెసర్ వై.అపర్ణ వివరించగా, నిర్వహణ అంశాలను ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ వెంకటరమణారెడ్డి తెలియజేశారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు సదస్సులో పాల్గొని అధునాతన మెటీరియల్స్, సెమీకండక్టర్ పరికరాలు, నానో సాంకేతికత, ఎనర్జీ మెటీరియల్స్, ఎలక్ట్రానిక్ డివైసెస్ తదితర అంశాలపై పరిశోధన పత్రాలను సమర్పించారు. పరిశోధకుల పోస్టర్ ప్రజెంటేషన్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎస్వీయూ భౌతిక శాస్త్ర విభాగ మాజీ ఆచార్యులు, మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.డి. హుస్సేన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ అరాచక శక్తిని వదలిపెట్టే ప్రసక్తే లేదు

- మంత్రి కొలుసు పార్థసారధి



**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ ఒక్క అరాచక శక్తిని వదలిపెట్టే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరించారు. వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే విరూపాక్షిచేసిన ఘోరాన్ని ఖండించకపోగా జగన్ సిగ్గులేకుండా సమర్థిస్తున్నారని ధ్వజమెత్తారు. దళిత, బిసి వర్గాలకు చెందిన మహిళ దుస్తులు చింపి, దుశ్శాసనుడిలా వైసిపి ఎమ్మెల్యే ప్రవర్తించారని దుయ్యబట్టారు. సోమవారం మీడియాతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడారు. గొడ్డలి పార్టీ అరాచకాలను గమనిస్తున్న ప్రజలు ఆ పార్టీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని నిర్ణయించుకున్నారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు యువత భవిష్యత్తు కోసం శ్రమిస్తుంటే గొడ్డలి పార్టీ వారి జీవితాలను నాశనం చేస్తోందని కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. ప్రజాసేవ కాదని, అరాచకాలు, నేరాలు చేయడమే గొడ్డలి పార్టీలో కొనసాగడానికి ముఖ్య అర్హత అని ఎద్దేవా చేశారు. ఎంత పెద్ద అరాచకాలు సృష్టిస్తే జగన్ రెడ్డి దగ్గర అంత ప్రాధాన్యం లభిస్తుందని వారి అనుయాయులు అనుకుంటున్నట్లుందని విమర్శించారు. నేరాలు చేసి దొరికిపోయాక 'రాజకీయ కక్ష సాధింపు' అంటూ సింపతీ డ్రామాలు ఆడటం వీరికి అలవాటేనని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఏ ఒక్క అరాచక శక్తిని వదలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. 45యేళ్లు దాటిన పేదవాడికి బతికే అర్హత లేదన్నట్లుగా జగన్ మాట్లాడారని ఆగ్రహించారు. శ్రీకాకుళంలో మహిళా పోలీసు మీద దుశ్శాసనుడి పర్వం కొనసాగించారని ధ్వజమెత్తారు. బలహీన వర్గానికి చెందిన యువకుడిని చచ్చేలా కొట్టారని కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు. ఆడకూతురిపై రాక్షస దాడికి తెగబడిన దుశ్శాసనుడిని, బాధితుడిగా చిత్రీకరించేందుకు గొడ్డలి పార్టీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. కిడ్నాప్ చేసిన, మహిళలను, సిఎంను, హోంమంత్రిని అవమానించిన, అభ్యంతరకరంగా మాట్లాడిన గొడ్డలి పార్టీ అధినేత ఎందుకు ఖండించరని ప్రశ్నించారు. ప్రజలు వైసిపిని ఘోరంగా తిరస్కరించి గద్దె దించినా ఈ పార్టీ మూకలకు ఇంకా బుద్ధి రాలేదని హెచ్చరించారు. దళిత వర్గాలకు చెందిన మహిళల దుస్తులు చింపేంతటి నీచమైన సంస్కృతిని జగన్ రెడ్డి ఎందుకు ఖండించడం లేదు? అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు.

# తండ్రి చేతిలో కుమారుడి దారుణ హత్య

- అడ్డుకోబోయిన భార్యపై హత్యాయత్నం.. తప్పించుకున్న మహిళ
- నంద్యాల జిల్లా యనకండ్ల గ్రామంలో విషాద ఘటన


కుమారుడు మధు కృష్ణ


తండ్రి బాల మద్దిలేటి

**బనగానపల్లె, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామంలో ఆదివారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో తండ్రి తన కుమారుడిని గొడ్డలితో దాడి చేసి హత్య చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాల మద్దిలేటి (56) గత కొంతకాలంగా కుటుంబంలో నెలకొన్న కలహాలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన కుమారుడు మధు కృష్ణ(30)పై కక్ష పెంచుకున్నట్లు సమాచారం. ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన బాల మద్దిలేటి, ఇంట్లో మంచంపై నిద్రిస్తున్న కుమారుడు మధు కృష్ణపై గొడ్డలితో దాడి చేశాడు. తలపై తీవ్రంగా నరకడంతో మధు కృష్ణకు తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడిని రక్షించేందుకు ప్రయత్నించిన భార్య సుబ్బమ్మ(50)పై కూడా బాల మద్దిలేటి దాడి చేసి హత్య చేసేందుకు యత్నించాడు. అయితే ఆమె చాకచక్యంగా భర్త కళ్లలో కారంపొడి చల్లి అక్కడి నుంచి తప్పించుకుని ప్రాణాలు దక్కించుకుంది. బాల మద్దిలేటి, సుబ్బమ్మ దంపతులకు మధు కృష్ణ ఏకైక కుమారుడు. మధు కృష్ణకు ఎనిమిదేళ్ల క్రితం వివాహం కాగా, భార్య అర్చనతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాల మద్దిలేటి మద్యానికి బానిసై డబ్బులు ఇవ్వాలంటూ భార్య, కుమారుడితో తరచూ ఘర్షణ పడుతుండేవాడని గ్రామస్తులు తెలిపారు. ఈ కుటుంబ కలహాలే ఈ దారుణ ఘటనకు దారితీసినట్లు తెలుస్తోంది. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం నిందితుడు పరారవడంతో అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. భార్య అర్చన ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు బాల మద్దిలేటిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# జగ్గయ్యపేట 'లైఫ్ స్కిల్స్ ఒకేషనల్' జూనియర్ కళాశాలకు అరుదైన గుర్తింపు


కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులను అభినందిస్తున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు అరుదైన గుర్తింపు లభించింది. ఇది చారిత్రాత్మక విజయంగా పేర్కొంటూ సోమవారం కళాశాల ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2026–27 విద్యా సంవత్సరానికి కళాశాలలోని ఎంఎల్‌టీ, ఎంపిహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) విద్యార్థులకు జగ్గయ్యపేట ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)లో క్లినికల్ అటాచ్‌మెంట్ నిర్వహించేందుకు అధికారిక అనుమతులు మంజూరైనట్లు యాజమాన్య ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ విద్య ద్వారా యువత ఆరోగ్య రంగంలో విశేష అవకాశాలను అందిపుచ్చుకుని సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ తక్కువ కాలంలో కళాశాల నాణ్యమైన విద్యతో ప్రత్యేక గుర్తింపు సాధించటం అభినందనీయమన్నారు. కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ ఉపాధి అవకాశాలకు అనుగుణంగా శిక్షణ అందించడం కళాశాల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవ చైర్మన్ కొత్తమాసు మల్లికార్జునరావు, కార్యదర్శి–కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జాయింట్ సెక్రటరీ పెనుగొండ వెంకట సతీష్, ఉపాధ్యక్షులు రంగాపురం నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు వీరవల్లి కిరణ్, కుక్కడపు పాండురంగారావు, కళాశాల అకడమిక్ డైరెక్టర్–ప్రిన్సిపాల్ తంగిళ్ల వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

**రైతుబజార్‌లో సబ్సిడీ బియ్యం:** జగ్గయ్యపేట పట్టణంలోని రైతుబజార్‌లో సోమవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సబ్సిడీ బియ్యం అమ్మక కౌంటర్‌ను ప్రారంభించారు. మార్కెట్ ధరల కంటె తక్కువ ధరకు బియ్యం అందిస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బహిరంగ మార్కెట్ లో స్టీమ్ బియ్యం కిలో రూ.62లు ఉండగా ఇదే బియ్యాన్ని రాయితీ ధర రూ.52ల వంతున ఏర్పాటు చేశామన్నారు. అలాగే రా బియ్యం బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.58లు ఉండగా ఇక్కడ రూ.50లకే లభిస్తుందని తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తహసీల్దార్ శిరీష, మాజీమున్సిపల్ వైస్‌చైర్మన్ నూకల కుమారరాజా, డిటి వెంకట్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి శ్రీనివాసరావు, రైతుబజార్ ఇఓ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయంలో టిడిపి నేత పుట్టిన రోజు వేడుకలు

- సోషల్ మీడియాలో వీడియో వైరల్.. కేసు నమోదు

**సత్యవేడు, ఆగస్టు 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా నాగలాపురంలోని టిటిడి ఆధీనంలో ఉన్న శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో ఓ టిడిపి నేత తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం కలకలం రేగింది. వివరాలు.. సురుటుపల్లి పల్లికొండేశ్వర స్వామి దేవాలయ బోర్డు సభ్యుడు, టిడిపి నేత నెల్సన్ మండేలా గురువారం తన పుట్టినరోజు వేడుకలను వేదనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించాడు. నెల్సన్ మండేలా అనుచరులు, స్నేహితులు అతనికి శాలువ కప్పడం, బొకేలు ఇవ్వడం, పరస్పరం ప్రమాణాలు చేసుకోవడం, ఇది కాకుండా ఆలయ నియమాలను విరుద్ధంగా, భంగం కలిగించేలా రూ.100 నోట్లను గాల్లో వెదజల్లడం వంటి దృశ్యాలు శనివారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. టిటిడి ఆధీనంలోని ఆలయంలో ఇలాంటి కార్యలు ఆలయ ప్రాంగణంలో కరెన్సీ నోట్లను గాల్లోకి చల్లుతున్న టిడిపి నేత నెల్సన్ మండేలా, నవీన్, సాయినితీష్, చిన్న, ప్రశాంత్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మందుల కొనుగోళ్లలో భారీ అవినీతి

- టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

**తిరుపతి, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి బోర్డు సమావేశంలో 134వ తీర్మానం అవినీతికి కేరాఫ్ అని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. జూలై 14న జరిగిన పాలక మండలి సమావేశంలో దుర్మార్గమైన నిర్ణయం తీసుకున్నారు. 134వ తీర్మానంతో టిటిడి పరిధిలోని బర్డ్, స్విమ్స్, పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రికి మందులు, ఇంజక్షన్లు, పరికరాల కొనుగోళ్లలో కుంభకోణానికి తెర లేపారని ఆయన సోమవారం తిరుపతిలో సంచలన ఆరోపణలు చేశారు. రోగుల ప్రాణ రక్షక మందులు, ఇంజక్షన్‌లు, పరికరాల కొనుగోలు నిబంధనలను సడలించి అవినీతికి అస్కారం కలిగేలా చేశారన్నారు. మందులు, పరికరాలు సరఫరా చేసే సంస్థకు రూ.వంద కోట్ల టర్నోవర్ అర్హతను రూ.25 కోట్లకు తగ్గించడం దారుణం అని కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. టిటిడి నిర్ణయం వెనుక మంత్రి లోకేష్ ఒత్తిడి ఉందన్నారు. ప్రజల ప్రాణాలపై కూటమి ప్రభుత్వం కమీషన్ల రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. టిటిడి ఆస్పత్రులలో మందుల, పరికరాల నాణ్యతను కాపాడాల్సిందిపోయి నిబంధనలనే బలహీనపరిచారని మండిపడ్డారు. టిటిడి బోర్డులో కీలకమైన ఓ సభ్యురాలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించినా సరే ఖాతరు చేయలేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆరోగ్యశ్రీని బలహీన పరిచిన ప్రభుత్వం ఇప్పుడు టిటిడి వైద్య సేవలపై దాడి చేస్తుందని విమర్శించారు. 134వ తీర్మానంపై స్వతంత్ర న్యాయ విచారణ జరపాలని వైసిపి తరపున డిమాండ్ చేస్తున్నట్టు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు.

# రేపు చేనేత దినోత్సవ ముందస్తు వేడుకలు

**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి సమీపంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడి) ప్రాంగణంలో 12వ జాతీయ చేనేత దినోత్సవం–2026 ప్రత్యేక ముందస్తు వేడుకలను ఈ నెల 5వ తేదీ బుధవారం సాయంత్రం 4.00 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు విజయవాడ చేనేత సేవా కేంద్రం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చారిత్రాత్మకమైన 1905 స్వదేశీ ఉద్యమం స్ఫూర్తిని స్మరించుకుంటూ, భారతీయ చేనేత వారసత్వ పరిరక్షణలో చేనేత కళాకారులు అందిస్తున్న విశిష్ట సేవలను గౌరవించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీన "జాతీయ చేనేత దినోత్సవం" నిర్వహించబడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 5వ తేదీ అమరావతి సమీపంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ప్రాంగణంలో సీనియర్ చేనేత కళాకారులచే ప్రత్యక్ష నేత ప్రదర్శనలు, జి.ఐ. గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ చేనేత ఉత్పత్తుల ప్రత్యేక ప్రదర్శన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేనేత సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, చేనేత కళాకారులు- ఫ్యాషన్ డిజైనర్లు- ఎన్ఐడి విద్యార్థుల మధ్య ఇంటరాక్టివ్ సెషన్, అలాగే హ్యాండ్‌లూమ్ ఫ్యాషన్ షో, సారీ డ్రేపింగ్ పోటీలు నిర్వహించబడనున్నాయని తెలిపారు.

# తిరుమల సమాచారం



## తిరుమలలో ఈనెలలో రెండు గరుడసేవలు

- 17న గరుడపంచమి, 28న శ్రావణ పౌర్ణమి

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడసేవకు ఎంతో విశిష్టత ఉంది. గరుడసేవలో స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరించి ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షిస్తారు. ఏటా బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు లక్షలాదిమంది భక్తులు ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి భారీగా తరలిరావడం పరిపాటి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుమలలో ప్రతినెలా పౌర్ణమి రోజున గరుడసేవ నిర్వహిస్తారు. ఆగస్టు నెలలో రెండుసార్లు గరుడసేవ జరగనుంది. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. ఈ కారణంగా ఈనెల 17వ తేదీ సోమవారం గరుడపంచమి పర్వదినం కావడంతో ఆరోజు శేషాద్రివాసుడు గరుడవాహనంపై ఊరేగుతారు. ఆరోజు సాయంత్రం 7గంటలకు మలయప్ప వాహనంపై అధిరోహించి భక్తులకు అభయమిస్తారు. కాగా ఈనెల 28వ తేదీ శ్రావణపౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి గరుడసేవ జరుగుతుంది. భక్తులు ఈ విషయం తెలుసుకుని గరుడసేవ వీక్షించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## అమరావతి అభివృద్ధి పనులకు శ్రీవారి ఆశీస్సులు వేడుకున్నా

- మాజీ ఎంపి, పద్మశ్రీ మురళీమోహన్



**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనులు మరింత వేగంగా జరిగి రాజధాని నిర్మాణంలో పురోగతి ఉండాలని, ఇందుకు అవసరమైన శక్తిని సిఎం చంద్రబాబుకు ప్రసాదించాలని తిరుమల శ్రీవారిని వేడుకున్నట్లు మాజీ ఎంపి, సినీనటుడు పద్మశ్రీ మురళీమోహన్ తెలిపారు. అమరావతి నిర్మాణం త్వరగా పూర్తికావాలని ప్రజల ఆకాంక్ష అన్నారు. తనకు పద్మశ్రీ అవార్డు అందుకున్న తరువాత తిరుమలకు వచ్చి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన ఆశీస్సులందుకోవడం జన్మలో మరచిపోలేని సందర్భమన్నారు. తిరుమలలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం, త్వరగా దర్శనాలు వంటి విధానాలు బావున్నాయని ఆయన అభినందించారు. టిటిడి బోర్డు, అధికారులు భక్తుల సౌకర్యాల కల్పనలో నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అన్నప్రసాదాల నాణ్యత, లడ్డూల నాణ్యతపై భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సోమవారం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పుష్కరిణి మరమ్మతు పనులు షురూ!



**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో వేలపుణ్యతీర్థాలు కలిసే స్వామివారి పుష్కరిణి మరమ్మతులు, శుద్ధిచేసే పనులు మొదలయ్యాయి. గత రెండురోజులుగా పుష్కరిణిని పూర్తిగా మూసివేసిన టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఈ నెలరోజుల పాటు వివిధ రకాల మరమ్మతు పనులు చేయనున్నారు. ఈ నెలరోజులతోబాటు సెప్టెంబర్ 10వ తేదీ వరకు భక్తులు స్నానాలాచరించేందుకు వరాహ స్వామి ఆలయం సమీపంలో స్నాన కుళాయిలు ఏర్పాటు చేశారు. సాధారణంగా ప్రతి ఏటా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులపాటు స్వామి పుష్కరిణి మూసివేసి మరమ్మతులు చేపట్టడం పరిపాటి. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్న వేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముందుగానే తిరుమలలోని పవిత్ర పుష్కరిణిని మరమ్మతులు మొదలుపెట్టారు. ఇప్పటికే పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించారు. దీని కారణంగా నెలరోజులు పుష్కరిణి హారతి కూడా రద్దుచేశారు. స్వామిపుష్కరిణిలో నీరు నిల్వఉండే అవకాశం లేదు. పుష్కరిణిలోని నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులోఉంది. నిరంతరాయంగా కొంతశాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. పుష్కరిణి మరమ్మతుల్లో భాగంగా మొదటి పదిరోజులు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పదిరోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే పూర్తిచేస్తారు. చివరి పదిరోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7ఉండేలా చేస్తారు. టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు. ప్రతిరోజూ వేకువజామున జరిగే అంగప్రదక్షణ భక్తులు స్వామివారి పుష్కరిణిలో పవిత్రస్నానాలాచరించి తడిబట్టలతో స్వామివారి ఆలయంలోనికి చేరుకుంటారు. అలాగే ఏటా మూడు సార్లు స్వామివారి చక్రత్తాళ్వార్‌కు పవిత్ర పుణ్యస్నానాలను పుష్కరిణిలో జరిపిస్తారు.



## కపిలేశ్వర ఆలయంలో 7న ఆడికృత్తిక ఉత్సవం

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీన ఆడికృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి విశేష ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం శుక్రవారం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం జరిపి విశేష పూజలు నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉత్సవర్లు తిరువీధి ఉత్సవం వైభవంగా జరుగుతుంది. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని టిటిడి అధికారులు కోరారు.

## నేటి నుండి 14 వరకు ఆండాళ్ తిరువడిపురం ఉత్సవాలు



**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో నేటి నుండి 14వరకు వైష్ణవ సంప్రదాయం లో విశిష్ట స్థానం కలిగిన ఆండాళ్ అమ్మ తిరువడిపురం ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం ఆండాళ్ అమ్మకి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. ఈ వేడుకల్లో పాల్గొనే భక్తులు అమ్మవారి దివ్య అనుగ్రహాన్ని పొందనున్నారు.

ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆగస్టు 14న ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర అత్యంత వైభవంగా జరుగుతుంది. ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు గోవిందరాజస్వామి ఆండాళ్ అమ్మ ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు గోవిందరాజస్వామి ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి మహోత్సవ ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు.

అనంతరం ప్రత్యేక పూజల తర్వాత అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్‌లోని గీతా మందిరం, ఆర్.ఎస్. మాడ వీధిలోని విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్ మఠం మీదుగా దివ్య ఊరేగింపు ఆలయానికి చేరుకుంటుంది. రాత్రి 8 గంటలకు ఆండాళ్ అమ్మ సన్నిధిలో శాత్తుమొర నిర్వహించి ఉత్సవాలకు మంగళం పలుకుతారు. ఈ దివ్యోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని గోవిందరాజస్వామి ఆండాళ్ అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని టిటిడి భక్తులకు విజ్ఞప్తి చేసింది.

## గరుడ నాటకోత్సవాలు ఆరంభం



**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సోమవారం సాయంత్రం టిటిడి ఆధ్వర్యంలో గరుడ అవార్డు నాటకోత్సవాలు ఆరంభమయ్యాయి. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్తు, శ్రీవేంకటేశ్వర నాట్యకళా పరిషత్తు 72వ వార్షిక జాతీయ నాటకోత్సవాలు గరుడ అవార్డు కార్యక్రమం జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదట శ్రీవేంకటేశ్వర వైభవం నృత్య ప్రదర్శనలు అపూర్వంగా ప్రదర్శన చేశారు. ముఖ్యఅతిథులుగా అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్, కళాకారులు చిన్నంగారి రమణ, క్యాటరింగ్ అధికారి విజయభాస్కర్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మబ్బు సూర్య నారాయణ రెడ్డి, ఎఇఒ మల్లం విజయకుమార్ రెడ్డి, ప్రేక్షకులు, కళాకారులు పెద్దయెత్తున మహతి ఆడిటోరియంకు విచ్చేసి కార్యక్రమాలు చూసి తరించారు.

# వచ్చేది బిసిల రాజ్యమే

- బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు



పలువురు నాయకులకు నియామకపత్రాలు అందజేస్తున్న కేసన శంకరరావు

**గుంటూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా యువత జెన్ జి ఉద్యమ తరహాలో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘంలో చేరేందుకు వేలాదిగా తరలి రావడమే రానున్న కాలంలో రాజ్యాధికారానికి వచ్చేది అణగారిన బిసి వర్గాలేనని రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఉద్ఘాటించారు. మొన్న సత్యసాయి జిల్లా, నిన్న గుంటూరు జిల్లా, ఈరోజు ప్రకాశం జిల్లా నుండి డజన్ల కొద్దీ సంఘంలో చేరేందుకు రావడమే అందుకు నిదర్శనమన్నారు. సోమవారం స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన్నీరు వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా చింతగుంట్ల వెంకట రమణమ్మ పలువురు ప్రకాశం జిల్లా నాయకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రానున్నది బిసిల రాజ్యమేనంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. చట్టసభలు, స్థానిక సంస్థలలో మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు సబ్ కోటా రిజర్వేషన్ల కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖతోపాటు, సబ్ ప్లాన్ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక నోడల్ ఏజెన్సీల పర్యవేక్షణలో పథకాలు అమలు జరపాలని కోరుతున్నామన్నారు. క్రీమీ లేయర్ ఎత్తేయాలని, ఎస్సీ, ఎస్టీలతో సమానంగా వర్తక, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో రాయితీలివ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాలను స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ, సంఘ ఆశయాలు, లక్ష్యాల మేరకు గ్రామ గ్రామాన బిసి జెండాలు ఎగిరేలా సంఘ నిర్మాణ విస్తృతల కోసం కృషి చేస్తామన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదం

- తణుకు సమీపంలో తల్లీకూతుళ్ల దుర్మరణం
- భర్త పరిస్థితి విషమం, రాజమండ్రిలో చికిత్స

**తణుకు, ఆగస్టు 3 ప్రభాతవార్త:** తణుకు పట్టణ శివారులో ఆదివారం రాత్రి జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో తల్లి, రెండేళ్ల చిన్నారి కుమార్తె మృతి చెందగా, భర్త తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం గ్రామానికి చెందిన గంధం వంశీకృష్ణ తన భార్య లావణ్య (22), కుమార్తె కీర్తన (2)తో కలిసి ద్విచక్ర వాహనంపై తణుకు మీదుగా పాతపూరు-వీరభద్రపురం రోడ్డులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో తణుకు శివారులోని ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద వాహనం అదుపు తప్పి కిందపడింది. ఈ ఘటనలో లావణ్య సమీపంలోని స్తంభాన్ని బలంగా ఢీకొనడంతో ముఖభాగానికి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారి కీర్తనకు తీవ్రగాయాలయ్యాయి. వంశీకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను తణుకు ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునే లోపే చిన్నారి కీర్తన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. లావణ్య పరిస్థితి విషమించడంతో ఆమె కూడా మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన వంశీకృష్ణను మెరుగైన చికిత్స కోసం తణుకులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమండ్రిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతురాలు లావణ్య తన స్వగ్రామమైన గణపవరం మండలం బువ్వనపల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. రెండేళ్ల చిన్నారి కీర్తన మృతి స్థానికులను సైతం కలచివేసింది. ఒకే ప్రమాదంలో తల్లి, చిన్నారి ప్రాణాలు కోల్పోవడం ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఇరువురు మృతదేహాలకు ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యపై అనుమానంతో దాడి.. హత్య

**తిరుపతి క్రైమ్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** భార్యపై అనుమానంతో మద్యం సేవించి దాడి చేసి ఆపై హతమార్చిన ఘటన తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటపతి నగర్‌లో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా తిరుపతి రూరల్ సీఐ మద్దయ్యాచారి సమాచారం మేరకు. తిరుపతి వెంకటపతి నగరంలో భార్య భర్తలు సురేష్, గురవమ్మ (25) ఐదు సంవత్సరాలుగా నివసిస్తున్నారు. వీరికి మూడేళ్ల పాప ఉంది. గత కొన్ని రోజులుగా భార్యపై అనుమానంతో రోజు మద్యం సేవించి దాడికి పాల్పడేవాడు. ఈ క్రమంలో సోమవారం యధావిధిగా మద్యం సేవించి భార్యపై దాడి చేశాడు. అనంతరం వంటగదిలోని సామగ్రితో తలపై దాడి చేయడంతో గురవమ్మకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలని రుయా ఆసుపత్రికి తరలించారు. తర్వాత ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. అనంతరం స్థానికులు ఆగ్రహంతో హత్యకు పాల్పడిన సురేష్‌పై దాడికి పాల్పడ్డారు. అనంతరం గాయపడిన సురేష్‌ని పోలీసులు రుయా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

## షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్లు దగ్ధం



**చేజర్ల (నెల్లూరు), ఆగస్టు 3, ప్రభాతవార్త:** చేజర్ల మండలం పెరుమాళ్లపాడు గ్రామంలో విషాధ ఘటన చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం రాత్రి రెండు గిరిజన కుటుంబాలకు చెందిన ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడంతో బాధిత కుటుంబాలు ఊపిరిపీల్చుకున్నప్పటికి, ఇళ్లు, సామాగ్రి కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. గ్రామానికి చెందిన నల్లు లక్ష్మీదేవి, రాగి నరేష్ కుటుంబాలకు చెందిన ఇళ్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలకు ఆహుతయ్యాయి. కుటుంబ సభ్యులు సురక్షితంగా బయటపడడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే ఇళ్లలోని వస్తువులు, గృహోపకరణాలు తదితర సామాగ్రి దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు.

**బాధిత కుటుంబాలను పరామర్శించిన తహసీల్దార్:** ప్రమాద విషయం తెలుసుకున్న చేజర్ల తహసీల్దార్ మస్తానయ్య సోమవారం పెరుమాళ్లపాడు గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును, జరిగిన నష్టాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరుపున తక్షణ సహాయం అందించారు. రెండు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున నగదు సహాయం, బియ్యం బస్తాలు, నిత్యవసర సరుకులను అందజేశారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని కూడా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బాధితులకు భరోసా ఇచ్చారు.

**టిడిపి నాయకుడి ఆర్థిక సాయం:** బాధిత కుటుంబాలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు, మండల ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతులు నాయుడు పరామర్శించారు. తనవంతు సహాయంగా నల్లు లక్ష్మీదేవికి రూ.10వేలు, రాగి నరేష్‌కు రూ.5వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాదంతో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని జయంతులు నాయుడు హామీ ఇచ్చారు.

## డిఎస్సీలో అక్రమాల నిగ్గు తేల్చండి

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి




**గూడూరు (నెల్లూరు), ఆగస్టు 3 ప్రభాతవార్త:** డిఎస్సీలో జరిగిన అవకతవకలపై బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలని మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గూడూరు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బూదూరు గురవయ్య డిమాండ్ చేశారు. డీఎస్సీ స్కాం బాద్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ గూడూరు పట్టణంలోని పీవీఆర్ కల్యాణ మండపంలో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త బూదూరు గురవయ్య అద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించేం దుకు పార్టీ శ్రేణులు తరలి రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందంటూ ఆంక్షలు విధించడంతో పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూ గూడూరులో సభను అడ్డుకోవాలని పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని తెలుస్తోందన్నారు. జగన్ పేరు చెబితేనే వ్యవస్థలు వణికి పోతున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త బూదూరు గురవయ్య, సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు యద్దల నరేంద్ర రెడ్డి, కోడూరు కల్పలత, నాశిన నాగులు, మీరారెడ్డి, కొండూరు సునీల్ రెడ్డి, బత్తిని విజయకుమార్, బొమ్మిడి శ్రీనివాసులు, మగ్దూం మొహిద్దీన్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తీరప్రాంతం కుంగుబాటు

## జర్మనీ వర్సిటీ శాస్త్రవేత్తల అధ్యయన నివేదిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** తీర ప్రాంతాల్లో నేల క్రమంగా కుంగిపోవడం పర్యావరణ సమ తుల్యతకు మరో పెద్ద ముప్పుగా మారిందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ రెండు కారణాల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నట్లు వెల్లడైంది. టెక్నికల్ యూనివర్సిటీ ఆఫ్ మ్యూనిచ్, టులేన్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం నేచర్ కమ్యూనికేషన్స్ జర్నల్‌లో ప్రచురితమైంది. తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు సగటున ఏడాదికి 6 మిల్లీ మీటర్ల మేర సముద్ర మట్టం పెరుగుదల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారని పరిశోధన తెలిపింది. ఇది ప్రపంచ సగటు కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మందికి పైగా ప్రజలు తక్కువ ఎత్తులో ఉన్న తీర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అలాంటి ప్రాంతాల్లో సముద్ర మట్టం పెరగడమే కాదు, నేల కూడా క్రమంగా దిగజారడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తోందని శాస్త్రవేత్తలు వివరించారు. తీర ప్రాంతాల్లో భూగర్భ జలాలను అధికంగా తోడేయడం, చమురు, సహజవాయువు వెలికితీత, నదీ డెల్టాల్లోని మృదువైన నేల కుంగిపోవడం, భారీ భవనాల బరువు వంటి కారణాలతో భూమి దిగజారుతోందని అధ్యయనం వెల్లడించింది. దీనికి తోడు భూకంప ఫలకాల్లో కదలికలు, మంచు యుగం తర్వాత భూపొరలో జరుగుతున్న సహజ మార్పులు కూడా ప్రభావం చూపుతున్నాయని పేర్కొంది. కొన్ని దేశాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, నైజీరియా, ఈజిప్ట్, చైనా, ఇండోనేషియా తీర ప్రాంతాల్లో ఏడాదికి 7 నుంచి 10 మిల్లీమీటర్ల మేర సముద్ర మట్టం పెరుగుదల నమోదవుతోంది. అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీలో ఈ పెరుగుదల 4 నుంచి 5 మిల్లీమీటర్ల మధ్య ఉంది. ఇండోనేషియా రాజధాని జకార్తా అత్యంత ప్రమాదంలో ఉన్న నగరంగా అధ్యయనం పేర్కొంది. అక్కడ సగటున ఏడాదికి 13.7 మిల్లీమీటర్ల మేర నేల కుంగిపోతోంది. కొన్ని ప్రాంతాల్లో ఈ వేగం 42 మిల్లీమీటర్ల వరకు నమోదైంది. చైనాలోని టియాంజిన్, థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్, నైజీరియాలోని లాగోస్, ఈజిప్ట్‌లోని అలెగ్జాండ్రియా కూడా ప్రమాదకర జాబితాలో ఉన్నాయి. అయితే అన్ని తీర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి లేదని పరిశోధకులు తెలిపారు. స్వీడన్, ఫిన్‌లాండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భూమి పైకి లేస్తుండటంతో అక్కడ సముద్ర మట్టం ప్రభావం తక్కువగా కనిపిస్తోందని వివరించారు. భూగర్భ జలాల వినియోగాన్ని నియంత్రించడం ద్వారా నేల కుంగిపోవడాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు సూచించారు. ఒకప్పుడు ఏడాదికి 10 సెంటీమీటర్లకుపైగా కుంగిపోయిన టోక్యోలో ప్రభుత్వ చర్యలతో పరిస్థితి మెరుగుపడిందని గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు ఇతర దేశాలు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## ఉదయ్‌కృష్ణారెడ్డి కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్

### మరో ఇద్దరు బాధితుల వాంగ్మూలం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** సహచర మహిళా ట్రైనీ ఐపిఎస్ అధికారిని లైంగికంగా వేధించడంతో పాటు ఆమె ప్రైవేటు వీడియోలు. ఫోటోలను భర్తకు పంపిన కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న ట్రైనీ ఐపిఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఈ కేసును విచారిస్తున్న అత్తాపూర్ పోలీసులు సోమవారం నాడు ఉప్పర్‌పల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో పాటు ఇతనికి బెయిల్ ఇవ్వరాదని కూడా న్యాయమూర్తిని అభ్యర్థించారు. ట్రైనీ ఐపిఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. నగరం లోని అశోక్‌నగర్‌లో ఉదయ్ కృష్ణారెడ్డి అద్దెకు తీసుకున్న గదిలో లాప్‌టాప్‌ను, సెల్‌ఫోన్‌ను, కత్తిని జప్తు చేసి లోతుగా ఆరా తీయగా అతను మరికొందరు మహిళలతోనూ సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఇద్దరు బాధితుల నుంచి పోలీసులు ఆదివారం వాంగ్మూలం తీసుకున్నారు. వీరిద్దరు ఎపికి చెందిన వారుగా తెలిసింది. ఈ నేపథ్యంలో ఉదయ్ కృష్ణారెడ్డిని మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని అత్తాపూర్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు విచారణకు స్వీకరించింది. దీంతో పాటు ఉదయ్ కృష్ణారెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేయాలని పోలీసులు కోరారు. పోలీసుల పిటిషన్‌పై మంగళవారం విచారణ జరగనుంది.



## రోబోటిక్ శస్త్రచికిత్సల్లో నిమ్స్ ఘనత

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఆ గస్టు 3, ప్రభాతవార్త:** నిమ్స్ ఆసుపత్రి మరో మైలురాయిని అధిగమిం చింది. రోబోటిక్ శస్త్రచికిత్సల రంగంలో ఈ అరుదైన ఘనతను సాధిం చింది. రోబోటిక్ సర్జరీ సేవలను ప్రారంభిం చిన మూడేళ్లలోపే 1,000 విజయ వంతమైన రోబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తిచేసి ప్రభుత్వ వైద్య రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ వేయి శస్త్రచికిత్సల్లో యూరాలజీ విభాగం 590, సర్జికల్ గ్యాస్ట్రోఎంట రాలజీ 248, సర్జికల్ అంకా లజీ 162 శస్త్రచికిత్సలను రోబోటిక్ ద్వారా నిర్వ హించింది. ప్రోస్టేట్, కిడ్నీ, మూత్రా శయం, కాలేయం, ప్యాంక్రియాస్, పేగులు, గర్భా శయం, అండాశ యాలకు సంబంధించిన క్లిష్టమైన కేన్సర్‌తోపాటు ఇతర శస్త్రచికిత్సలను నిమ్స్‌లో విజయ వంతంగా నిర్వహించారు. శస్త్ర చికిత్సల్లో 90 శాతానికిపైగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ పథకాల ద్వారా రోగులకు ఉచితంగా నిర్వహించినట్లు నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ స్పష్టం చేశారు.

# విద్యుత్ సమస్యలకు సత్వర పరిష్కారం

- పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులతో రేపు వీడియో కాన్ఫరెన్స్
- సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలో విద్యుత్ సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 57 మంది వినియోగదారులు విద్యుత్ సమస్య లను తమ దృష్టికి తీసుకువచ్చారని తెలియ జేశారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది తగినచర్యలు చేపడుతున్నారని వివరిం చారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా విని యోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు 1912 గానీ, 1800 425 155333కు కాల్ చేయడం, వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కరించుకోవచ్చన్నారు.

**ఎస్‌పిడిసిఎల్‌కు కృతజ్ఞతలు:** సంస్థ పరిధిలోని నెల్లూరు జిల్లా, సూళ్లురుపేటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో సుదీర్ఘకాలంగా పెండింగులో వున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటికి గురుకులం ప్రిన్సిపాల్ సి.రేచల్ వాణి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గురు కులం పరిసరాల్లో పాత విద్యుత్ స్తంభాలు, లైన్లు ప్రమాదకరంగా వుండేవన్నారు. విద్యార్థు లకు ఎటువంటి ప్రమాదం జరగకుండా వాటిని మార్చాలని ఎస్పిడిసిఎల్ అధికారులకు విన్నవిం చడం జరిగిందన్నారు. ఈ సమస్యపై తక్షణం స్పందించిన సిఎండి పాత విద్యుత్ స్తంభాలు, లైన్లను మార్చేందుకు చూపిన చొరవ పట్ల ఆమె ఈ కార్యక్రమం ద్వారా కృతజ్ఞతలు తెలియ జేశారు. సంస్థ డైరెక్టర్లు పి.అయూబాఖాన్, కె.గురవయ్య, కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, ఆర్.పద్మ, యం.మురళీకుమార్, ఎన్. శోభావాలెంటీనా, సిహెచ్ రామచంద్రరావు, కె.సంపత్‌కుమార్, ఎస్.రమణ, జనరల్ మేనేజర్లు శ్రీకాంత్, చక్రపాణి, జగదీష్, భాస్కర్‌రెడ్డి, లత, పిఆర్ఒ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

**రేపు వీడియో కాన్ఫరెన్స్:** ఎస్పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కా రానికై 5వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సోమవారం పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరా యాలు, వ్యవస్థలో లోటుపాట్లు, ఓల్టేజ్ మార్పులు, బిల్లింగ్, సోలార్ నెట్ మీటరింగ్, ఓపెన్ యాక్సెస్‌తోపాటు విద్యుత్ భద్రతా అంశాలకు సంబంధించిన సమస్యలపై పారిశ్రామిక వినియోగదారులతో చర్చించేందుకు వీలుగా ప్రతినెలా మొదటి బుధవారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనదలచిన పారిశ్రామిక వినియోగదారులు ప్రతి నెలా మొదటి బుధవారానికి 7 రోజుల ముందు నుంచి మొదటి మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు 89777 79471 ఫోన్ నంబరుకు కాల్ చేయడం ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి వుంటుందని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లింక్ను సంబంధిత వినియోగదారులకు పంపడం జరుగుతుందన్నారు. పారిశ్రామిక వినియోగ దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎస్‌కె వర్సిటీ అభివృద్ధిలో సీనియర్ ఆచార్యుల సేవలు చిరస్మరణీయం

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో సీనియర్, విశ్రాంత ఆచార్యులు అందించిన సేవలు చిరస్మరణీయమని ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రగతికి తమ జీవితాలను అంకితం చేసిన సీనియర్ ఆచార్యులను సత్కరించడం గర్వకారణమని అన్నారు. విశ్వవిద్యాలయంలో పూలే భవన్‌లో నిర్వహించిన విశ్రాంత ఆచార్యుల జనరల్ బాడీ కార్యక్రమంలో 75 సంవత్సరాలు పైబడిన సీనియర్ ఆచార్యులు, విశ్రాంత ఆచార్యులను సన్మానించారు. తమ బోధన, పరిశోధన, మార్గదర్శకత్వం ద్వారా వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంతో పాటు, విశ్వవిద్యాలయ విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో సీనియర్ ఆచార్యుల పాత్ర ఎంతో కీలకమని ఉపకులపతి తెలిపారు. ఈ సందర్భంగా 75 సం" పైబడిన సీనియర్ ఆచార్యులు డిఆర్‌వి ప్రసాద రావు, ఉమా మోహన్, ఆచార్య శేషశాస్త్రి, ఎల్.వేణుగోపాలరెడ్డి, ప్రొఫెసర్ కె.రవీంద్రనాథ్, ప్రొఫెసర్ టి.పుల్లయ్య లను ప్రత్యేకంగా సన్మానించారు. వారి విద్యా, పరిశోధనా సేవలు విశ్వ విద్యాలయానికి విలువైన వారసత్వంగా నిలిచాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.అంజనేయులు మాట్లాడుతూ.. సీనియర్ ఆచార్యులు నెలకొల్పిన విద్యా ప్రమాణాలు, పరిశోధనా సంప్రదా యాలు ప్రస్తుత తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. వారి అనుభవాలు, సూచనలు విశ్వవిద్యాలయ భవిష్యత్ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సీనియర్ ఆచార్యులు తమ అనుభవాలను పంచుకుంటూ, విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల శ్రేయస్సు, నాణ్యమైన విద్య, పరిశోధన మరియు సమాజ సేవకు విశ్వవిద్యాలయం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యుల సంఘం సభ్యులు ఆచార్యులు టి.పుల్లయ్య, రవీంద్రారెడ్డి, ఫణీశ్వరరాజు, సియన్ కృష్ణానాయక్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సీనియర్ ఆచార్యుల సేవలను కొనియాడారు. పూర్వ ఆచార్యుల అనుభవం, ప్రస్తుత తరానికి మార్గదర్శకత్వం, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.



ఎస్కే యూనివర్సిటీలో పదవీ విరమణ పొందిన విశ్రాంత ఆచార్యులు కలుసుకున్న దృశ్యం

## మూగజీవాల హింసపై జోక్యం చేసుకోండి

- డి.సిఎం పవన్‌కల్యాణ్‌కు యాంకర్ రష్మీ



**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ టెలివిజన్ యాంకర్, జంతు హక్కుల కార్యకర్త రష్మి గౌతమ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎద్దుల పట్ల క్రూరంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎద్దులతో బలవంతంగా భారీ బరువులు మోయిస్తున్న దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ, ఇటువంటి అమానవీయ చర్యలను అరికట్టాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు పోలీస్, పశుసంవర్ధక, పర్యావరణ శాఖలను ట్యాగ్ చేస్తూ ఆమె ఒక పోస్ట్ చేశారు. "పోటీల్లో పాల్గొనేందుకు ఎద్దులకు శిక్షణ ఇవ్వాలని చాలామంది చెబుతుంటారు. అయితే శిక్షణ ఇచ్చే పద్ధతి ఇదేనా? ఇందులో క్రూరత్వం మీకు కనిపించడం లేదా? అవి కూడా ప్రాణం ఉన్న జీవులే కదా?" అని రష్మి నిలదీశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ఉద్దేశిస్తూ ఆమె మరో పోస్ట్ చేశారు. "జంతువులపై జరుగుతున్న ఈ హింసను అరికట్టడంలో మీ సహకారం అత్యవసరం. అనేక సందర్భాల్లో ఇలాంటి ఘటనల వెనుక ప్రభావశీలురు ఉండటంతో మూగజీవాలకు న్యాయం జరగడం కష్టమవుతోంది. ఆలయాల్లో నందులను పూజిస్తూ, బయట వాటిపై ఇలాంటి పాశవిక చర్యలకు పాల్పడటం సరికాదు. ఇది సహాయం కోసం చేస్తున్న ఆర్తనాదం" అని ఆమె పేర్కొన్నారు. రష్మి పంచుకున్న వీడియోలలో, గ్రామీణ ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు తెల్ల ఎద్దులతో భారీ పైపులు, సిమెంట్ దిమ్మెలను లాగిస్తున్న దృశ్యాలు ఉన్నాయి. ఆ భారమైన బరువును మోయలేక ఆ మూగజీవాలు తీవ్రంగా అవస్థలు పడుతున్నట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలో జంతువుల పట్ల హింసను నిరోధించేందుకు జంతు హింస నిరోధక చట్టాన్ని రూపొందించారు.

## విజయవాడలో ఫొటోగ్రఫీ పోటీలు

**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఈనెల 19వతేదీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించ నున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా తెలిపారు. మూడువిభాగాల్లో జరిగే ఈపోటీలలో మొదటి విభాగంలో జిల్లాకు సంబందించి ఆంధ్రప్రదేశ్ వారసత్వం, పర్యాటకం, సంస్కృతి అంశాల్లో ఫోటో ఎంట్రీలు పంపించ వచ్చన్నారు. రెండోవిభాగంలో యువత, పి4, ఆర్థికాభివృద్ధి-సంక్షేమం, ముడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫోటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో మొదటి మూడుస్థానాలు సాధించిన వారికి వరుసగా రూ.10వేలు, రూ.7వేలు, రూ.4వేలు నగదు పురస్కారం ఇస్తామన్నారు. వీరితోపాటు మరో ఆరుగురికి రూ.2వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఒక్కో ఫోటోగ్రాఫర్ ఒక్కో విభాగానికి 3ఫోటోలు చొప్పున మూడు విభాగాలకు 9ఫోటోలు పంపించివచ్చని వివరించారు. 2025 జూన్ 12 నుండి 2026 జులై 31మధ్య తీసిన ఫోటోలు మాత్రమే పంపించాలన్నారు. ఔత్సాహికులు తమ ఎంట్రీలను ఈనెల 5వతేదీ సాయంత్రం 6గంటలలోపు డిపిఆర్‌వో కార్యాలయం, స్టేట్ గెస్ట్‌హౌస్, విజయవాడ-520002 చిరునామాకు నేరుగా లేదా పోస్టు ద్వారా పంపించాలన్నారు. ఇతర వివరాలకు 901015 6550లో సంప్రదించాలని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా సూచించారు.

## కాకాని జయంతి సందర్భంగా కుర్చీలు వితరణ

**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఉక్కు మనిషి మాజీ మంత్రి కాకాని వెంకటరత్నం జయంతి సందర్భంగా ఆయన మనుమడు కాకాని తరుణ్ విజయవాడలోని ఠాగూర్ గ్రంధాలయానికి సోమవారం నాలుగు కుర్చీలను బహుకరించారు. ఈకార్యక్రమానికి హాజరైన పాతూరి నాగభూషణం కాకాని వెంకటరత్నం సేవలను పలువురు కొనియాడారు. గ్రంధాలయానికి అవస రమైన మౌలికవసతులు కల్పనకు చేయూతనిస్తానని కాకాని తరుణ్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయసంస్థ అధ్యక్షులు యంయస్ బేగ్, గ్రంధాలయ అధికారిణి కె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు



దుర్గగుడిలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సూచనలిస్తున్న కమీషనర్

**విజయవాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త:** విజయవాలో వెలసిన కనకదుర్గమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు విజయవాడ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆలయ పరిసరాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లపై అధికారుల తో చర్చించారు. సెప్టెంబర్ 20వతేదీ దసరా పండుగ సందర్భంగా పండుగ ముందు తొమ్మిదిరోజులపాటు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. ఈనేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై కమీషనర్ ఆలయ ప్రాంగణంలో పర్యటించి ఘాట్‌రోడ్‌లో వాహనాల రాకపోకల నియంత్రణ, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, హోల్డింగ్ ఏరియాలు, బారి కేడింగ్, ప్రసాదం కౌంటర్లు, క్యూలైన్‌లు, స్నానఘాట్లు తదితర ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. ఇప్పటి నుండి ఏర్పాట్లపై దృష్టి సారించాలని, భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఈఓ శీనానాయక్, డిసిపి జయకృష్ణ, ఏసిపి దుర్గారావు, గుణరాం తదితరులు పాల్గొన్నారు.

## 15, 16, 17 తేదీల్లో శ్రీశ్రీశ్రీ ధర్మరాజ స్వామి ఆలయ రాజ గోపుర శిఖర ప్రతిష్టా కార్యక్రమం



**గూడూరు (నెల్లూరు), ఆగస్టు 3 ప్రభాతవార్త:** గూడూరు పట్టణంలోని శ్రీ కృష్ణ ద్రౌపతి సమేత ధర్మ రాజ స్వామి ఆలయంలో జరిగే నూతన రాజగోపుర శిఖర ప్రతిష్టా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ చైర్మన్ వాటంబేడు శివ కుమార్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని శ్రీ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15, 16, 17 తేదీల్లో శ్రీశ్రీశ్రీ ధర్మరాజ స్వామి ఆలయ రాజ గోపుర శిఖర ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం దేవ స్థాన పరిధిలో ఉండే అంగళ్లు బడుగలను సకాలంలో చెల్లించాలన్నారు. పాత బకాయిలును చెల్లించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం ఆలయ ఈవో రవికృష్ణ మాట్లాడుతూ ఆలయ రాజ గోపుర శిఖర ప్రతిష్టా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా అంగళ్లు పాత బకాయిలను చెల్లించాలన్నారు. లేని ఎడల నోటీసులను జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆట

# టీమిండియాకు గాయాల షాక్

## విజయవకాశాలపై తీవ్ర ప్రభావం.. మెడికల్ టీంపై బిసిసిఐ వేటు


**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టును వరుస గాయాలు తీవ్రంగా వేధిస్తున్నాయి. జట్టుకు అవసరమైన సమయంలో కీలక ఆటగాళ్లంతా జట్టుకు దూరమవుతున్నారు. ఈ గాయాలు భారత విజయవకాశాలను తీవ్ర ప్రభావితం చేస్తున్నాయి. లంక పర్యటనకు ముందు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు, నితీష్ కుమార్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ గాయాలతో జట్టుకు దూరమయ్యారు. ఐపీఎల్ 2026 సీజన్ తర్వాత హార్దిక్ పాండ్యా ఇప్పటి వరకు ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ ఆడలేదు. యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ ఇటీవలే గాయపడ్డాడు. ఇలా ఆటగాళ్లు తరుచూ గాయాలతో దూరమవుతుండటంపై బిసిసిఐ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా టీమ్ ఫిజియో బృందంపై ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. టీమ్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఆటగాళ్లు తరుచూ గాయపడుతున్నారని, వారి ఇంజ్యూరీ మేనేజ్‌మెంట్ సరిగ్గా లేదనే యోచనలో ఉంది. ఈ క్రమంలోనే శ్రీలంక పర్యటన తర్వాత హెడ్ ఫిజియోథెరపిస్ట్ కమలేశ్ జైన్, టీమ్ డాక్టర్ రిజ్వాన్ ఖాన్‌లపై వేటు వేసేందుకు బీసీసీఐ సిద్ధమైంది. ఆటగాళ్లు తరుచూ గాయాల బారిన పడటం వల్ల కెప్టెన్ శుభ్‌మన్ గిల్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సరైన కాంబినేషన్‌ను ఎంచుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. 15 మంది సభ్యులు ఉన్నప్పటికీ సరైన కూర్పు చేయలేకపోతున్నారు. గాయాల విషయంలో ఫిజియోలు, డైరెక్టర్లకు పూర్తి అవగాహనతో పాటు స్పష్టతతో ఉండాలి. ఆటగాళ్లను తిరిగి మైదానంలోకి పంపేందుకు పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తేనే క్లియరెన్స్ ఇవ్వాలి. హడావుడిగా ఆడించడం వల్ల పరిస్థితి మళ్లీ మొదటికే వస్తుంది. నితీష్, హర్షిత్ రాణాలా విషయంలో ఇదే జరిగింది. ఇలాంటి తప్పిదాలు జట్టు విజయవకాశాలను దెబ్బతీస్తాయి. అందుకు టీమ్ మెడికల్ టీమ్ జవాబుదారీగా ఉండాల్సిందే. వారి నుంచి సరైన వివరణ లభించకపోతే, వారితో పాటు, ఫిట్‌నెస్ కోచ్‌పై కూడా వేటు పడే అవకాశాలు కన్పిస్తున్నాయి.



# పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం



**న్యూఢిల్లీ:** జాంబియా వేదికగా జరుగుతున్న ఏషియన్ లీజెండ్స్ లీగ్‌లో ఇండియన్ రాయల్స్ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో పాకిస్థాన్ ప్యాంథర్స్ జట్టును 2 వికెట్ల తేడాతో భారత్ ఓడించింది. ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ లీజెండ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసి, భారత్ ముందు 168 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. పాకిస్థాన్ తరఫున ఇమ్రాన్ నజీర్ 29 బంతుల్లో 47 పరుగులతో రాణించగా, భారత బౌలర్లు చివరి ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి వారిని తక్కువ స్కోరుకే పరిమితం చేశారు. అనంతరం 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియన్ రాయల్స్ ఆరంభంలోనే ఓపెనర్లు నమన్ ఓజా, అభిషేక్ల వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే, ఆ తర్వాత వచ్చిన రిషి ధావన్ (33 బంతుల్లో 50 పరుగులు), సారుల్ (29 బంతుల్లో 46 పరుగులు) బాధ్యతాయుతంగా ఆడి ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. వీరిద్దరూ అవుటైన తర్వాత భారత జట్టు వరుసగా వికెట్లు కోల్పోయి మళ్లీ ఒత్తిడిలో పడినప్పటికీ, ఆఖరి వరుస బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడి మరో 14 బంతులు మిగిలి ఉండగానే 17.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించారు. ఈ విజయంతో టోర్నీలో ఇండియన్ రాయల్స్ వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. కాగా అంతకుముందు జరిగిన తొలి మ్యాచ్‌లో భారత జట్టు బంగ్లాదేశ్ టైగర్స్ పై 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. జూలై 30న ప్రారంభమైన ఈ ఏషియన్ లీజెండ్స్ లీగ్ రెండవ సీజన్ ఫైనల్ మ్యాచ్ ఈ నెల 10న జరగనుంది. భారత్ జట్టులో శిఖర్ ధావన్, సురేష్ రైనా, హర్భజన్ సింగ్, దినేష్ కార్తీక్, అంబటి రాయుడు వంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లు భాగస్వాములుగా ఉన్నారు.



## క్రిస్టినాకు మెంఫిస్ టైటిల్

**న్యూఢిల్లీ:** రష్యాకు చెందిన 16 ఏళ్ల క్రిస్టినా లియుటోవా దార్జా విద్మానోవాను 1-6, 6-1, 6-3 తేడాతో ఓడించి, తన తొలి మెయిన్‌డ్రా ప్రదర్శనలోనే డబ్ల్యూటీఏ మెంఫిస్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. 2019లో లింజ్‌లో 15 ఏళ్ల కోకో గాఫ్ విజయం సాధించిన తర్వాత, డబ్ల్యూటిఎ టైటిల్ గెలిచిన అతి పిన్న వయస్కురాలైన క్రీడాకారిణిగా లియుటోవా నిలిచింది. ఆరంభంలో ఉన్న ఆందోళనను అధిగమించి రెండవ సెట్‌లో దూసుకుపోయిన ఆమె, మూడవ సెట్‌లో 4-0 ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత విద్మనోవా తన సర్వ్‌ను నిలబెట్టుకుని 4-1తో ఆధిక్యంలోకి వచ్చి, చివరకు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి 4-2తో ఆధిక్యంలోకి వెళ్ళింది. లియుటోవా వెంటనే బ్రేక్ బ్యాక్ చేసినప్పటికీ, తన సొంత సర్వ్‌పై లభించిన మూడు మ్యాచ్ పాయింట్లను కూడా గెలుచుకోలేకపోయింది. చివరకు చెక్ క్రీడాకారిణి సర్వ్‌ను బ్రేక్ చేసి విజయాన్ని ఖాయం చేసుకుంది. 250-స్థాయి ఈవెంట్‌లో లియుటోవా టైటిల్ గెలుచుకునే క్రమంలో, ఆమె టాప్‌సీడెడ్ ఎకటెరినా అలెక్సాండ్రోవా మరియు ఆరవ సీడెడ్ క్యాటీ మెక్‌నల్లీలపై విజయాలు సాధించింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 229వ స్థానంలో ఉన్న లియుటోవా, క్వాలిఫైయింగ్ రౌండ్ల ద్వారా డ్రాలో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. అలాగే ప్రపంచ ర్యాంకింగ్‌లో 714వ స్థానంతో సంవత్సరాన్ని ప్రారంభించిన లియుటోవా, ఇప్పుడు 126వ స్థానానికి చేరుకుంటుందని అంచనా.

### మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో..

# బ్రిజ్ భూషణ్‌కు క్లీన్-చిట్



**న్యూఢిల్లీ:** మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో భారత రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్‌కు కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది. ఫెడరేషన్‌కు చీఫ్‌గా పనిచేస్తున్న సమయంలో 2023 ఏప్రిల్‌లో ఆరుగురు మహిళా రెజ్లర్లు బ్రిజ్ భూషణ్ తమను లైంగికంగా వేధించాడని కన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంతేకాదు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టారు. ఏప్రిల్ 28న అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో అతడిపై రెండు కేసులు నమోదయ్యాయి. ఒకటి లైంగిక వేధింపులు, పరువుకు భంగం కలిగించడం, వెంటపడటంపై ఫిర్యాదు కాగా. రెండోది మైనర్ రెజ్లర్ ఫిర్యాదు ద్వారా పోక్సో కేసు నమోదయ్యాయి. దీంతో అతడితో పాటు డబ్ల్యూఎఫ్ఐ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌లపై కేసు నమోదు చేశారు. ఈ కేసు అప్పట్లో సంచలనాన్ని సృష్టించింది. 32 మంది సాక్షుల వివరణ, నిందితుల వాంగ్మూలాలపై విచారణ చేపట్టింది కోర్టు. ఈ కేసులో బ్రిజ్ భూషణ్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ అశ్విని పన్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025లో మైనర్ ఫిర్యాదుదారకు సంబంధించిన పోక్సో కేసులో ఢిల్లీ పోలీసులు సమర్పించిన క్లోజర్ రిపోర్ట్ (కేసును మూసివేసే నివేదిక)ను కూడా కోర్టు ఆమోదించింది. భారత క్రీడా రంగంలో అత్యంత ప్రముఖమైన కేసుల్లో ఒకటి అయిన ఈ కేసుకు ముగింపు పలికారు. కాగా మహిళా రెజ్లర్లు దీనిపై పై కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు.

# హైదరాబాద్ క్రికెటర్ అఖిలేష్‌పై 8 యేళ్ల నిషేధం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లో మరోసారి మ్యాచ్ ఫిక్సింగ్ వ్యవహారం కలకలం రేపింది. భారత సంతతి, అమెరికా యువ క్రికెటర్ బొడుగుం అఖిలేష్ రెడ్డిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఎనిమిదేళ్ల నిషేధం విధించింది. ఐసీసీ యాంటీ కరప్షన్ కోడ్‌లోని మూడు కీలక నిబంధనలను ఉల్లంఘించినట్లు యాంటీ కరప్షన్ ట్రైబ్యునల్ నిర్ధారించడంతో బోర్డు నిర్ణయం తీసుకుంది. 2025లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరిగిన అబుదాబి టీ10 టోర్నమెంట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిన నేపథ్యంలో అఖిలేష్ రెడ్డిపై ఐసీసీ కఠిన చర్యలు తీసుకుంది. అఖిలేష్ శిక్షను 2025 నవంబర్ 21 నుంచే అమల్లోకి వచ్చినట్లుగా ఐసీసీ వెల్లడించింది. అదే రోజున అతడిని క్రికెట్ నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేశారు. యూఏఈ క్రికెట్ బోర్డు తరఫున అబుదాబి టీ10 లీగ్‌కు డిజిగ్నేటెడ్ యాంటీ కరప్షన్ అధికారిగా ఐసీసీ వ్యవహరించింది. మ్యాచ్ ఫలితం, మ్యాచ్ తీరును అలేష్ ప్రభావితం చేసే ప్రయత్నం చేశాడని విచారణ అనంతరం ట్రైబ్యునల్ తేల్చింది.




అలాగే మరో ఆటగాడిని కూడా ఫిక్సింగ్‌కు ప్రేరేపించే ప్రయత్నం చేసినట్లు గుర్తించింది. ఈ కేసులో అత్యంత కీలకమైన ఘటన 2025 నవంబర్ 19న అబుదాబిలోని ఓ హోటల్‌లో చోటుచేసుకుంది. ఆస్పిన్ స్టాలియన్స్ జట్టు తొలి మ్యాచ్‌కు ముందు అఖిలేష్ తన సహచర ఆటగాడితో మాట్లాడాడని, బౌలింగ్ సమయంలో ఉద్దేశపూర్వకంగా ఎక్కువ పరుగులు ఇవ్వాలని కోరినట్లు విచారణలో వెల్లడైంది. జట్టు యాజమాన్యం సూచనల మేరకే ఈ ప్రతిపాదన చేశాడని కూడా ట్రైబ్యునల్ పేర్కొంది. అయితే సదరు ఆటగాడు ఫిక్సింగ్ ప్రతిపాదనను తిరస్కరించి వెంటనే ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్‌కు ఫిర్యాదు చేశాడు. అనంతరం అఖిలేష్ ని మ్యాచ్‌కు ముందు తుది జట్టు నుంచి తప్పించారు. దర్యాప్తు సమయంలో అఖిలేష్ రెడ్డి తన మొబైల్ ఫోన్‌లోని వాట్సాప్ మెసేజెస్, కాల్ లిస్టును తొలగించిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. దర్యాప్తుకు సంబంధించిన కీలక ఆధారాలను ఉద్దేశపూర్వకంగానే తొలగించాడని తేల్చింది.

# వాణిజ్యం

## చైనా నుంచి 1 కోటి ఎఫ్‌డీఐ ప్రతిపాదనకు ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** కేంద్రం ఈ ఆర్థిక సంవత్సరంలో చైనా నుంచి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) ప్రతిపాదనల్లో కేవలం ఒకదానికి మాత్రమే ఆమోదం తెలిపింది. ఆ ప్రతిపాదన విలువ రూ.1 కోటి మాత్రమే. అదే సమయంలో హాంకాంగ్ నుంచి వచ్చిన 13 ఎఫ్‌డీఐ ప్రతిపాదనలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వీటి మొత్తం పెట్టుబడి విలువ రూ.610.42 కోట్లు అని డిపిఐఐటి డేటా వెల్లడించింది. భారతదేశంతో సరిహ




ద్దు పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరి అనే నిబంధనను కరోనా మహమ్మారి సమయంలో ప్రవేశపెట్టారు. భారతీయ కంపెనీలపై అవకాశవాద స్వాధీనాలు, కొనుగోళ్లను నిరోధించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశం. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు మొత్తం 63 ఎఫ్‌డీఐ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటి మొత్తం పెట్టుబడి విలువ రూ.10,292.67 కోట్లుగా నమోదైంది. ఆమోదం పొందిన పెట్టుబడుల విలువ పరంగా సింగపూర్ తొలి స్థానంలో నిలిచింది. ఆ దేశం నుంచి వచ్చిన ఐదు ప్రతిపాదనలకు రూ.3,259.88 కోట్ల పెట్టుబడులకు అనుమతి లభించింది. అనంతరం యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి వచ్చిన ఐదు ప్రతిపాదనలకు రూ.2,477.67 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, థాయ్‌లాండ్ నుంచి వచ్చిన రెండు ప్రతిపాదనలకు రూ.1,600 కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. పాతికేళ్లలో చైనా నుంచి భారత్‌లోకి మొత్తం రూ.16,162.25 కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయి. ఇది దేశంలో నమోదైన మొత్తం ఎఫ్‌డీఐ ఈక్విటీ ప్రవాహాల్లో కేవలం 0.32 శాతం మాత్రమే కాగా, పెట్టుబడులు పెట్టిన దేశాల్లో చైనా 23వ స్థానంలో ఉంది.

## ముత్తూట్ మైక్రోఫిన్ ప్రమోటర్ పునర్వ్యవస్థీకరణకు సెబీ గ్రీన్‌సిగ్నల్




**ముంబయి,ఆగస్టు3:** ముత్తూట్ మైక్రోఫిన్‌లో ప్రమోటర్ పునర్వ్యవస్థీకరణకు సెబీ అనుమతి ఇచ్చింది. ఈ ప్రక్రియలో తప్పనిసరిగా చేపట్టాల్సిన ఓపెన్ ఆఫర్ నిబంధన నుంచి మినహాయింపు నిచ్చి వారసత్వ ప్రణాళిక అమలుకు బాటలువేసింది. సెబీ అనుమతి మేరకు ముత్తూట్ కుటుంబానికి చెందిన ఆరు ట్రస్టులు, ముత్తూట్ మైక్రోఫిన్ ప్రమోటర్ సంస్థ అయిన ముత్తూట్ ఫిన్‌కార్ప్‌ పరోక్షంగా వాటాలను సొంతం చేసుకోనున్నాయి. ఈ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆరు కుటుంబ ట్రస్టులు ముత్తూట్ ఫిన్‌కార్ప్‌లో 63.35 శాతం వాటాను పొందనున్నాయి. ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిస్టెడ్ సంస్థ అయిన ముత్తూట్ మైక్రోఫిన్‌లో 50.21 శాతం వాటాను కలిగి ఉంది. ఈ లావాదేవీ వల్ల ముత్తూట్ మైక్రోఫిన్‌పై నియంత్రణలో ఎలాంటి మార్పు ఉండదని సెబీ స్పష్టం చేసింది. అందువల్ల ప్రజా వాటాదారులకు తప్పనిసరిగా ఓపెన్ ఆఫర్ ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొంది. పునర్వ్యవస్థీకరణ అనంతరం ముత్తూట్ మైక్రోఫిన్‌లో ప్రమోటర్ల వాటా, ప్రజా వాటాదారుల వాటా యథాతథంగానే కొనసాగుతాయని తెలిపింది. సెబీ ప్రకారం, ఈ సవరించిన ప్రమోటర్ పునర్వ్యవస్థీకరణను ముత్తూట్ ఫిన్‌కార్ప్ ప్రతిపాదిత ఐపీఓకు అనుగుణంగా రూపొందించారు. ఇది పూర్తిగా కుటుంబ సభ్యుల మధ్య బహుమతి రూపంలో షేర్ల బదిలీ ద్వారా జరిగే అంతర్గత కుటుంబ వారసత్వ ప్రక్రియ మాత్రమేనని వివరించింది.

## పేటీఎంలో రూ.2,000 కోట్ల బ్లాక్ డీల్





**ముంబయి,ఆగస్టు 3:** పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ షేర్లు మంగళవారం మార్కెట్లో పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే అవకాశముంది. సంస్థలో తొలి పెట్టుబడిదారులైన సైఫ్ పార్టనర్స్ మరియు ఎలివేషన్ క్యాపిటల్ తమ వాటాలో కొంత భాగాన్ని బ్లాక్ డీల్ ద్వారా విక్రయించాలని నిర్ణయించాయి. ఈ రెండు సంస్థలు కలిసి 1.49 కోట్ల షేర్లను మంగళవారం బ్లాక్ డీల్ ద్వారా విక్రయించనున్నాయి. ఈ లావాదేవీ విలువ సుమారు రూ.2,002 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది పేటీఎం షేర్లలో జరిగే అతిపెద్ద సెకండరీ షేర్ విక్రయాల్లో ఇది ఒకటిగా నిలవనుంది. ఈ బ్లాక్ డీల్‌కు మోర్గాన్ స్టాన్లీ బ్యాంకర్‌గా వ్యవహరిస్తోంది. జూన్ త్రైమాసికం ముగిసే నాటికి సైఫ్ పార్ట్నర్స్ వద్ద పేటీఎంలో 3.63 శాతం వాటా ఉండగా, ఎలివేషన్ మారిషస్ కంపెనీ వద్ద 8.55 శాతం వాటా ఉంది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పేటీఎం ఆర్థిక ఫలితాలు మెరుగ్గా నమోదయ్యాయి. కంపెనీ సమీకృత ఆదాయం (కన్సాలిడేటెడ్ రెవెన్యూ) గత త్రైమాసికంలోని రూ.2,264 కోట్ల నుంచి 8.1 శాతం పెరిగి రూ.2,448 కోట్లకు చేరింది. అదే సమయంలో కంపెనీ నికర లాభం 20 శాతం పెరిగి రూ.184 కోట్ల నుంచి రూ.220 కోట్లకు పెరిగింది. నిర్వహణ లాభం రూ.132 కోట్ల నుంచి 54 శాతం పెరిగి రూ.203 కోట్లకు చేరింది. దీంతో ఎబిడిటా మార్జిన్ 5.8 శాతం నుంచి 8.3 శాతానికి మెరుగుపడింది.

## డిజిటల్ చెల్లింపులు తయారీ రంగానికి ఊతం

### పన్ను చట్టాల్లో కేంద్రం కీలక మార్పులు



**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** దేశంలో పెట్టుబడులు, తయారీ రంగం, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం విస్తృత స్థాయిలో పన్ను, నియంత్రణ సంబంధిత సంస్కరణలను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదిత చట్టం ద్వారా ఆదాయపు పన్ను ఆర్డినెన్స్-2026 స్థానంలో కొత్త చట్టపరమైన నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ప్రధాన ప్రతిపాదనల్లో భాగంగా డిజిటల్ చెల్లింపులపై విధించే ఛార్జీలకు సంబంధించిన చట్టపరమైన వ్యవస్థను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని కేంద్రం భావిస్తోంది. ఇకపై ఏయే ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలపై బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్లు ఎలాంటి ఛార్జీలు విధించకూడదో కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసే అధికారం కలిగి ఉంటుంది. ప్రస్తుతం ఆదాయపు పన్ను చట్టానికి అనుసంధానంగా ఉన్న విధానానికి బదులుగా ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి రానుంది. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీలపై వర్తించే మర్చంట్ డిస్కౌంట్ రేట్ విషయంలో చాలా కాలంగా ఉన్న అనిశ్చితికి ఈ చర్యతో స్పష్టత లభించే అవకాశం ఉంది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించే దిశగా కూడా కీలక ప్రతిపాదనలు తీసుకొచ్చారు. నిర్దిష్ట షరతులకు లోబడి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మరియు బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడుల ద్వారా పొందే వడ్డీ ఆదాయం, మూలధన లాభాలపై పన్ను మినహాయింపు కల్పించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. తయారీ రంగానికి ఊతమివ్వడానికి, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడులను పెంచేందుకు, ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలకు వ క్యాపిటల్ గూడ్స్ సరఫరా చేసే విదేశీ కంపెనీలకు ప్రస్తుతం ఉన్న పన్ను రాయితీలను 2040-41 ఆర్థిక సంవత్సరం వరకు పొడిగించాలని కేంద్రం యోచిస్తోంది. అదేవిధంగా, భారతదేశంలో కాంట్రాక్ట్ తయారీ కోసం కస్టమ్స్ బాండెడ్ గిడ్డంగుల్లో విడిభాగాలను నిల్వ చేసే విదేశీ కంపెనీలకు కూడా 2040-41 వరకు పన్ను మినహాయింపు ఇవ్వాలని ప్రతిపాదించింది. నోటిఫై చేసిన ప్రత్యేక జోన్ల ద్వారా ముడి వజ్రాలను విక్రయించే విదేశీ డైమండ్ మైనింగ్ కంపెనీలు మరియు అనుబంధ సంస్థలకు కూడా 2040-41 వరకు పన్ను మినహాయింపు కల్పించనున్నారు.
కొత్తపన్ను విధానాన్ని ఎంచుకునే స్పెషల్‌పర్పస్ వెహికిల్స్‌పై ప్రస్తుతం ఉన్నదాని కంటే అధికంగా 25 శాతం సర్‌చార్జ్ విధించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.



# ఆర్బీఐ ఎంపిసి సమీక్ష!

## 5న ద్రవ్య విధాన నిర్ణయాలు వెల్లడి

**ముంబయి,ఆగస్టు 3:** ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ మూడు రోజుల సమావేశం సోమవారం ప్రారంభమైంది. సమావేశం ముగిసిన అనంతరం ఆగస్టు 5న ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలను ప్రకటించనున్నారు. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ, ఈ సమావేశంలో రెపో రేటును ప్రస్తుత 5.25 శాతంవద్దే కొనసాగించే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం ఇటీవలి నెలల్లో కొంత పెరుగుతున్నప్పటికీ, అది ఇప్పటికీ ఆర్‌బీఐ నిర్దేశించిన భద్రతా పరిమితులలోనే కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సగటు ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ ఇప్పటికే అంచనా వేసింది. ఈ అంచనాలో కూడా పెద్దగా మార్పులు ఉండే అవకాశాలు కనిపించడం లేదు. ఈ సమావేశంలో రెపో రేటును యథాతథంగా కొనసాగిస్తే, గృహ రుణాల ఈఎంఐలు, బ్యాంకుల రుణ వడ్డీ రేట్లు, డిపాజిట్ వడ్డీ రేట్లలో తక్షణ మార్పులు ఉండే అవకాశం లేదు. జూన్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.38 శాతానికి చేరుకుంది. గత 17 నెలల్లో తొలిసారిగా ఇది ఆర్‌బీఐ లక్ష్యమైన 4 శాతాన్ని అధిగమించినప్పటికీ, కేంద్ర బ్యాంక్ నిర్దేశించిన 2-6 శాతం సహన పరిమితిలోనే కొనసాగుతోంది. ఇదే సమయంలో కోర్ ఇన్‌ఫ్లేషన్ కూడా సుమారు 4 శాతం వద్ద స్థిరంగా ఉంది. మరోవైపు, మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఆర్‌బీఐ దృష్టిలో కీలక అంశంగా మారాయి. ప్రభుత్వ బాండ్ మార్కెట్‌లో కూడా ప్రస్తుతం సమృద్ధిగా ఉన్న ద్రవ్య లభ్యత కారణంగా రాబడులు స్థిరంగా కొనసాగే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆర్‌బీఐ విదేశీ డిపాజిట్లను ఆకర్షించేందుకు తీసుకున్న చర్యల వల్ల రూపాయి లిక్విడిటీ పెరుగుతోందని, దీనివల్ల బాండ్ మార్కెట్‌కు మద్దతు లభించే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. ఐదో తేదీ వరకు జరిగే ఎంపీసీ సమావేశం అనంతరం ఆగస్టు 5 ఉదయం సుమారు 10 గంటలకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా విధాన నిర్ణయాలను ప్రకటిస్తారు. 2026లో ఆర్థిక వృద్ధికి ఊతమివ్వాలనే ఉద్దేశంతో ఆర్‌బీఐ మొత్తం 100 బేసిస్ పాయింట్లు రెపో రేటును తగ్గించింది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా కొనసాగుతోంది. వాణిజ్య బ్యాంకులకు స్వల్పకాలిక నిధులను ఆర్‌బీఐ అందించే వడ్డీ రేటునే రెపో రేటుగా పరిగణిస్తారు. ఇందులో మార్పులు చోటుచేసుకుంటే రుణాల వడ్డీ రేట్లు, గృహ రుణ ఈఎంఐలు, డిపాజిట్ రాబడులు, అలాగే ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీపై ప్రత్యక్ష ప్రభావం ఉంటుంది.

# స్టాక్ మార్కెట్లకు నాలుగో రోజు జోష్



**ముంబయి,ఆగస్టు 3:** దేశీయ ఈక్విటీ మార్కెట్లు సోమవారం వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభాలతో ముగిశాయి. మధ్యప్రాచ్యంలో భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు గణనీయంగా పడిపోవడం మార్కెట్లకు ప్రధాన ఊతమిచ్చింది. గత కొన్ని రోజులుగా విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వరుసగా నిధులు పెట్టుబడి పెట్టడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. విస్తృత స్థాయిలో కొనుగోళ్లు జరగడంతో దాదాపు అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగియగా, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా పాజిటివ్‌లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 544.39 పాయింట్లు ఎగిసి 78,639.03 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 390.70 పాయింట్లు పెరిగి 24,774.30 వద్ద స్థిరపడింది. గత నాలుగు వరుస సెషన్లలో సెన్సెక్స్ 2.44 శాతం, నిఫ్టీ 3.29 శాతం చొప్పున లాభపడ్డాయి. నిఫ్టీ పెరుగుదలకు ముఖ్యంగా ఇన్ఫోసిస్ 4.42, యాక్సిస్ బ్యాంక్ 3.46 , ఐసీఐసీఐ బ్యాంక్ 2.57షేర్లు గణనీయమైన మద్దతు అందించాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.73 శాతం, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 1.32 శాతం చొప్పున లాభపడ్డాయి. ఎన్ఎస్ఈలో మొత్తం 2,358 షేర్లు పెరగగా, 1,027 షేర్లు తగ్గాయి. మరో 120 షేర్లు ఎలాంటి మార్పు లేకుండా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో సెప్టెంబర్ 2026 డెలివరీకి బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 4.17 డాలర్లు తగ్గి 83.80 డాలర్లకు చేరుకుంది. మరోవైపు డాలర్‌తో పోలిస్తే రూపాయి బలపడింది. పాక్షిక మారకపు రూపాయి విలువ 95.4350 నుంచి 95.3100కు చేరింది. ఎంసీఎక్స్‌లో అక్టోబర్ 5, 2026 డెలివరీకి పసిడి ఫ్యూచర్స్ ధర 0.18 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,43,633 వద్ద ట్రేడైంది. ఇక ఐపిఒల పరంగా ఎంవీ ఎలక్ట్రోసిస్టమ్స్ ఐపీఓకు ఇన్వెస్టర్లు ఆసక్తిపెరిగింది. 39,87,491 షేర్లకు గాను 75,12,95,688 షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఈ ఇష్యూ 188.41 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.

Print and Published by Gireesh Sangh, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at 11-37, Moramputi, Rajamahendravaram-533 103. Phone: 24 2460408. RNI No.64863/96, Editor: Damerla Sai Baba, Responsible for selection of News-under the PRB Act. Regd: No.H/SD/337/09-11 . Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం | మంగళవారం 04 ఆగస్టు 2026 | I



## వరద ప్రభావిత ప్రాంతాలలో పశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు....

### జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా నాగేశ్వర రావు.

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,ఆగస్టు3,ప్రభాతవార్త.** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న అధిక వర్షాల కారణంగా సంబవించిన వరద ప్రభావిత ప్రాంతాలలో డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పశు వుల రక్షణకు పశు సంవర్ధక శాఖ అన్ని చర్యలు తీసుకుందని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వి. నాగేశ్వరరావు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,42,000 పశుసంఖ్య ఉండగా, అందులో 9,572 పశు వులు వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్నాయని అన్నారు.వరద ప్రమాదం ఉన్న 49 గ్రామాలలో ని సుమారు 22 వేల పశువుల కు ముందు జాగ్రత్త చర్య గా గొంతు వాపు నిరోధక టీకాలు వేశామని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవల కోసం 126 అదనపు పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు 4226 పశువులకు వైద్య చికిత్స అందించామని తెలిపారు. అలాగే వరద ముంపు ప్రాంతాల నుండి 5000 గొర్రెలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించారు. వరద ప్రభావిత గ్రామాలకు సుమారు 3 లక్షల రూపాయల విలువైన అత్యవసర మందుల ను పంపిణీ చేసినట్లుతెలిపారు. వరద పూర్తిగా తగ్గే వరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిం చేందుకు జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు ఎక్కడా పశువుల ప్రాణ నష్టం జరగలేదని డా. నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు.ఇందులో సహాయ పశుసంవర్ధక శాఖ అదికారి ఎల్ విజయారెడ్డి కూడా వున్నారు.

## నేడు వాడపల్లి క్షేత్రంలో మాడవీధుల విస్తరణకు గ్రామస్తులతో అధికారులు సమావేశం..

### ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి...ఎమ్మెల్యే బండారు..

### నిత్యాన్న పథకానికి రూ,50,116/-విరాళం..







**ఆత్రేయపురం, ఆగస్టు, 03 (ప్రభాత వార్త)** ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో పారిశు ధ్యం పై ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశు భ్రంగా ఉండాలని పంచాయతీ అధికారులకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. ఆయన మంగళవారం వాడపల్లి దేవస్థానం లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి మంగళవారం ఉదయం ఆలయ మాడవీధులు విస్తరణకు గ్రామస్తులతో ఆర్డీవో ఎం.వి.వి. సత్యనారాయణ, (ఆర్. జె. సి.)రీజనల్ జాయింట్ కమిషనర్, వేంద్ర త్రినాధ రావు, డీఈవో అమలాపురం వారు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.సోమవారం వేకువజామున మేలుకొలుపు, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఐశ్వర్య హోమం, గోపూజ, అష్టోత్తర శతనామావళి, నిత్య కళ్యాణం, బాల భోగం, నివేదన తదితర కార్యక్రమాలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. విజయవాడ చెందిన నల్లా మణికంఠ రామ్, దేవి దంపతులు, వారి కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ. 50,116/- వేలు విరాళంగా అందించారు వీరికి ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి దర్శనం చేయించి వేద ఆశీర్వచనం అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆలయ ధర్మకర్తల సభ్యులు వాడపల్లి సుందర శేసవతారం శ్రీ స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ ఈఓ, నల్లం సూర్య చక్రధర్రావు, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, తెలుగు యువత అధ్యక్షుడు వెత్సా అనిల్ కుమార్, లొల్ల మాజీ సర్పంచ్ కాయల జగన్నాథం, ఇంజనీరింగ్ అధికారుల దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధరల భారానికి చెక్.. తగ్గింపు ధరల బియ్యం

### - రూ.50కే రా రైస్.. రూ.52కే స్టీమ్ రైస్



**రామచంద్రపురం, ఆగస్టు 03 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తగ్గింపు ధరల బియ్యం విక్రయ కార్యక్రమాన్ని సోమవారం రామచంద్రపురం తహశీల్దార్ కార్యాలయంలో ప్రారంభించారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం,రెవెన్యూ అధికారులతో కలిసి ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగానే అందుబాటు ధరల్లో నాణ్యమైన బియ్యం విక్రయిస్తున్నట్లు తెలిపారు.స్టీమ్ రైస్ను కిలో రూ.52కు, రా రైస్ను రూ.50కు అందించడం ద్వారా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలుగుతుందన్నారు. ప్రజలపై ధరల భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ బి. మృత్యుంజయరావు, ఎం.ఎస్.ఓ. ఎం.సోని ప్రియదర్శిని,డిప్యూటీ తహశీల్దార్ ఎం. హరిచంద్ర వరప్రసాద్తో పాటు టీడీపీ,బీజేపీ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాల్లో ఏర్పాటును పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 3( ప్రభాతవార్త).** గోదావరి వరదల నేపథ్యంలో అల్కట్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన పున రావాస కేంద్రాన్ని నగరపాలక సమస్త కమిషనర్ రాహుల్ మీనా సోమవారం పరిశీలించారు. పునరావాస కేంద్రంలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి ఎక్కడ నుంచి తరలివచ్చారని పూర్తి సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 260 మంది పునరావాస కేంద్రాల్లో ఉన్నారని కమిషనర్ తెలిపారు. బాధితులను పరామర్శించి అక్కడ సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం కోటిలింగాల ఘాట్ పుష్కర్ ఘాట్ రివర్ ఫ్రంట్ సహా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. వరద తగ్గు ముఖం పట్టినప్పటికీ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఈయన వెంట ఎస్ ఈ రీటా, ఈ ఈ లు మదర్స్ అలీ, మాధవి, ఎంహెచ్ఓ వినూత్న, డి ఈ లు ఇతర సిబ్బంది ఉన్నారు.

## నకిలీ పట్టాల మాఫియాకు అడ్డాగా..జగ్గయ్య చెరువు

### పోర్జరీ సంతకాలతో అక్రమ విక్రయాల ఆరోపణలు

### అమాయకులను లక్ష్యంగా చేసుకుని రూ. కోట్లలో దందా

### కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం



**పిఠాపురం, ఆగస్టు 3 (ప్రభాత వార్త)** పిఠాపురం పట్టణాన్ని ఆనుకుని ఉన్న జగ్గయ్య చెరువు కాలనీ ప్రస్తుతం అక్రమ స్థలాల వ్యవహారాలకు కేంద్రబిందువుగా మారిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నకిలీ పట్టాలు తయారు చేసి, ఫోర్జరీ సంతకాలు, నకిలీ స్టాంపుల సహాయంతో అమాయకులను నమ్మించి స్థలాలను విక్రయిస్తున్నారని అక్రమార్కులు భారీగా డబ్బులు ఆర్జిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ అక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగ్గయ్య చెరువు కాలనీలో కొంతమంది బ్రోకర్లు శాశ్వతంగా నివాసం ఏర్పరచుకుని, అక్రమ స్థలాల కొనుగోలు—అమ్మకాల దందాను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అసలు పట్టాదారుల పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి, వాటిని నిజమైనవిగా చూపిస్తూ కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో ఫోర్జరీ సంతకాలు, నకిలీ స్టాంపులు వినియోగిస్తున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. సర్వే నంబర్ 257లో సుమారు 132 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జగ్గయ్య చెరువు కాలనీలో 3 వేల మందికి పైగా నివాసం ఉంటున్నారు. ఈ కాలనీలోని పట్టాదారుల్లో సగానికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉండడం విశేషం. ఇలాంటి పరిస్థితుల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వచ్చినప్పటికీ, సంబంధిత అధికారులు నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కాలనీలో జరుగుతున్న అక్రమాలపై ఆధారాలతో, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున ముందుకు వచ్చారు. వందలాది మంది మహిళలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) ద్వారా ఫిర్యాదులు సమర్పించి, నకిలీ పట్టాల మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మరికొందరు తమ ఇళ్లకు అధికారికంగా ఇంటి పన్నులు విధించి, తమ నివాసాలకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ ఫిర్యాదులను జిల్లా యంత్రాంగం సీరియస్గా తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు పిఠాపురం రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కాలనీలో పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్నారు. అసలైన లబ్ధిదారులు ఎవరు, నకిలీ పట్టాల ద్వారా జరిగిన లావాదేవీలు ఎంతవరకు ఉన్నాయనే అంశాలపై పరిశీలన కొనసాగుతోంది. అక్రమాలకు పాల్పడిన వారిపై సమగ్ర విచారణ జరిపి, నకిలీ పట్టాల మాఫియాను వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో అసలైన లబ్ధిదారుల హక్కులను కాపాడుతూ, వారి ఆస్తులకు చట్టబద్ధ రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## చింతూరు బైక్ మెకానిక్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**చింతూరు ఆగస్టు 3 ప్రభాత వార్త.** చింతూరు బైక్ మెకానిక్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా మొహమ్మద్ ఫయాజ్, కార్యదర్శిగా షేక్ సౌకత్, కోశాధికారిగా (ట్రెజరర్) నందిగామ సురేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సామాన్యులకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే పంతం నానాజీ




**కాకినాడ రూరల్, ఆగస్ట్ 3 (ప్రభాతవార్త):** సామాన్య ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ రూరల్ మండలం తూరంగి రైతు బజారులో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ,నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య కుటుంబాలకు అందుబాటు ధరలో రైతు బజార్లలో నాణ్యమైన సన్న బియ్యం, రా రైస్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లాను ఎంపిక చేసి, స్థానిక రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకుంటూ రైతు బజార్లు మరియు రైస్ మిల్లర్ స్టోర్ల ద్వారా బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మధ్యతరగతి, పేద కుటుంబాలకు నాణ్యమైన బియ్యం సరసమైన ధరలకు లభిస్తుందని, కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్లు కదలి ఈశ్వరి, ఎనిమిరెడ్డి మాలకొండయ్య , తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ ఇంచార్జ్ పిల్లి అనంతలక్ష్మి సత్య నారాయణమూర్తి, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,రంబాల వెంకటేశ్వరరావు,పితానితేజా, శాండీ , శిరంగు శ్రీనివాస్, చప్పిడి వెంకటేశ్వరరావు,రైస్ మిల్లర్ల ప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయ్ కుమార్‌కు ఘన వీడ్కోలు



**యానాం, ఆగస్టు 3: (ప్రభాతవార్త)** యానం సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్గా సేవలందిస్తూ తన విధి నిర్వహణలో నిబద్ధతతో అందరి అభిమానాన్ని సంపాదించిన విజయ్ కుమార్ బదిలీ అయిన సందర్భంగా వారికి ఘనంగా వీడ్కోలు పలికి, వారి భవిష్యత్ సేవలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. అదే సందర్భంగా, గతంలో యానంలో సమర్థవంతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందిన శివ కిషోర్ అనంతరం కారైకాల్‌కు బదిలీపై వెళ్లి అక్కడ విశిష్ట సేవలు అందించి, పదోన్నతితో తిరిగి యానం సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్గా బాధ్యతలు స్వీకరించడం హర్షణీయమని పేర్కొన్నారు. వారి అనుభవం, పరిపాలనా దక్షతతో శాఖ మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యానం వర్తక సంఘం తరపున గౌరవ అధ్యక్షులు మాజేటి సత్య భాస్కర్ విజయ్ కుమార్ ఘనంగా వీడ్కోలు పలికి, శివ కిషోర్ హృదయపూర్వక స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## సబ్సిడీ రైస్ కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (ప్రభాత వార్త)** సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం ప్రతి రైతు బజార్ కేంద్రాల నందు తక్కువ ధరలకే స్టీమ్ ఙ రా బియ్యం అందించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం రైతు బజార్ ఆర్టీసీ కాంప్లెక్స్ నందు సబ్సిడీ రైస్ కేంద్రాన్ని శాసనసభ్యులు వనమాడి కొండబాబు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం అందించాలనే ఆశయంతో బహిరంగ మార్కెట్లో రూ.62 ఉన్న స్టీమ్డ్ బియ్యాన్ని కేవలం రూ.52కే, రూ.58 ఉన్న రా బియ్యాన్ని రూ.50కే రైస్ సబ్సిడీ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని, ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి రైస్ కార్డు కుటుంబానికి నెలకు 26 కిలోల వరకు కొనుగోలు అవకాశం ఉన్నదని, ఒకేసారి గరిష్టంగా 10 కిలోలు కొనుగోలు చేయవచ్చని, మూడు దఫాల్లో నెలకు ఒక కార్డు ద్వారా 26 కిలోల వరకు తీసుకునే వెసులుబాటు అందించడం జరిగిందని, నేటి నుండి రైస్ మిల్లర్ అవుట్లెట్ల ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నాణ్యమైన సూపర్ ఫైన్, స్టీమ్ బియ్యం అమ్మకాలు జరపడం జరుగుతుందిని పేర్కొన్నారు. అనంతరం రైతుబజారులో కూరగాయల విక్రయ కేంద్రాలను పరిశీలించి, ధరలు మరియు మార్కెటింగ్ కార్యకలాపాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లలిత రైస్ ఇండస్ట్రీస్ అధినేత మట్టే శ్రీనివాస్, ఎం ఆర్ ఓ జితేంద్ర, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సివిల్ సప్లై డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, బడేటి దేవి, పోలిపల్లి జగన్, వీరంరెడ్డి వెంకటలక్ష్మి శ్రీనివాస్, గంజి గోపి, బత్తుల భవాని, పులపకూర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావం తగ్గింది

### పునరుద్ధరణ చర్యలు వేగవంతం చేయాలి

### క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### చింతూరు డివిజన్ 4 మండలాలలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




**కూనవరం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** వరదల అనంతరం గ్రామాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పునరుద్ధరణ చర్యలు వేగవంతం చేయాలని పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన కూనవరం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం చింతూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరద ప్రభావిత గ్రామాలలో అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సమయోచితంగా స్పందించడం వల్ల నష్ట నివారణ చర్యలు సమర్థవంతంగా అమలు అయ్యాయని అన్నారు. కొత్తగా ఏర్పాటైన పోలవరం జిల్లాలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయడం ప్రశంసనీయమని అన్నారు. ప్రస్తుతం వరద ప్రభావం తగ్గిన నేపథ్యంలో తదుపరి చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో త్రాగునీరు,పారిశుధ్యం, విద్యుత్, రహదారులు, వైద్య సేవలు పునరుద్ధరణకు శాఖల వారిగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. వరదల కారణంగా సెప్టెంబర్ నెల రేషన్ సరుకులు ముందుగానే విడుదల చేయనున్నదని, క్షేత్రస్థాయిలో సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. వరదల అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలను పారిశుద్ధ్యం, ఆరోగ్య భద్రత చర్యలపై గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్ని శాఖల అధికారులకు సూచనలు చేశారు. వరదల అనంతరం మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపించకుండా అన్ని శాఖల అధికారులు చురుగ్గా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఇంటింటి ఆరోగ్య సర్వే చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్, జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఏ ఎస్ పి హేమంత్, నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

**టేకుబాకలో వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ**

గోదావరి వరదల ప్రభావానికి గురైన కూనవరం మండలం టేకుబాక గ్రామంలో బాధిత కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్‌కుమార్, ఐటీడీఏ చింతూరు ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్, చింతూరు ఏఎస్పీ బి. హేమంత్ లు పాల్గొన్నారు. వరద సహాయార్థం ఆయిల్, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, కందిపప్పు, బియ్యం తదితర సరుకులను గ్రామస్థులకు అందజేశారు. బాధిత కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమన్వయ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలం పెంచండి

### తహశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం



**శంఖవరం ఆగస్టు 3 ప్రభాతవార్త** మండల కేంద్రం శంఖవరంలోని అంబేద్కర్ కాలనీలో షెడ్యూల్డు కులాలకు చెందిన స్మశాన వాటిక స్థలంలో ఆక్రమణలను తొలగించి, అదనంగా భూమిని కేటాయించాలని కాలనీ వాసులు, శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు తహశీల్దార్ ఎం సూరిబాబుకు వినతిపత్రం అందించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ లో కాలనీ వాసులతో కలిసి శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు మేకల కృష్ణ, గునపర్తి అపురూప్, బొమ్మిడి చిట్టిబాబు, గుద్దాటి నాగేశ్వరరావు, పగడాల బాబ్జి, కానేటి వెంకటరమణ, బత్తిన తాతాజీ, బొర్రా సత్తిబాబు, రేలంగి వెంకట సత్యనారాయణ పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్డు కులాల స్మశాన వాటికకు ప్రస్తుతం 50సెంట్లు భూమి మాత్రమే ఉండగా, అది కూడా కొంతమేర ఆక్రమణలు పాలుకాగా, అందులోనే పంచాయతీ వారు వాటర్ ట్యాంకు నిర్మాణం చేసారన్నారు. దీనివల్ల స్మశాన వాటికలో నిర్వహించే కార్యక్రమాలకు సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం స్మశాన వాటికలకు కేటాయించే 2ఎకరాల భూమిని కేటాయించాలని, స్మశాన వాటికలో స్నానాలకు బోరును, జిఎల్ఆర్ టాంకును ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ఐదు రోజుల ఐ.ఓ.టి & ఏ.ఐ వర్క్‌షాప్ ప్రారంభం

**గండేపల్లి. ఆగస్టు 3. ప్రభాతవార్త** ఆదిత్య యూనివర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (ఏఐ అండ్ ఎంఎల్) విభాగం ఆధ్వర్యంలో "బిల్డ్ స్మార్ట్ సోలుషన్స్ : ఐ.ఓ.టి ఙ ఏ.ఐ విత్ ఇ ఎస్ పి 32" అనే అంశంపై ఐదు రోజుల ప్రాయోగిక (హ్యాండ్స్-ఆన్) వర్క్‌షాప్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్ ఆగస్టు 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్నారు.వర్క్ షాప్ కు రిసోర్స్ పర్సన్ గా .బాపూజీ కనపర్తి, ఫౌండర్ ఆపిల్ టాన్ ఇన్నోవేషన్ వ్యవహరించనున్నారు. వర్క్‌షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్) డాక్టర్ ఎ. రమేష్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడెమిక్స్) డాక్టర్ ఎస్. రమాశ్రీ, అసోసియేట్ డీన్ స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ ఎం.వి. రాజేష్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి డాక్టర్ కొవ్వూరి ఎన్. భార్గవి పాల్గొని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగాలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ప్రాయోగిక నైపుణ్యాలను సాధించడం ద్వారా భవిష్యత్తులో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు ఆవిష్కరణ త్మక ఆలోచనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ ఐదు రోజుల వర్క్‌షాప్‌లో విద్యార్థులకు ఐవోటీ ప్రాథమిక అంశాల నుంచి ఈఎస్‌పీ32 మైక్రోకంట్రోలర్ వినియోగం, సెన్సార్ల అనుసంధానం, క్లౌడ్ ఆధారిత డేటా కమ్యూనికేషన్, కృత్రిమ మేధస్సు ఆధారిత స్మార్ట్ అప్లికేషన్ల అభివృద్ధి, హ్యాండ్స్-ఆన్ ప్రాజెక్టుల రూపకల్పన వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు.





ఆదిత్య యూనివర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (ఏఐ అండ్ ఎంఎల్) విభాగం ఆధ్వర్యంలో "బిల్డ్ స్మార్ట్ సోలుషన్స్ : ఐ.ఓ.టి ఙ ఏ.ఐ విత్ ఇ ఎస్ పి 32" అనే అంశంపై ఐదు రోజుల ప్రాయోగిక (హ్యాండ్స్-ఆన్) వర్క్‌షాప్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్ ఆగస్టు 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్నారు.వర్క్ షాప్ కు రిసోర్స్ పర్సన్ గా .బాపూజీ కనపర్తి, ఫౌండర్ ఆపిల్ టాన్ ఇన్నోవేషన్ వ్యవహరించనున్నారు. వర్క్‌షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్) డాక్టర్ ఎ. రమేష్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడెమిక్స్) డాక్టర్ ఎస్. రమాశ్రీ, అసోసియేట్ డీన్ స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ ఎం.వి. రాజేష్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి డాక్టర్ కొవ్వూరి ఎన్. భార్గవి పాల్గొని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) మరియు కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగాలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ప్రాయోగిక నైపుణ్యాలను సాధించడం ద్వారా భవిష్యత్తులో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు ఆవిష్కరణ త్మక ఆలోచనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ ఐదు రోజుల వర్క్‌షాప్‌లో విద్యార్థులకు ఐవోటీ ప్రాథమిక అంశాల నుంచి ఈఎస్‌పీ32 మైక్రోకంట్రోలర్ వినియోగం, సెన్సార్ల అనుసంధానం, క్లౌడ్ ఆధారిత డేటా కమ్యూనికేషన్, కృత్రిమ మేధస్సు ఆధారిత స్మార్ట్ అప్లికేషన్ల అభివృద్ధి, హ్యాండ్స్-ఆన్ ప్రాజెక్టుల రూపకల్పన వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు.

ప్రభాత వార్త
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెటవర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంలోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గల వారికి న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది."

అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్, డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు
రాజానగరం, రంగంపేట, రాయవరం, మండపేట, కోరుకొండ, కొవ్వూరు, నిడదవోలు, తాళ్ళపూడి, ఉండ్రాజవరం, నల్లజర్ల, రాజమహేంద్రవరం

ఇంటర్వ్యూలకు ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు.

'వార్త' యూనిట్ కేంద్రం, రాజమహేంద్రవరం
వివరములకు: 9666685998, 8096661682
నెంబర్లను సంప్రదించగలరు

## గొల్లప్రోలులో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల సందడి

**-ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో ప్రత్యేక స్టాల్**



**గొల్లప్రోలు, ఆగస్టు 3,(ప్రభాత వార్త)** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు ప్రజలు ఆసక్తి కనబరిచారు. రసాయన రహితంగా పండించినవి కావడంతో వీటిని కొనుగోలు చేసేందుకు పోటీపడ్డారు. గొల్లప్రోలు ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో సోమవారం రసాయన రహితంగా పండించిన కూరగాయలు, ఆకుకూరలు,బొప్పాయి తదితర ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసి విక్రయాలు జరిపారు. మండల ప్రకృతి వ్యవసాయ విభాగంలో పనిచేస్తున్న కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు (సీఆర్పీలు) ఈ ఉత్పత్తులను సేకరించి తీసుకువచ్చి ప్రజలకు అమ్మకాలు సాగించారు.వీటితో పాటు కర్రీ సత్తు రాగులతో తయారు చేసిన లడ్డూలు, చిరుధాన్యాలు,వివిధ రకాల కూరగాయ విత్తనాలను కూడా ఈ స్టాల్‌లో విక్రయించారు.ప్రకృతి వ్యవసాయ విశిష్టతను,ఆరోగ్యాన్ని వివరించడంతో ప్రజలు వీటిని కొనుగోలు చేయడానికి విపరీతమైన ఆసక్తి చూపారు.స్టాల్ ఏర్పాటు చేసిన కొద్దిసేపటికే ఉత్పత్తులన్నీ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ప్రధానంగా మండలంలోని చేబ్రోలు, దుర్గాడ గ్రామాలకు చెందిన పలువురు ఆసక్తి గల రైతులు గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా సాగు చేస్తున్నారు.వీరంతా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో స్టాల్స్ ఏర్పాటు చేస్తూ, ప్రజలకు రసాయన రహిత ఆహారంపై అవగాహన కల్పిస్తున్నారు. గొల్లప్రోలు డిప్యూటీ తహసిల్దార్ సౌజన్య,ఇతర రెవెన్యూ ఉద్యోగులు కూడా ఈ ప్రకృతి ఉత్పత్తులను కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్స్ ఎం.దివ్యబాబు,ఎం.రాజకుమార్, ఓ.శ్రీను,జి.శివచక్రం,జి.రాంబాబు,పి. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## తక్కువ ధరకే సన్న బియ్యం పథకం



**కె.గంగవరం,ఆగస్టు 3, (ప్రభాతవార్త):** తక్కువ ధరకే సన్న బియ్యం కార్యక్రమాన్ని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, ఎమ్మార్వో జగదీష్, మండలటిడిపి అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, టిడిపి సీనియర్ నాయకులు వప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో నిర్వహించగా, తెల్ల రేషన్ కార్డు గల వారు వారికిచ్చే ఐదు కేజీల బియ్యం సరిపోక అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేస్తున్నారని ఇది గమనించిన ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న అర్హులకి కేజీ 62 రూపాయలు విలువగల సన్నబియ్యం కేవలం 52 రూపాయలకు చొప్పున 10 కిలోలు రూ 520 చొప్పున అందించనున్నట్లు స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్,ఎమ్మార్వో జగదీష్ తెలిపారు . ఈ పథకం ద్వారా దిగువ మధ్యతరగతి కుటుంబాలకు సన్న బియ్యం తినాలనే కోరిక నెరవేరుతుందని వప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధిలోకి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నట్లు రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి గంగవరం సౌభాగ్య లక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యాజమాన్యం సలాది వెంకన్న బ్రదర్స్, అల్లూరి దొరబాబు, వి గంగరాజు, నియోజకవర్గ కూటమి నాయకులు స్థానిక అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సమాజంలో ఎవ్వరూ నిరాదరణకు గురికాకూడదు...

**ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ... ఎమ్మెల్యే బండారు .**



**ఆత్రేయపురం, ఆగస్టు 03 (ప్రభాత వార్త)** సమాజంలో ఎవ్వరూ నిరాదరణకు గురికాకూడదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. లొల్ల భవిత కేంద్రంలో పాఠశాల విద్యాశాఖ,సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. విద్యార్థులకు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ వనరుల అంటే సమాజంలో సమానంగా ఉన్న అందరిని సమానంగా చూసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందులో భాగంగా విద్య, వైద్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. విద్యావంతమైన సమాజం రూపొందితే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రత్యేక ప్రతిభావంతుల ఆదుకోవాలనే ఉద్దేశ్యంలో భాగంగానే ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన వస్తువులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. భవిత పాఠశాలల ద్వారా ప్రత్యేక ప్రతిభావంతులకు సైతం మిగిలిన వారితో సమానంగా చదువుకు తీసుకెళ్లాలనే దృక్పథంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వారికున్న ఇబ్బందులను అధిగమించేలా ప్రభుత్వం తోడ్పాటు, సహకారం అందిస్తుందన్నారు. తొమ్మిది టీ ఎల్ ఎం కిట్స్, మూడు హియరింగ్ హెడ్స్, సీపీ చైర్, చక్రాల చైర్ అందించడం జరిగిందన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలు చదువుకునేందుకు అన్ని విధాలా సహకరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కునసాపుడి రామకృష్ణంరాజు, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు,వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెత్సా అనిల్ కుమార్, మాజీ సర్పంచ్,నాయకులు జగన్నాథం,ముప్పాళ్ళ భాస్కరరావు,పాలింగి రవిచంద్ర పాల్గొన్నారు.

## రైతు బజార్లలో తక్కువ ధరకే
# క్వాలిటీ బియ్యం విక్రయాలు

**ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, ఆగస్టు 03 (ప్రభాతవార్త) :** పెరుగుతున్న బియ్యం ధరలతో సామాన్యులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. కొత్తపేట, రావులపాలెం రైతు బజార్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను సోమవారం ఆయన ఏపీ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి, ఆర్డీవో జీవీవీ సత్యనారాయణ తదితరులతో కలసి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 150 రైతు బజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరలకు బియ్యం విక్రయిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్‌లో రూ.62 ఉన్న బీపీటీ సూపర్ ఫైన్ బియ్యాన్ని రూ.52కే, బీపీటీ రా బియ్యాన్ని రూ.50కే అందిస్తున్నామని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందుబాటు ధరలో అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలో 'మీ మార్ట్' కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి నిత్యావసర సరుకులను తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.ఎం. మున్నెశ్వరరావు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, గుత్తుల పట్టాభిరామారావు, మైగాపుల గురవయ్య నాయుడు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరగాలి: సీఐ గజేంద్ర కుమార్



**అడ్డతీగల, ఆగస్టు 03, ప్రభాతవార్త** విద్యార్థులు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అడ్డతీగల సీఐ గజేంద్ర కుమార్, ఎస్ఐ వినోద్ కుమార్ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సైబర్ మోసాల నివారణ, పోక్సో చట్టం, మహిళల భద్రత, గంజాయి వంటి మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 9 నుండి మౌంట్ అబూలో జాతీయ మీడియా సదస్సు



**రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 3 (ప్రభాతవార్త)** రాజస్థాన్ లోని మౌంట్ అబూలో సెప్టెంబర్ 9 నుండి 13వ తేదీ వరకు జాతీయ మీడియా సదస్సు నిర్వహిస్తున్నట్లు బికె చిరంజీవి చెప్పారు. స్థానిక గణేష్ చౌక్ లోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డీకే రాజేంద్రప్రసాద్ తో కలిసి ఆయన మాట్లాడారు. బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో మౌంట్ అబూలో పలు రకాల ధ్యాన నేర్పించడంతో పాటు వివిధ ప్రాజెక్టులు కార్యక్రమాల అమలు చేస్తున్నారని తెలిపారు. నామమాత్రపు ఖర్చులతో ఉచిత భోజన వసతి సౌకర్యం ఉంటుందని ఈనెల 10వ తేదీలోపు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం వివరాలు పంపించాలని ఆయన సూచించారు .రాను పోను రైలు ఖర్చులు అక్కడ భోజనం వసతి సౌకర్యాలు సైట్ సీయింగ్ అన్నీ కలిపి ఒక్కొక్కరికి ట్రూ 7000 రూపాయలు అవుతుందని అన్నారు. ముందుగా గుర్తింపు కార్డులు ఆధార్ కార్డుల జిరాక్స్ మెయిల్ అడ్రస్ లు ఇస్తే మౌంట్ అబూలో రిజిస్ట్రేషన్ అవుతుందని తెలిపారు. ఐదు రోజుల సదస్సులో మీడియా ఆధ్యాత్మిక విలువల ఆధారిత జర్నలిజం పాజిటివ్ రిపోర్టింగ్ డిజిటల్ యుగములో బాధ్యతాయుతమైన మీడియా సమాజ నిర్మాణంలో మీడియా పాత్ర వంటి అంశాలను చర్చిస్తారని ఆయన తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించి అద్భుతంగా ఉందని ప్రశంసించారని తిరుమలలో కూడా అమలు చేశారని ఆయన తెలిపారు. నిత్యం ఏవో సదస్సు జరుగుతూనే ఉంటాయని అందులో భాగంగా జరిగే మీడియా సంస్థను పరమాత్మ ఆహ్వానముగా స్వీకరించి తప్పకుండా పాల్గొనాలని ఆయన కోరారు.

## ప్రజాహితం కోసం మరో పథకం..

**తగ్గింపు ధరలకు బియ్యం విక్రయాల కేంద్రం ఏర్పాటు..**



**అంబాజీపేట, ఆగస్టు 3, (ప్రభాతవార్త ):** పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలని, తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యం కొనుగోలు చేసే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించడం ప్రజాహిత సంకల్పానికి నిదర్శనమని వివిద కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బొంతు గంగాధరరావు,శిరిగినీడి వెంకటేశ్వరరావు,మట్టపర్తి భారతిలు అన్నారు.అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ బి.చినబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తక్కువ ధరల బియ్యం విక్రయ కేంద్రాన్ని సోమవారం వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం విక్రయించడం పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. ఎమ్మెన్‌ఓ ఎన్.భారతి, తహసిల్దార్ చినబాబులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ల ఆదేశాల మేరకు పేద, మధ్యతరగతి కుటుంబాలకు లబ్ధి చేకూరేలా రైస్ మిల్లు ద్వారా అవుట్లెట్లు ఏర్పాటు చేసి తక్కువ ధరలకే బియ్యంను విక్రయిస్తున్నామన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో రూ.62లు ధర ఉండే స్టీమ్ బియ్యంను 52 రూపాయలకు,రూ.58లు ఉండే రా బియ్యంను రూ. 50లకే విక్రయిస్తున్నామన్నారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్ ముక్కామల వారిచే అవుట్లెట్ ఏర్పాటు చేసి బియ్యం విక్రయిస్తున్నామని తెలిపారు. ప్రతి రేషన్ కార్డుకు నెలకి 10 కేజీలు చొప్పున విక్రయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,టిడిపి, జనసేన, బిజెపి మండల శాఖ అధ్యక్షులు గూడాల ఫణి, దొమ్మేటి సాయి కృష్ణ, కురసా అంజిబాబు, నాయకులు గణపతి వీర రాఘవులు, రవణం రాము, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ,నాగాబత్తుల వెంకట సుబ్బారావు,సుంకర బాలాజీ,మంద రాజేష్, అరిగెల బలరామ్మూర్తి, దొమ్మేటి శ్యామ్, పత్తి దత్తుడు, నేదునూరి రాజ్ కుమార్, కత్తుల బాబులు, సత్తాల కొండలరావు,కొప్పినీడి ఈశ్వరరావు, బొరుసు రాజా, పొట్టపోతు నాగు,సాయి,వంగా చిన్న, నెల్లి చిన వెంకటేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ సిహెచ్. వెంకటేశ్వరరావు, ఆర్.ఐ కె.ఏడుకొండలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## మాటల్లో కాదు - చేతల్లో సంక్షేమం

**ఎమ్మెల్యే చిన్న రాజప్ప, డిసిసిబి చైర్మన్ బాబు**




**పెద్దాపురం ఆగస్టు 03 (ప్రభాత వార్త )** మాటల్లో కాదు చేతల్లో సమక్షం అనే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం సరఫరా అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు కోరారు. పెద్దాపురం రైతు బజార్‌లో సోమవారం తక్కువ ధరకే బియ్యం విక్రయాల కౌంటర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఆర్థిక ఉపశమనం కలిగిస్తూ, బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరలకే బియ్యం అందించే ప్రత్యేక కౌంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 115 రైతు బజార్ల బియ్యం కౌంటర్లు మరియు 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక పాయింట్ల ద్వారా ఈ విక్రయాలు కొనసాగుతున్నాయన్నారు. ఆగస్టు ఒకటవ తేదీ నుండి రైస్ మిల్లర్ల సౌజన్యంతో రైతు బజార్లు మరియు రైస్ మిల్లుల అవుట్‌లెట్ స్టోర్లలో తగ్గించిన ధరలకే నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగా బహిరంగ మార్కెట్‌లో రూ 62.00 ఉన్న స్టీమ్ బియ్యం (బి.పి.టి.) ను ప్రత్యేక కౌంటర్లలో రూ 52.00లకే విక్రయించడం జరుగుతుందన్నారు. అలాగే బహిరంగ మార్కెట్‌లో రూ58.00 ఉన్న రా బియ్యం (బి.పి.టి.) ను రూ 50.00లకే విక్రయిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిన్న రాజప్ప, బాబు కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, సివిల్ సప్లై.డైరెక్టర్ తుమ్మల పద్మజ, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె మంగలక్ష్మి రామారావు వైస్ చైర్మన్ చంద్రశేఖర్, ఆరిఫ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అమరావతి ఛాంపియన్ నియోజకవర్గ స్థాయి ఎంపికలు

**అడ్డతీగల,ఆగస్టు 03, ప్రభాతవార్త** అడ్డతీగల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గిరిజన సంక్షేమ, గురుకుల,కస్తూర్బా, మోడల్ స్కూల్స్‌తో పాటు అన్ని విద్యాసంస్థలకు చెందిన అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడ్డతీగల మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి. మల్లేశ్వరావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'అమరావతి ఛాంపియన్' కార్యక్రమం యువ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలను కల్పిస్తుందని ఆయన తెలిపారు.అండర్-17,అండర్-23 విభాగాలకు చెందిన బాలురు, బాలికలు నిర్వాహకులు అందించిన క్యూఆర్ కోడ్ ద్వారా తప్పనిసరిగా ముందస్తు నమోదు చేసుకుని, ఈ నెల 4వ తేదీన రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి ఎంపికలకు హాజరుకావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులకు తదుపరి దశల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.క్రీడలపై ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభను నిరూపించుకోవాలని, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రోత్సహించి పెద్ద సంఖ్యలో ఎంపికలకు పంపించాలని బి. మల్లేశ్వరావు విజ్ఞప్తి చేశారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలో పోలీసుల మెరుపుదాడి

**ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు**
**రూ.5,200 నగదు స్వాధీనం ఎస్సై పవన్ కుమార్**



**గోకవరం ఆగస్టు 3 ప్రభాత వార్త** గోకవరం శివారు దేవీపట్నం ఆర్ అండ్ ఆర్ కాలనీలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి సోమవారం మెరుపుదాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.5,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ, పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, తమ పరిసరాల్లో ఎక్కడైనా పేకాట, జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## బాలిక పట్ల అసభ్య ప్రవర్తన ఆరోపణలు

**పాఠశాల కో-ఆప్టెడ్ సభ్యుడిపై పిర్యాదు**



**రావులపాలెం, ఆగస్ట్ 03 (ప్రభాతవార్త)** : రావులపాలెం చిర్ల సోమసుందర్ రెడ్డి నగర్ (కొత్తకాలనీ)లోని ఎం.పి.పి.ఎస్. ఇంగ్లీష్ మీడియం ఫౌండేషన్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న బాలిక పట్ల పాఠశాల కో-ఆప్టెడ్ సభ్యుడు షేక్ రహ్మతుల్లా షరీఫ్ అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న రావులపాలెం అర్బన్ సీఐ జి. రమేష్ బాబు, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరాజు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. బాలిక, కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. తల్లి, పాప మేనమామ లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. విచారణ పూర్తయిన అనంతరం వాస్తవాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## కిర్రాబు కాలనీలో తల్లి పాలు వారోత్సవాలు



**రాజవొమ్మంగి, అగస్టు 03, ప్రభాత వార్త** రాజవొమ్మంగి మండలం కిర్రాబు కాలనీ అంగన్వాడీ కేంద్రం వద్ద వర్కర్ సత్యవేణి అధ్యక్షతన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఏ. ఎన్. యం. నూకాలమ్మ తల్లి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే మురిపాలు బిడ్డకు పట్టిస్తే ఆపాలలో రోగ నిరోధక శక్తి ఉంటుందని అన్నారు. ఆరు నెలలు వరకూ తల్లి పాలను పట్టించాలని అన్నారు. శిశువుకి పాలు పట్టే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లులకు అవగాహనను కల్పించారు. శిశువుకి పాలు ఇవ్వడం వల్ల తల్లికి ఏవిధమైన వ్యాదులు రావని అన్నారు. పోషక విలువలు గల ఆహారాన్ని తల్లులు క్రమం తప్పకుండా తీసుకోవాలని అన్నారు. రెండేళ్ల వరకూ చక్కెర అలవాటు చేయరాదని అన్నారు..ఈకార్యక్రమంలో ఏ. ఎన్. యం. నూకాలమ్మ, అంగన్వాడీ వర్కర్స్ వరలక్ష్మి, పూర్ణమ్మ, సత్యవేణి, ఆశ వర్కర్స్ శాంతకుమారి, కొండమ్మ, 15 మంది తల్లులు, చిన్నారులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రహదారుల పై ఆక్రమణలు తొలగించాలి

**పీజీఆర్ఎస్ లో నవనాసి విష్ణు ఫిర్యాదు**




**గోకవరం ఆగష్టు 3 ప్రభాత వార్త** గోకవరం మండల పరిధిలోని ఆర్ అండ్ బీ రహదారులను పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, రహదారులపై జరిగిన ఆక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి తూర్పుగోదావరి జిల్లా జనరల్ సెక్రటరీ నవనాసి విష్ణు సంబంధిత అధికారులకు పీజీఆర్ఎస్ ద్వారా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని రంపయర్రంపాలెం, తంటికొండ, పెంటపల్లి, మల్లిసాల గ్రామాల మీదుగా వెళ్లే ఆర్ అండ్ బీ రహదారులపై అనేక చోట్ల అక్రమ ఆక్రమణలు జరిగినట్లు తెలిపారు. కొంతమంది రహదారి స్థలాలను ఆక్రమించి ఇళ్లు, దుకాణాలు నిర్మించడం వల్ల బస్సులు, ఇతర భారీ వాహనాలు, అలాగే అంబులెన్స్, అగ్నిమాపక వంటి అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. దీంతో ప్రజలు ప్రతిరోజూ రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఇప్పటికే ఆర్ అండ్ బీ శాఖ అధికారి బీమారావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు నవనాసి విష్ణు తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే రహదారులను సమగ్రంగా సర్వే చేసి, ఆక్రమణలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుని వాటిని తొలగించాలని, ప్రభుత్వం ఈ అంశంపై వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు అలాగే రహదారులు ఆక్రమణల నుంచి విముక్తి పొంది, ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## బాలాజీ బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్ వారి తగ్గింపు ధరలతో బియ్యం విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ :



**జగ్గంపేట ఆగస్టు3 (ప్రభాతవార్త )** ప్రజల మేలు కోసమే కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. పెరిగిన బియ్యం ధరలతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కోకుండా పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ ముఖ్యమంత్రికి నివేదించడం ఆయన వెంటనే సఫలీకృతం చేసి ఆగస్టు ఒకటో తేదీ నుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రైతుబజార్లు, రైస్ మిల్ వారి ఔట్లెట్ల స్టోర్ల లోను ఏర్పాటు చేసి బయట మార్కెట్ కన్నా ధర తగ్గించి బియ్యం అమ్మకాలు చేపట్టిందన్నారు. సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, బాలాజీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత కొత్త బైరవకృష్ణ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్ ఏర్పాటుచేసిన సన్న బియ్యం అమ్మకం కేంద్రాన్ని టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సహకారంతో ఒకేసారి 150 రైతు బజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బియ్యాన్ని తక్కువ ధరకే విక్రయించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కిలో రూ.65కు విక్రయిస్తుండగా.. ప్రభుత్వ విక్రయ కేంద్రాల్లో అదే బియ్యాన్ని రూ.52కే అందిస్తారని, బీపీటీ రా బియ్యాన్ని అంటే పచ్చిబియ్యాన్ని రూ.58 నుంచి ఎనిమిది రూపాయలు తగ్గించి 50 రూపాయలకే విక్రయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, కొత్త హరికిషన్, కొత్త నిఖిల్, దాసరి సీతారామకృష్ణ,వేములకొండ జోగారావు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ముండ్రు ఎర్రబాబు, కొత్త రాము, గల్లా శ్రీను, ఎమ్మార్వో రమేష్, ఆర్ ఐ మంగపతి నాయుడు, సెక్రటరీ శివ తదితరులు పాల్గొన్నారు

## అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసి ప్రాణం కాపాడిన కాళ్ల వెంకటరావు



**గోకవరం ఆగష్టు 3 ప్రభాత వార్త** కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాయల సత్యవతికి కంటి ఆపరేషన్ సందర్భంగా సోమవారం అత్యవసరంగా దీం రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే గోకవరం మండలం రంపయర్రంపాలెం మహాత్మా బ్లడ్ డోనార్స్ సభ్యుడు కాళ్ల వెంకటరావు స్పందించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారని గంట తేజ తెలిపారు. గోకవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తేజ మాట్లాడుతూ ఇప్పటివరకు వెంకటరావు దాదాపు 10 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు తన వంతు సేవ అందించడం అభినందనీయం అన్నారు. రంపయర్రంపాలెం మహాత్మా బ్లడ్ డోనార్స్ తరఫున వెంకటరావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ఆయన ఎల్లప్పుడూ ముందుండాలని, భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని గంట తేజ అన్నారు

## తల్లిపాల వారోత్సవాలపై కరపత్రం ఆవిష్కరణ...



**ఆత్రేయపురం, ఆగస్టు 03,(ప్రభాత వార్త)** తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను తెలియజేయడంపై అవగాహన కరపత్రాన్ని ఎంపిడిఓ పి.వి.ఆర్.కె.రాజు ఆవిష్కరించారు.ఆగస్టు 1తేది నుండి నుండి 7, తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు సందర్భముగా సోమవారం మండల పరిధిలో వసంతవాడ గ్రామ పంచాయితీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రం నెం.145 (కాలనీ)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ,పి.వి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు తొలి సంపూర్ణ ఆహారమని, పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు వివిధ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని వివరించారు. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం తగిన పరిపూరక ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం వరకు తల్లిపాలు అందించడం వల్ల తల్లి, శిశువు ఇద్దరి ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్, వై.అరుంధతి, అంగన్ వాడీ టీచర్లు. ఎన్.మనకమ్మ, , పి.సాయి లక్ష్మి, జె.సుబ్బలక్ష్మి, పి.నిరోషా, ఆర్.భవాని, ఎ.ఎన్.యం. ఆశా వర్కర్లు, యం.ఎల్.హెచ్.పి.లు పాల్గొన్నారు.

## నగరాన్ని ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి

**మాజీ ఎంపీ భరత్ రామ్**



**రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 3 (ప్రభాతవార్త).** కూటమి ప్రభుత్వం రివర్ ఫ్రంట్ పేరుతో సుందరీకరణ చేపట్టి నగరాన్ని పూర్తిగా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులు కళ్ళు ఎదురుగా కనిపిస్తున్నాయని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన వైసిపి నాయకులతో కలిసి స్థానిక మార్కండేయ ఆలయ సమీపంలో నిర్మాణంలో ఉన్న రివర్ ఫ్రంట్ పనులను పరిశీలించారు. గోదావరి బండ రోడ్డు కుంగిపోకుండా ఉండేందుకు వేసిన ఇసుక బస్తాలను చూసి అధికారులు ప్రజాప్రతినిధులు పై మండిపడ్డారు. గోదావరి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయిలో ఉందని ఒకేసారి 20 నుంచి 25 లక్షల క్యూసెక్కుల వరద నీరు ధవలేశ్వరం నుంచి కిందకు విడుదల చేసిన రోజులు ఉన్నాయన్నారు ఇంకా వరద ఉధృతి పెరిగితే ఇక్కడ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గోదావరి గట్టు రోడ్డు గుల్లగా మారి కూలిపోతే ఎదురయ్యే పరిస్థితులకు ఎవరు బాధ్యత వహిస్తారని మీ నిర్లక్ష్యానికి కారకులపై క్రిమినల్ కేసులు పెట్టకపోతే తాము హైకోర్టు ఆశ్రయించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఇరిగేషన్ అధికారుల సలహాలు సూచనలు నిబంధనలు పాటిస్తూ పనులు చేయాల్సిన అధికారులు ఈ విధంగా వ్యవహరించడం దారుణం అన్నారు. కంబాల చెరువు పార్క్ లో పంపింగ్ నిర్మాణం చేశామని దాని ద్వారా వర్షపు నీటిని ఏబీ నాగేశ్వరరావు పార్కులోకి పంపేందుకు వీలున్న అధికారులు అనాలోచితంగా వ్యవహరిస్తూ నగరమంతా మునిగిపోయేలా చేస్తున్నారని విమర్శించారు. రైల్వే స్టేషన్ రోడ్డు పరిస్థితి మరి దారుణంగా ఉందని చిన్న వర్షం వస్తే ముంపుకు గురవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించుకుని అక్రమంగా అరెస్టులు దాడులు చేస్తున్నరని ధ్వజమెత్తారు. ఈయన వెంట బీసీ జేఏసీ ఉభయ రాష్ట్రాల చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు వార్డ్ ఇన్చార్జిలు వివిధ విభాగాల రాష్ట్ర జిల్లా సిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కస్తూర్బా ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం



**సీతానగరం, ఆగస్టు 03, (ప్రభాతవార్త) :** సీతానగరంలోని కస్తూర్బా ఆశ్రమంలో సోమవారం రామకృష్ణ మిషన్, వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రిల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ సత్యం రమేష్ బాబు, సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందించారు. అదేవిధంగా, పరీక్షల అనంతరం పదిహేను మందిని కాటరాక్ట్ ఆపరేషన్ నిమిత్తం వేమగిరి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల, వై.వెంకటనారాయణ, కె.శ్రీనివాస్, ఎన్.చంటిబాబు పాల్గొన్నారు.

## గోపవరంలో పశు వైద్య సేవలు పునరుద్ధరించాలి

**జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు: సాలివేణు**



**గోపాలపురం, ఆగస్టు 3 (ప్రభాతవార్త ):** గోపవరం గ్రామంలో పశు వైద్య సేవలను పునరుద్ధరించాలని నిరుప యోగంగా ఉన్న భవనాలను అందుబాటులోకి తీసుకువచ్చి శాశ్వత ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని జిల్లా వై యస్ ఆర్ సి పి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలు బలోపేతం చేయాలని, నిరుపయోగంగా ఉన్న పశువైద్యశాలలను వెంటనే మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకువచ్చి పాడి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని సాలివేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా గోపవరంలో అంతుచిక్కని వ్యాధితో గేదెలు మృతి చెందాయని , పశు వైద్యశాల ఉండి కూడా సకాలంలో వైద్యం అందక రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. పశువైద్యశాలల్లో వైద్యులు లేకపోవడం, భవనాలు శిథిలావస్థకు చేరుకోవడం వల్ల పశుసంవర్ధక రంగం ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. రైతులు, పాడి రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించాలని కోరారు. గోపవరం గ్రామంలో ఉన్న పశువైద్యశాల భవనాన్ని వెంటనే మరమ్మతులు చేయించి, పరిసరాల్లోని పిచ్చిమొక్కలను తొలగించి, శాశ్వత పశువైద్యాధికారిని నియమించి రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వ్యవసాయ, పశుసంవర్ధక రంగాలకు ప్రాధాన్యం ఇచ్చే చర్యలు చేపట్టాలని సాలి వేణు కోరారు.

## పశువులకు లంపీ స్కిన్ వ్యాక్సిన్ కార్యక్రమం

**డా. సి. హెచ్. తరుణ్ కుమార్**



**రాజవొమ్మంగి, అగస్టు 03, ప్రభాతవార్త** రాజవొమ్మంగి మండలంలో గల 9,600 తెల్ల జాతి పశువులకు లంపీస్కిన్ వ్యాధి రాకుండా గ్రామాల్లో ముందస్తుగా ఎల్. ఎస్. డి. వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ప్రారంభమయిందని రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా. తరుణ్ కుమార్ తెలిపారు. పశువులు లంపీ స్కిన్ వ్యాధికి గురైతే చర్మం బొబ్బలు వచ్చి మేత మేయడం తగ్గిస్తాయని అన్నారు. ప్రతీ రైతు వారి తెల్ల జాతి పశువులకు వ్యాక్సిన్ ను తప్పనిసరిగా వేయించాలని అన్నారు. సచివాలయ పశు వైద్య సహాయకులను రైతులు సంప్రదించాలన్నారు.

మరిన్ని వార్తలు 6లో

## మాటల్లో కాదు- చేతల్లో సంక్షేమం

### సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్



పిఠాపురం, ఆగస్టు 3 (ప్రభాతవార్త) పేద ప్రజల సంక్షేమం మాటల్లో కాదు, కూటమి ప్రభుత్వం చేతల్లో చేసి చూపెడు తోందని సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్ పేర్కొన్నారు. రైతు బజారు, రైస్ మిల్లులబిల్డ్ స్టోర్లలో తగ్గింపు ధరలకు బియ్యం విక్రయాలను సోమవారం పిఠాపురం మండలం ఎఫ్ కె పాలెం గ్రామంలో వెంకటేశ్వర రైస్ మిల్ పాయింట్లో డి సి సి బి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓ దూరి కిషోర్ లతో కలసి ఆయన ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రా రైస్ రూ 50, స్టీమ్ రైస్ రూ. 52 రూపాయలకే సరఫరా కట్టు 26 కేజీలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు కిషోర్ మాట్లాడుతూ సరసమైన ధరలకే నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే ఉద్దేశం తో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఎనిమిరెడ్డి మాల కొండయ్య, కడలి ఈశ్వరి,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపల్లి తిరుపతిరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్,రాపూరు మండల పార్టీ ఇంచార్జ్ జగదీష్ పిఠాపురం పట్టణ పార్టీ అధ్యక్షురాలు వరలక్ష్మి, పెంకె జగదీష్ గంజి గోవిందరాజులు,అడపా శివరామకృష్ణ,కొండపల్లి శివ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా అండగా నిలిచేందుకే సన్న బియ్యం..తహశీల్దార్



మామిడికుదురు.ఆగస్టు 03(ప్రభాతవార్త) ప్రభుత్వం ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకే తక్కువ ధరకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని మామిడికుదురు తహశీల్దార్ సీఎస్ రాజు పేర్కొన్నారు.మండల రెవిన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సన్నబియ్యం విక్రయాలను ఆయన సోమవారం ప్రారంభించారు.సామాన్య ప్రజలకు అధిక ధరకు బియ్యం కొనుగోలు చేయడం భారంగా మారిందని,ఈ సమస్య నుంచి ప్రజలను గట్టెక్కించేందుకు తక్కువ ధరకు సన్నబియ్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శరణ్య,ఆర్ఐ ఇబ్రహీం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దు...ఎస్ఐ



మామిడికుదురు.ఆగస్టు 03(ప్రభాతవార్త) యువకులు డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలని నగరం ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ సూచించారు. సోమవారం ఆయన మగటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రత,శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం దరువుపై దృష్టి సారించాలని తెలిపారు. గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థినిలు తమకు ఏసమస్య వచ్చినా తల్లి దండ్రుల దృష్టికి తీసుకు వెళ్లాలన్నారు.

## వైకాపా నీలపల్లి గ్రామ కమిటీ కన్వీనర్ గా కట్టా దుర్గారావు.



తాళ్లరేవు ఆగస్టు 3 (ప్రభాతవార్త): తాళ్లరేవు మండలం నీలపల్లి వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ కన్వీనర్ గా కట్టా దుర్గారావు నియమితులయ్యారు. పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఆదేశాల మేరకు దుర్గారావు గ్రామ కమిటీ కన్వీనర్ గా నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవింద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా దుర్గారావును దుశాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. పార్టీ నాయకులు ముద్దన వెంకట శివరాం ప్రసాద్, కొప్పిశెట్టి లోకేష్, కామాడి భైరవమూర్తి, బొంతు మోహన్, కట్టా దుర్గారావు, కొల్లు శ్రీను, సంగాడి శ్రీనివాసు, రెడ్డి నాగేశ్వరరావు, పేర్ని ఆదినారాయణమూర్తి, పలివెల కొండ, పుట్టి కన్న, నేల శ్రీనివాస్, మల్లాడి రాము, దడాల పెదరాముడు, రాయుడు రాజు, దడాల బాలయోగి, మేడిశెట్టి దుర్గారావు, దొమ్మేటి వెంకటరత్నం, కడలి శివకుమార్, మందపాటి సురేష్, గంజా శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీను, అర్థాని సాయి, సలాది నరసింహమూర్తి, అర్థాని మణికుమార్ తదితరులు దుర్గారావును అభినందించారు.

## మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్యాయత్నం ..



అంబాజీపేట ఆగస్టు 3, (ప్రభాతవార్త): కాపురంలో వచ్చిన ఇబ్బందులను పరిష్కరించమని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడంలేదని మనస్తాపం చెందిన ఓ వ్యక్తి సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఇసుకపూడి గ్రామానికి చెందిన చింతపల్లి దుర్గారావుకు మాచవరం పంచాయితీ పరిధిలోని పోతాయిలంకకు చెందిన సునీతతో 14 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు.వీరి దాంపత్యం కొంత కాలం కొనసాగినా ఉపాధి నిమిత్తం సునీత గల్ఫ్ దేశం వెళ్ళింది. దుర్గారావు భార్య సునీత ఇటీవల స్వగ్రామం వచ్చింది. అప్పటినుంచి భర్తను కాపురానికి పంపించాలని, ఇరువురు పిల్లలను తాను ఒక్కడినే చూసుకుంటున్నానని అత్తవారికి మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో భార్యను ఆశ్రయించాడు. స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోవడంలేదని మనస్తాపం చెంది సోమవారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్కు వచ్చి ఎదుట చేతి మనికట్టు వద్ద కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో పోలీసులు గమనించి దుర్గారావు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి,ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య చికిత్స చేయించుకుని తన బంధువులతో కలిసి మరల పోలీస్ స్టేషన్కు వచ్చాడు. దీనిపై ఎస్సై షేక్ శు భాని వివరణ కోరగా దుర్గారావు తన భార్యను కాపురానికి పంపించాలని ఫిర్యాదు చేశాడని, ఆ ఫిర్యాదు ఆధారంగా దుర్గారావు, అతని భార్య సునీతల కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు.

## వరద పరిస్థితులపై ఎమ్మెల్యే దేవ పరిశీలన...



సఖినేటిపల్లి జూలై 3, ప్రభాత వార్త: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అప్పనరామున్ని లంక గ్రామంలో నెలకొన్న వరద పరిస్థితులను సంబంధిత ప్రభుత్వ అధికారులతో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఎస్పీ కూటమి నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైనా పునరావాస కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే దేవ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎస్పీ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మన్యం ప్రజల గుండెల్లో దివంగత నేత సున్నం రాజయ్య చిరస్మరణీయుడు : వ్యా.కా.స రాష్ట్ర కార్యదర్శి వి.వి వెంకటేశ్వర్లు



వి.ఆర్.పురం,ఆగస్టు3,ప్రభాతవార్త మన్యం ప్రజల గుండెల్లో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే దివంగత నేత సున్నం.రాజయ్య చిరస్మరణీయుడని, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని సున్నంవారిగూడెం గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్ అధ్యక్షతన సున్నం.రాజయ్య 6.వర్ధంతి సభ జరిగింది. తొలుత గ్రామంలోని స్థూపం వద్ద సిపిఎం సీనియర్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు సున్నం.రాజాలు రాజయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇదే సందర్భంగా ఎంపిపి కారం.లక్ష్మి స్థూపం వద్ద సిపిఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వ్యా.కా.స రాష్ట్ర కార్యదర్శి వి.వి వెంకటేశ్వర్లు మాట్లాడారు. తన మూడు పర్యాయాల పదవి కాలంలో రాజయ్య నియోజక వర్గంలో అభివృద్ధికి బాటలు వేశారన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు అనుభవిస్తున్న రహదారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర మౌలిక వసతులు సున్నం.రాజయ్య తన పోరాటాల ఫలితంగా మనకు అందించిన అభివృద్ధి ఫలాలని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన.కిరణ్ మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఇళ్లు, వ్యవసాయ భూములు కోల్పోతున్న నిర్వాసితుల కోసం రాజయ్య పాలక ప్రభుత్వాలకు ఎదురొడ్డి పోరాడారన్నారు. వారి పోరాట స్ఫూర్తి పార్టీ శ్రేణులు పనికి పుచ్చుకోవాలన్నారు. యుపిఎ ప్రభుత్వం హయాంలో అటవీ హక్కుల చట్టాన్ని సాధించి గిరిజనుల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సోయం.చిన్నబాబు, మేకల.నాగేశ్వరరావు, మడకం.నాగమణి, కూనవరం మండల కార్యదర్శి బాబు బుర్రయ్య, ఎటపాక మండల కార్యదర్శి కాకా.అర్జున్ , వి.ఆర్.పురం మండల నాయకులు పంకు.సత్తిబాబు కారం.సుందరయ్య, పెద్దమట్టపల్లి ఎంపిటిసి, గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనెం.ప్రతీప్ కుమార్, సోడెం.రాజు, కారం.సత్తిబాబు, వద్దాడి.రమేష్, వీరయ్య,తాతబాబు, తుర్రం.బాబురావు, విశ్వాల.రామారావు, జల్లి.సత్యనారాయణ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు సోడి.నాగేశ్వరరావు, సూనె.రామకృష్ణ, మాజీ కో. ఆప్షన్ సభ్యులు ఎస్.కె.ఇబ్రహీం, ప్రజానాట్య మండలి కళాకారులు సిహెచ్.సుబ్బారావు, పులి.బుజ్జి, అచ్చుతరావు, రాజయ్య మాతృమూర్తి కన్నమ్మ, సతీమణి సుక్కమ్మ, కుమారులు చంద్రరావు, సీతారామరాజు, కుమార్తెలు లక్ష్మి, స్వరాజ్యం వివిధ మండలాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### యువతకు కడియం సీఐ సూచన



కడియం ఆగస్టు 3 (ప్రభాతవార్త) మాదకద్రవ్యాల బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని కడియం సీఐ జి.వి.వి. నాగేశ్వరరావు సూచించారు. కడియం మండలం మురమండ గ్రామ కేంద్రంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన "యూత్ కనెక్ట్" సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సమాజానికి కలిగే దుష్పరిణామాలను వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడియం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రమణ, మాజీ ఉప సర్పంచ్ ఎర్రంశెట్టి వీరబాబు గ్రామంలోని యువకులు, గ్రామస్తులు సమావేశంలో పాల్గొన్నారు.

## తాళ్లరేవు సి.హెచ్.సి. లో మెరుగైన వైద్య సేవలు.



తాళ్లరేవు, ఆగస్టు 3 (ప్రభాతవార్త): కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కనకాల శ్రీకాంత్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, మౌళిక వసతులను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. పరిశీలనలో గుర్తించిన అవసరాలను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అవసరమైన సౌకర్యాలను త్వరితగతిన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లు, ముందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇటీవల గైనకాలజిస్ట్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న బ్లడ్ బ్యాంక్ తలుపులను తొలగించి కొత్త తలుపులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్ వైద్యుడు, స్టాఫ్ నర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈవో) పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటి భర్తీ కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు శ్రీకాంత్ వివరించారు. త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించుకుని రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన చికిత్స అందించడం తమ ప్రధాన లక్ష్యమని డాక్టర్ కనకాల శ్రీకాంత్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ అనంత బాబు కేసు విచారణ

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 3 (ప్రభాతవార్త) అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో బెయిల్ పై విచారణ కొనసాగింది. ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను బెదిరించిన కేసులు బెయిల్ పిటిషన్ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునేద్ అహ్మద్ మౌలానా విచారణ చేపట్టి ఈనెల ఐదున ఆదేశాలు ఇవ్వనున్నట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ళ సుబ్బారావు తెలిపారు. 65దీ సర్టిఫికేషన్ లో ప్రాసిక్యూషన్ తరపున పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 6 ,7 తేదీల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాక్షులను విచారిస్తారని వెల్లడించారు.

## మనస్తాపంతో యువకుడు మృతి..కేసు నమోదు.



ఆత్రేయపురం, ఆగస్టు 03,(ప్రభాత వార్త) మండలంలోని మెర్లపాలెం గ్రామంలో గల సుజాత కోళ్ళ ఫారం నందు పని చేస్తున్న బోయిన జోజప్ప (24) అను ఆసామి మనస్తాపం చెంది ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు తన తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్ ఐ, ఎస్ రాము తెలిపారు.వివరాల్లోకి వెళితే ఒక నెల నుండి తన భార్య అయిన అక్షయతో మెర్లపాలెం గ్రామంలో గల సుజాత కోళ్ళ ఫారం నందు ఉంటూన్నారు . తన భార్య అక్షయ అనారోగ్యంగా కారణం గా వాళ్ళ పుట్టింటికి ఇంటికి వెళ్లగా తన భార్య తిరిగి రాకపోవడంతో మృతుడైన బోయిన జోజప్ప మనస్తాపం చెంది ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో తన యొక్క పీక ను కత్తితో కోసుకుని మృతి చెందినట్లు ఈ విషయంపై తన తండ్రి బోయిన దాసు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై, ఎస్. రాము తెలిపారు.

## కుష్టు బాధితుల జీవితాలపై 'అమ్మకపు' నీడ

### - రూ. కోట్ల విలువైన ఆసుపత్రి ఆస్తులపై కన్ను?




రామచంద్రపురం, ఆగస్టు 03 (ప్రభాతవార్త): రామచంద్రపురం పట్టణంలోని చారిత్రాత్మక టి.ఎల్.ఎం.లెప్రసీ ఆసుపత్రి ఆస్తుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది.దశాబ్దాలుగా కుష్టు బాధితులకు వైద్య సేవలు,ఆశ్రయం అందిస్తున్న ఈ ఆసుపత్రికి చెందిన విలువైన భూములు,ఆస్తులను విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.తమ ఆరోగ్యం,జీవనాధారం కోసం దేశ,విదేశాల దాతలు విరాళంగా అందించిన భూములను పరిరక్షించాల్సిందిపోయి విక్రయాలకు ప్రయత్నించడం బాధాకరమని ఆసుపత్రిలో ఆశ్రయం పొందుతున్న బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాధితుల ఆరోపణల ప్రకారం,ఆసుపత్రి ప్రాంగణానికి చెందిన సుమారు 3.80 ఎకరాల భూమి ఇప్పటికే విక్రయించారని,మిగిలిన విలువైన ఆస్తులను కూడా విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.ఆసుపత్రి ప్రాంగణంలో ఏళ్లుగా ఉన్న విలువైన చెట్లను తొలగిస్తుండగా ప్రశ్నించిన తమపై ఒత్తిడి తీసుకొచ్చారని,నిరసన తెలియజేస్తుంటే పోలీసుల సహాయంతో ఆసుపత్రి లోపల ఉండకుండా బయటకు పంపించే ప్రయత్నాలు జరిగాయని బాధితులు ఆరోపించారు.మాకు ఉపాధి లేదు వేరే ఆధారం లేదు.దాతల సహకారంతో కొనసాగుతున్న ఈ ఆసుపత్రి,ప్రార్థనల కోసం ఉన్న చర్చి మాత్రమే మా జీవితానికి అండగా ఉన్నాయి.వాటిని విక్రయించకుండా మాకు మిగిల్చండి.మా భవిష్యత్తును కాపాడండి అంటూ బాధితులు ప్రభుత్వానికి కన్నీటి విజ్ఞప్తి చేశారు.టి.ఎల్.ఎం.లెప్రసీ ఆసుపత్రి ఆస్తుల విక్రయ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంచినీరు, పి హెచ్ సి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దేవ..



సఖినేటిపల్లి ఆగస్టు 3, ప్రభాత వార్త: సఖినేటిపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పి హెచ్ సి భవనానికి 2021 సం.లో రూ.1.57 కోట్ల వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని, దీనిని సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కేశవదాసుపాలెం గ్రామంలో తాగునీటి సదుపాయాలపై ఎమ్మెల్యే దేవ క్షేత్రస్థాయిలో సమీక్షను నిర్వహించారు. సుమారు 7,000 మంది జనాభా, 1,500 ఇళ్లతో ఉన్న కేశవదాసుపాలెం గ్రామంలో మొత్తం 21 తాగునీటి ట్యాంకులు ఉన్నాయి. గ్రామ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, నాణ్యతతో అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

## తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు వినియోగించుకోవాలి



కాట్రేనికోన ఆగస్టు 03 (ప్రభాతవార్త) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు ఒకటి తేదీ నుండి తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపడుతుందని దీనిని ప్రజలంతా వినియోగించుకోవాలని ఏఎంసీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ మండల అధ్యక్షుడు చెల్లి సురేష్ తెలిపారు. కాట్రేనికోన తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో తక్కువ ధరకే సన్న బియ్యం అవుట్ లెట్ స్టాల్లో సోమవారం నాయకులు అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీమ్ బియ్యం ధర బహిరంగ మార్కెట్లో ధర 62.00 ఉండగా ప్రత్యేక కౌంటర్ నందు 52.00 రూపాయలు, రా బియ్యం బహిరంగ మార్కెట్ ధర 58.00 ఉండగా ప్రత్యేక కౌంటర్ ధర 50.00 రూపాయలకి విక్రయిస్తున్నారన్నారు. చెల్లి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తక్కువ ధరకే బియ్యం ప్రజలకు అందే విధంగా కాట్రేనికోన మండల తాహసిల్దార్ కార్యాలయం ఆవరణ లో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .తాసిల్దార్ రవికిరణ్ మాట్లాడుతూ పథకం ప్రయోజనం పొందేందుకు కొనుగోలు సమయంలో లబ్ధిదారుడు తప్పనిసరిగా తన ఆధార్ నంబర్ను అందించాలి. చెల్లుబాటు అయ్యే రైస్ కార్డు కలిగిన లబ్ధిదారులకు మాత్రమే బియ్యం విక్రయించాలి. ప్రతి అర్హత గల లావాదేవీకి 10 కిలోల బియ్యం మాత్రమే తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరరావు, వైస్ ఎంపీపి సాన బోయిన నాగేశ్వరరావు, మోక బాల ప్రసాద్, సుంకర బుజ్జి గిడ్డి రత్నశ్రీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## రోటరీ టీమ్ రక్షతో విద్యార్థులు,యువతకు రక్షణ

### - రోటరీయన్ కె.కిషోర్ రెడ్డి




తుని, ఆగస్టు 3,( ప్రభాతవార్త ) టీమ్ రక్ష తో విద్యార్థులు, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా రక్షణ లభిస్తుందని రోటరీ క్లబ్ ప్రతినిధి కర్రి కిషోర్ రెడ్డి అన్నారు. తుని పట్టణంలోని స్థానిక రోటరీ ఫంక్షనల్ టీం రక్ష ఫేజ్ -1పై సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక సేవకులు, ఆధ్యాత్మికవేత్త శర్మ మాస్టారు, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ విజయ ప్రకాష్, ప్రముఖ వక్త సుమ భ్రమరాంబ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ టీం రక్ష కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం నేటి తరం పిల్లలను చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఆపడం, డ్రగ్స్, మొబైల్ అడిక్షన్, ఆన్లైన్ బెట్టింగ్, ఈవ్ టీజింగ్, రేష్ డ్రైవింగ్ వంటి వాటి వల్ల జీవితాలు పాడు చేసుకుంటున్న యువతను మేల్కొల్పడం టీమ్ రక్ష కార్యక్రమాల యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. టీం రక్ష అవేర్నెస్ కార్యక్రమం శ్రీ ప్రకాష్ తుని క్యాంపస్ 4వ తరగతినుండి 7వ తరగతివిద్యార్థినిలు 320 మందికి తుని రోటరీ క్లబ్ లో ప్రముఖ వక్త సుమ భ్రమరాంబ విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ టీం రక్ష కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో టీమ్ రక్ష ప్రాజెక్ట్ చైర్మన్ కె.కిషోర్ రెడ్డి, కో చైర్మన్ సి. హెచ్. మంగరాజు,రోటరీ అధ్యక్షులు బి. జగదీష్, ట్రెజరర్ కె ఈశ్వర్ గణేష్, డి మధుసూదన్, సిహెచ్ రామకృష్ణ, టి దేవి వరప్రసాద్,ఎన్ వీర్రాజు, ఎం.వి రాజారెడ్డి, వి ఎస్ వినయ్, ఎం వివేకానంద్, డా.పి. ప్రసాద్,కే కృష్ణ, కే కార్తీక్, బి లోకేష్, సాయి తేజ, ఎస్ రామచంద్రరావు, కృతిక, అజార్, జి సాయి చంద్రశేఖర్,పి ఎల్ ఎస్ మూర్తి, సిహెచ్ సుజాత, డి సత్యసాయి, జె రామకృష్ణ, డి. వి రాజు,రోటరీ,రోట్రాక్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మించాలంటూ గ్రామమంతా కలెక్టరేట్ ముట్టడి





కాట్రేనికోన, ఆగస్టు 03, (ప్రభాతవార్త) తమ ప్రాంతంలో దశాబ్దాల తరబడి నేటికీ అధ్వానంగా మారిన రోడ్డును నిర్మించకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా తమ గ్రామానికి రోడ్డును నిర్మించాలని కోరుతూ కాట్రేనికోన మండలం గెద్దనాపల్లిలోని పవర్ పేటకు చెందిన గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టరేట్ కు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత గ్రామం కావడంతో తమపై వివక్షత చూపిస్తున్నారని వారు ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు అందించారు. రోడ్డు విషయంలో తమ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులకు ఏకరువు పెట్టారు. రోడ్డు దుస్థితి వల్ల గర్భిణీలకు గర్భస్రావాలు జరుగుతున్నాయని, ఎంతోమంది ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అగ్ని ప్రమాదం జరిగితే అగ్నిమాపక వాహనం రాదని,ఎవరికైనా అత్యవసరం అయినా కనీసం 108 వాహనం కూడా రాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామానికి రోడ్డును త్వరితగతిన నిర్మించాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## యానం డా. బి.ఆర్. అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు




యానం, ఆగస్టు 3:(ప్రభాతవార్త) యానంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరం (ఖీఱతీర్ముతీ) ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.ఏ. బాలరాజు స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ఇంకా ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ ద్వారా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన అన్ని అసలు ధృవపత్రాలతో 2026 ఆగస్టు 31లోపు కళాశాలను సంప్రదించాలని సూచించారు. ప్రతి పని దినంలో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 0884-2321790, 9440123405 నంబర్లను సంప్రదించవచ్చని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.

## కొత్తపేట రైతు బజార్లలో బియ్యం అమ్మకం కేంద్రాన్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



కొత్తపేట, ఆగస్టు 03, (ప్రభాతవార్త) ప్రజల మేలు కోసమే కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు పెరిగిన బియ్యం ధరలతో సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కోకుండా రైతుబజార్లు ఎమ్మార్వో కార్యాలయాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి బయట మార్కెట్ కన్నా ధర తగ్గించి బియ్యం అమ్మకాలు చేపట్టిందన్నారు సోమవారం కొత్తపేట రైతు బజారులో ఏర్పాటుచేసిన బియ్యం అమ్మకం కేంద్రాన్నీ ఏపీ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి ఆర్డీవో జీవివి సత్యనారాయణ కొత్తపేట రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సహకారంతో ఒకేసారి 150 రైతు బజార్లు 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బియ్యాన్ని తక్కువ ధరకే విక్రయించే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు జిల్లాలో మూడు రైతు బజార్లు ఉంటే రెండు మన నియోజకవర్గంలోనే నడుస్తున్నాయన్నారు డిమాండ్ అండ్ సప్లై సూత్రానికి అనుగుణంగా ధరలను అదుపులో ఉంచుతూ వీటిని నడుపుతున్నారన్నారు

## ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన



దేవరపల్లి, ఆగస్టు 3( ప్రభాతవార్త ): ఎల్నినో ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అనుసరించాల్సిన పంటల సరళి, పంటల యాజమాన్య విధానాలపై యర్నగూడెం లో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ డాక్టర్ పి.వి. సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో ప్రధాన పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితుల్లో సాగు చేయదగిన ప్రత్యామ్నాయ పంటలు, వాటి యాజమాన్య పద్ధతులు, నీటి పొదుపు చర్యలు, పంటల వైవిధ్యీకరణ, శాస్త్రీయ సాగు విధానాలపై రైతులకు వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని ఆధునిక సాగు పద్ధతులు అనుసరిస్తే దిగుబడులను కాపాడుకోవడంతో పాటు నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్వరరావు, డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ కోఆర్డినేటింగ్ శాస్త్రవేత్త డా. సి.హెచ్.వి. నరసింహారావు, డా. శ్రీనివాస్, రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల డీన్ డా. రమణమూర్తి, డా. భువనేశ్వర్, డా. అప్పారావు, మార్టేరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల అధ్యాపకులు, యర్నగూడెం సొసైటీ అధ్యక్షుడు సుబ్బరాజు, దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్



శంఖవరం ఆగస్టు 3 ప్రభాతవార్త రాష్ట్రంలో అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు పర్వత సురేష్ పేర్కొన్నారు. మండల కేంద్రం శంఖవరంలో సోమవారం నిర్వహించిన ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో సురేష్ పాల్గొన్నారు. శంఖవరంలో ఇంటింటికి వెళ్లి రెండేళ్లలో కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మేధాశక్తితో రాష్ట్రంలో పారిశ్రామికంగానూ, ఇతర రంగాల్లోనూ ఎనలేని పెట్టుబడులు వస్తున్నాయని, రెండేళ్లలో గణనీయమైన అభివృద్ధి సాధించడం ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ అద్భుత పాలన కొనసాగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన జరుగుతుందని అన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అగ్ర భాగాన నిలిచిందని తెలిపారు.

## రెండేళ్ల కూటమి ప్రభుత్వం నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం...



ఆత్రేయపురం, ఆగస్టు 03,(ప్రభాత వార్త) ప్రజలకు మంచి పరిపాలన అందించడం, సంక్షేమాన్ని చేరువ చేయడం, అభివృద్ధిని వేగవంతం చేయడం ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలోనే సాధ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం లొల్ల, వాడపల్లి గ్రామాల్లో రెండేళ్ల కూటమి ప్రభుత్వం నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు ఇంటింటికి వెళ్తుంటే ప్రజలే సాదర స్వాగతం పలుకుతూ కూటమి పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.సామాజిక భద్రతా పింఛన్లు అందుకుంటున్నవారితో పాటు మిగతా పథకాల లబ్దిదారుల స్పందన చూస్తుంటే ఆనందమేస్తోందన్నారు. ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పించే 'తల్లికి వందనం' ద్వారా అర్హత కలిగిన కుటుంబాల్లోని పిల్లలకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏడాదికి రూ.20వేల పెట్టుబడి రాయితీ అందుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకే ప్రజలు తమను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.గొడ్డలి పార్టీ ప్రభుత్వంలో శాంతిభద్రతలు కొరవడి రాక్షస పాలన నడిచిందని,ప్రస్తుతం శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడకుండా కఠినంగా వ్యవహరిస్తుండటంతో రాష్ట్రంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొన్నదన్నారు. ఈ కార్యక్రమంలోమండల టీడీపీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు,జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు,వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమరావు, తెలుగు యువత అధ్యక్షుడు వెత్సా అనిల్ కుమార్, ఎరుబండి రాజు,కాయల జగన్నాథం, ముళ్ళపూడి భాస్కరరావు, ఏపుగంటి వెంకటేష్,నీటి సంఘం అధ్యక్షులు జుజ్జువరపు హరిబాబు, తోట రజిని, కూసంపూడి రమేష్ రాజు, పాలింగి రవిచంద్ర, కుటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps